RNI: APTEL/25/42169

KANCHARLA

# మనసులో మాట

నిజమే మా ఇజం.. అదే మా జర్నలిజం.. | సంచలన తెలుగు దిన పత్రిక

## ఉత్తరాంధ్ర

శ్రీకాకుళం | విజయనగరం | విశాఖపట్నం

శనివారం 18 - 04 - 2026 పేజీలు : 16





### 20న చందనోత్సవ విజయవంతానికి

# అంకితభావంతో పనిచేయాలి

- తుది విడత సమీక్షలో అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్
- సెక్టార్ అధికారులు సమన్వయంతో సమర్థవంతంగా విధులు చెయ్యాలి
- ప్రయివేటు వాహనాలను అనుమతించం
- ఒక పాస్ పై ఒక వాహనాన్నే అనుమతిస్తాం- పోలీస్ కమిషనర్

**విశాఖ సిటీ , ఏప్రిల్ 17 (మనసులో మాట) :** సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామివారి వార్షిక చందనోత్సవ వేడుకను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు అంకితభావంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఎం.అభిషిక్త్ కిశోర్ ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ మీటింగు హాలులో నిర్వహించిన తుది విడత సమీక్ష సమావేశంలో వివిధ శాఖల అధికారులు చేపట్టిన ఏర్పాట్లను సమగ్రంగా పరిశీలించి తగిన మార్గదర్శకాలు జారీ చేశారు. ఉత్సవ ప్రాంతాన్ని మొత్తం 12 సెక్టార్లుగా విభజించి, ప్రతి సెక్టార్‌కు దేవస్థానం, రెవెన్యూ, పోలీస్ శాఖల నుంచి

9వ పేజీలో

### బడి పిలుస్తోంది కార్యక్రమాన్ని

# విజయవంతం చేయండి

**శత శాతం విద్యార్థులు నమోదు కావాల్సిందే : కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి**



**విజయనగరం , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 17 :** 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి బడి పిలుస్తోంది ప్రత్యేక ప్రవేశోత్సవ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని, జిల్లాలో శత శాతం విద్యార్థుల నమోదు సాధించాల్సిందేనని జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి స్పష్టం చేసారు. శుక్రవారం నిర్వహించిన టెలీకాన్ఫరెన్స్ లో కలెక్టర్ మాట్లాడుతూ, ఏప్రిల్ 17 నుండి 23 వరకు నిర్వహించనున్న ఈ కార్యక్రమంలో ప్రతి అర్హత గల బాల,బాలిక ప్రభుత్వ పాఠశాలల్లో చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.అంగన్‌వాడీ కేంద్రాల్లో 5 సంవత్సరాలు పూర్తిచేసుకున్న పిల్లలు, 5వ తరగతి పూర్తి చేసిన విద్యార్థులు, డ్రాపఅవుట్స్, స్కూల్‌కు వెళ్లని పిల్లలను ప్రత్యేకంగా గుర్తించి ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాల న్నారు. స్లమ్ ప్రాంతాలు, గ్రామీణ ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్న ఉచిత విద్య, పాఠ్యపుస్తకాలు, యూనిఫార్ములు, మధ్యాహ్న భోజనం, డిజిటల్ తరగతులు వంటి సౌకర్యా లను తల్లిదండ్రులకు వివరించి, వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాల ల్లో చేర్పించేలా అవగాహన కల్పించాలన్నారు. ప్రతి పాఠశాల పరిధిలో సర్వే నిర్వహించి, ఇంటిం టికీ వెళ్లి పిల్లల వివరాలు సేకరించి, ప్రవేశాలు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ర్యాలీలు, సమావేశాలు నిర్వహించి ప్రచారం చేయాలని సూచించారు.జిల్లా స్థాయి నుండి పాఠశాల స్థాయి వరకు అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు.ఈ టెలీకాన్ఫరెన్స్‌లో జిల్లా విద్యాశాఖ అధికారి యు. మాణిక్యం నాయుడు, జిల్లా పరిషత్ సీఈవో బి.వి. సత్యనారాయణ, ఐసిడిఎస్ పీడీ బాల మణి, డిపిఓ, ఎంఈఓలు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, క్లస్టర్ ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# అంధ బాలికల పాఠశాల ఆకస్మిక తనిఖీ



**భీమునిపట్నం , ఏప్రిల్ 17 (మనసులో మాట) :** సాగర్ నగర్ లోని అంధ బాలికల పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తానని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చెప్పారు. శుక్రవారం ఆయన పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థినులతో కలిసి భోజనం చేశారు. రుచి, నాణ్యత చాలా బాగుందని మెచ్చుకున్నారు. పాఠశాలలో భోజనం, పరిశుభ్రత సహా బోధన ప్రమా ణాలు ఉన్నతంగా ఉన్నాయని ప్రశంసిం చారు. ఎంతో అనుభవమున్న సంగీత విద్వాంసులకు ధీటుగా చిన్నారులు లాస్య, మధురశ్రీ, శ్వేత, సాయిలక్ష్మి ఆలపించిన రామదాసు కీర్తన "పలుకే బంగారమాయేనా.." గీతాలాపనకు అబ్బురపడిన గంటా, వారి పాటలు వినడానికి ప్రత్యేకంగా ఒక రోజు వస్తానని చెప్పారు. భోజనం వేళ ప్రార్థన..కంచాలు,పాత్రలు శుభ్రంగా ఉంచుకోవడం..స్పర్శ ద్వారా సహచరులను గుర్తించడం.. విద్యార్థినుల క్రమశిక్షణ చూసి సంతోషం వ్యక్తం చేశారు. ఒకటో తరగతి నుంచి ఈ పాఠశాలలో చదివి, డీఎస్సీలో ఇదే పాఠశాలకు టీచర్ గా ఎంపికైన విద్యార్థిని మంగమ్మను అభినందించారు. ప్రభుత్వ ఉద్యోగం చేస్తూ.. తన కుమార్తెను కూడా ఇదే పాఠశాలలో చదివిస్తున్న పూర్వ విద్యార్థిని రమణమ్మ స్ఫూర్తిమంతమైన ప్రస్థానాన్ని మెచ్చుకున్నారు. అంధుల ప్రపంచ క్రికెట్ కప్ ను గెలుచుకున్న భారత జట్టులో సభ్యురాలైన పాఠశాల విద్యార్థిని కరుణకుమారి విశాఖకే కాకుండా రాష్ట్రానికి గర్వకారణమన్నారు. రోటరీ క్లబ్ సహకారంతో పాఠశాలలో నిర్మించిన డార్మెటరీ, టాయ్‌లెట్లు, దివీస్ చేపట్టిన అభివృద్ధి పనులను.. అలాగే డిస్పెన్సరీని పరిశీలించారు. విద్యార్థినులు ఎక్కువగా ఆసక్తి కనబరుస్తున్న క్రికెట్, షాట్ ఫుట్ క్రీడల శిక్షణకు ప్రాధాన్య మిస్తున్నామని ప్రిన్సిపాల్ విజయ తెలిపారు. మ్యూజిక్ టీచర్ ఉంటే మరింత మెరుగ్గా సంగీత సాధన చేయగలుగుతారని ఆమె చెప్పారు. పాఠశాలలో అన్ని సౌకర్యాలు ఉన్నప్పటికీ చేర్పించడానికి తల్లిదండ్రులు ఆసక్తి చూపించరన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు చిక్కాల విజయ్ బాబు, చెట్టుపల్లి సన్యాసిరావు, లొడగల రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ అభిషిక్త్ కిశోర్‌ని కలిసిన సౌత్ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్



**విశాఖ సిటీ , ఏప్రిల్ 17 (మనసులో మాట) :** విశాఖ గౌరవ కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ ని దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ కలెక్టరేట్ చాంబర్లో మర్యాద పూర్వకంగా కలిశారు .ఈ సందర్భంగా నియోజవర్గం సంబంధించిన పలు అంశాలను వివరించడంతో పాటు నియోజవర్గం అభివృద్ధికి సహకరించాలని కోరారు .అదే విధంగా పెండింగ్లో ఉన్న పలు అభివృద్ధి పనులను వెంటనే పూర్తి చేయడానికి తమ వంతు సహకారం అందించాలని కోరారు. ఈ సందర్భంగా నూతనంగా విశాఖ నగరం విచ్చేసిన కలెక్టర్ కి శాలువా వేసి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో కూటమినేతలు పాల్గొన్నారు

# గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతమే లక్ష్యం

**ప్రతీ మండలంలో మహిళా మార్ట్ : జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి**



**పార్వతీపురం, (మనసులో మాట) జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 17 :** గ్రామీణ ప్రాంతాల్లో రైతుల ఆదాయాన్ని పెంచడం మరియు వినియోగదారులకు నాణ్యమైన సేవలను అందించడమే లక్ష్యంగా డీఆర్డిఏ సరికొత్త ఆలోచనలు చేయాలని జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి పేర్కొన్నారు. ప్రతీ మండలంలో మహిళా మార్ట్ ఏర్పాటు చేసేలా ప్రణాళికలు రూపొందించాలని చెప్పారు. వ్యవసాయ ఉత్పత్తుల పంపిణీకి వినూత్న డెలివరీ వ్యవస్థను తీసుకురావాలని సూచించారు. రాష్ట్రస్థాయిలో జిల్లా అన్ని రంగాల్లో ముందంజలో ఉంటుందని, అలాగే డిఆర్‌డిఏ విభాగం కూడా ర్యాంకింగ్స్‌లో ముందంజలో ఉండాలని ఆశాభావం వ్యక్తం చేశారు .డీఆర్డిఏ మరియు వ్యవసాయ అనుబంధ విభాగాల పనితీరుపై జరిగిన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం కలెక్టర్ కార్యాలయ

9వ పేజీలో

## 19న దేవరాపల్లిలో జరిగే వ్యవసాయ కార్మిక సంఘం 14వ జిల్లా మహాసభలు జయప్రదం చేయండి



**విమాడుగుల , ఏప్రిల్ 17 (మనసులో మాట) :** మండలంలో సత్యవరం ఉపాధి కూలీల వద్ద వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో దేవరపల్లిలో ఈనెల 19వ తారీఖున ఆదివారం ఉదయం 10 గంటలకు వ్యవసాయ కార్మిక సంఘం 14వ జిల్లా మహాసభలు ప్రారంభించ బడుతున్నాయని ఈ మహాసభలను జయప్రదం చేయాలని శుక్రవారం పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి.ఇరట. నరసింహమూర్తి మాట్లాడుతూ 1937నెల్లూరు జిల్లా అలగాను పాడు లో పుచ్చలపల్లి సందరయ్య స్థాపించిన సంఘం ఈరోజు దేశవ్యాప్తంగా శాఖోప శాఖలుగా వ్యాప్తి చేంది అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘంగా ఎర్పడిందని పేర్కొన్నారు అటువంటి సంఘం 14 వ జిల్లా మహాసభలు దేవరపల్లిలో జరుగు తున్నాయని తెలిపారు భూమి ఉపాధి తిండి బట్ట విద్య వైద్యం పేద ప్రజలు విముక్తి కోసం దేశంలో అనేక పోరాటాలు నిర్వహించటం జరిింద న్నారు,అసైన్డ్ భూములు పేదలకు పంపిణీ చేయాలని పోడు పారెస్టు భూములకు పట్టాలు ఇవ్వాలని లింక్ రోడ్డు మంచి నీళ్ల సౌకర్యం కల్పించాలని గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని అనేక సామాజిక సమస్యలపై సంఘం పోరాటాలు నడిపిన చరిత్ర ఉందన్నారు మూడు సంవత్సరాలకు ఒక్కసారి జరిగే ఈమహాసభలు గతమూడు సంవత్సరాలు జరిగిన పోరా అనుభవాలు భవిష్యత్తు పోరాటాలకు రూపకల్పన ఈమహాసభల్లో చేస్తామని తెలిపారు దీనికి ముఖ్య అతిదులుగా సంఘం రాష్ట్ర ప్రదాన కార్యదర్శి వి వెంకటేశ్వర్లు సంఘం రాష్ట్ర కార్యదర్శి కె లోకనాదం రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు యం,అప్పలరాజు రైతు సంఘం సీనియర్ నాయకులు గండి.నాయని బాబు తో పాటు అనేకమంది సంఘం ముఖ్య జిల్లా నాయకులు హజరు అవుతారని తెలిపారు ప్రతి ఒక్కరు మహాసభలు జయప్రదానికి సహాయ కారాలు ఇచ్చి అదిక సంఖ్యలో ఉపాధి హామీ కూలీలు గిరిజన కూలీలు ధళితులు ప్రుత్తుదార్లు రైతులు హాజరు కావాలని పిలుపు నిచ్చారు ఈకార్యక్రమంలో పాతర పెళ్లి.కృష్ణవేణి. ఖాతా.త్రిమూర్తులు. గోకడ.లక్ష్మి. గెంజి.దేవి. కె.లక్ష్మి. సత్యరావు. పి. పరమేశ్వరి. జి. అప్పారావు. ఉపాధి కూలీలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు,

## పాల్తేరు తలుపులమ్మ తల్లి అమ్మవారికి ప్రత్యేక ఉత్సవం



**పాయకరావుపేట , ఏప్రిల్ 17 (మనసులో మాట) :** పాల్తేరు గ్రామం కడిం చెరువు గట్టు మీద కొలువుదీరి ఉన్న తలుపులమ్మ అమ్మవారికి శుక్రవారం ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక ఉత్సవాన్ని నిర్వహించారు.ఆలయ ధర్మకర్త దేవవరపు వెంకటరావు ఆధ్వర్యంలో గ్రామం నుంచి మహిళలు భక్తులు ఆలయానికి చేరుకున్నారు.అమ్మవారికి ముడుపులు మొక్కుబడులు చెల్లించారు.ఈ సందర్భంగా ఆలయం వద్ద భారీ అన్న సమారాధన ఏర్పాటు చేశారు.పాల్తేరు ఎంపిటిసి మాకినీడి చిట్టిబాబు, జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి దేవవరపు రఘు, రిటైర్డ్ విఆర్ఓ విశ్వనాథుని బద్రినారాయణ, మాజీ ఉప సర్పంచ్ దేవవరపు శ్రీనివాసరావు ,బుద్దాల చిట్టిబాబు,బుద్దాల శ్రీను, తదితరులు పాల్గొన్నారు.వల్లూరు అంకంపేట పాల్తేరు గ్రామాల ప్రజలు అమ్మవారిని దర్శనం చేసుకుని అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.

## 4 వ రోజు కు చేరిన పూర్ణపాడు లాభేషు వంతెన రిలే నిరహార దీక్షలు

### ఆకులతో ముస్తాబుగా దీక్షలో పాల్గొన్న సాధన సభ్యులు



**కురుపాం ఏప్రిల్ 17 (మనసులో మాట) :** పూర్ణపాడు-లాబేసు వంతెన పెండింగ్ పనులు వెంటనే పూర్తి చేసి అన్ని రకాల ప్రజలకు ప్రయోజనం చేకూర్చాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కార్యదర్శి బంటు దాసు కోరారు. శుక్రవారం కొమరాడ మండలం కేంద్రంలో నాలుగో రోజుకు చేరిన రిలే నిరాహార దీక్ష కు మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొమరాడ మండలానికి సంబంధించి 31 పంచాయతీల్లో తొమ్మిది పంచాయతీల కు గాను 40 గ్రామాలకు ఎంతో ఉపయోగకరమైన దని అన్నారు. వంతెన పనులు ప్రారంభించినప్పటి నుండి మూడు ప్రభుత్వాలు మారాయని కానీ సమస్య పరిష్కారం కాలేదన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు నిధులు విడుదల చేసి ఈ వంతెన పూర్తి చేయాలని కోరారు. ప్రభుత్వం పాలకులు స్పందిచక పోతే ప్రజా సంఘాలు ద్వారా పోరాటం ఉధృతం చేయక తప్పదని అన్నారు. సాధన కమిటీ కార్యదర్శి సాంబమూర్తి మాట్లాడుతూ కొమరాడ తాహసిల్దార్ కార్యాలయం వద్ద ఈ నెల 22 న జరగబోయే మహా ధర్నాకు పార్టీలకు అతీతంగా నాయకులు ప్రజలందరూ మద్దతుగా రావాలని కోరారు.

## బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్య నూతన కార్యవర్గం



**విజయనగరం , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 17 :** బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్య 2026..2028 కి గాను నూతన కార్య వర్గమును .సమాఖ్య గౌరవ అధ్యక్షులు డా.డి.వి.శ్రీకాంత్ ప్రకటిం చారు అధ్యక్షులుగా...భరద్వాజ చక్ర వర్తి, కార్యదర్శిగా..భోగరాజు సూర్యలక్ష్మి, కోశాధికారిగా..దామరాజు పర్వతాలు, ఉపాధ్యక్షులుగా.డా.టి.రామారావు,భరద్వాజ ప్రకాష్, సహా కార్యదర్శులుగా భైరవభట్ల విజయాదిత్య, వెలువర్తి. రామ కృష్ణ మరియు 20 మంది కార్యవర్గ సభ్యులను ఎన్నిక చేసుకున్నామని తెలియజేశారు.నూతన అధ్యక్షులు చక్రవర్తి మాట్లాడుతూ సమాఖ్య స్ఫూర్తిని కొనసాగిస్తామని ,పేద విద్యార్థులకు సహాయం అందిస్తామని తెలియజేశారు

## ఉపాధి హామీ పనుల్లో ఫేస్ యాప్ రద్దు చేయాలి



**కురుపాం , ఏప్రిల్ 17 (మనసు లో మాట) :** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనుల్లో ప్రవేశపెట్టిన ఫేస్ యాప్ రద్దు చేయాలని కోరుతూ బుధవారం జి.ఎం వలస మండలం దంగభద్ర గ్రామంలో ఉపాధి పనుల వద్ద కూలీ లు నిరసన తెలియజేశారు. ఈ సంద ర్భంగా సీపీఎం నాయకులు మండల కార్యదర్శి కె. సీతారాం మాట్లాడుతూ మన్యం జిల్లాలో ఉపాధి పనుల్లో ఫేస్ యాప్ అమలు చేయడం వల్ల హాజరు పడక అనేక ఇబ్బందులకు గురవుతున్నారని పనికి వచ్చి పనులు చేసిన వారు కూడా హాజరు పడక పోవడంతో కూలి పొందలేకపో తున్నారని అన్నారు. ముఖ్యంగా గిరిజ న ప్రాంతంలో ఇంకా ఇబ్బందులు ఎక్కువగా ఉన్నాయని వందల మంది హాజరు పడక ఇటు వ్యవసాయ పనుల్లో కూలీ లేక, అటు ఉపాధి కూలీ లేక పస్తులు ఉంటున్నారని.వెంటనే ఫేస్ యాప్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

అలాగే కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకువచ్చిన విబి గ్రామ్ జి చట్టాన్ని రద్దుచేసి పాత చట్టాన్ని పాత పద్ధతుల్లోనే అమలు చేయాలని కోరారు. సంవత్సరానికి 200 రోజులు పని దినాలు కల్పించాలని, రోజు కూలి 600 రూపాయలు ఇవ్వాలని ,పని హక్కు గ్యారెంటీ ఉండాలని గ్రామ సభల ద్వారా పనులు గుర్తింపు చేయాలని, వేసవి అలెవెన్స్ 40% కలిపి ఇవ్వాలని ,రెండు పూటలా పని రద్దు చేయాలన్నారు. మంచినీరు, మజ్జిగ ,మెడికల్ కిట్లు, టెంట్లు, మేట్లకు పది రూపాయలు ప్రోత్సాహం, పారా ,గునపం, తట్టకు మెంటెనెన్స్ కు రోజుకు పది రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో పెద్ద ఎత్తున ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

## హోంమంత్రి వంగలపూడి అనిత చేతుల మీదుగా అన్న క్యాంటీన్ ప్రారంభోత్సవ కార్యక్రమం



**పాయకరావుపేట , ఏప్రిల్ 17 (మనసులో మాట) :** రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత చేతుల మీదుగా శనివారం పాయక రావుపేట ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద నూతనంగా నిర్మించిన అన్న క్యాంటీన్ ప్రారంభోత్సవం జరగనుంది.ఈ మేరకు శుక్రవారం టిడిపి మండల అధ్యక్షుడు చించలపు పద్మ,పట్టణ అధ్యక్షుడు యాళ్ళ వరహాల బాబు, అధికారులు ప్రారంభోత్సవ కార్యక్రమం పనులను పరిశీలించా రు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లవరాజు,సి.ఐ జి అప్పన్న,రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ పల్లా విలియం కేరి,మజ్జూరి నారాయణ రావు ,బొంది కాశీ విశ్వనాథ్,జూరెడ్డి ప్రసాద్,చింతకాయల రాంబాబు,టిడిపి యూత్ అధ్యక్షుడు గొల్లపల్లి నాగు,పెదిరెడ్డి పండు,ఆది రాజన్,చిరుకూరి పేర్రాజు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాకు మంజూరైన పరిశ్రమలను వేగంగా ముందుకు తీసుకువెళ్లాలి

### జిల్లా కలెక్టర్ ఎస్.రామ్ సుందర్ రెడ్డి



**విజయనగరం , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 17 :** రాష్ట్ర పరిశ్రమల ప్రోత్సాహ బోర్డు ద్వారా జిల్లాకు మంజూరైన పరిశ్రమలను వేగంగా ముందుకు తీసుకువెళ్లాలని జిల్లా కలెక్టర్ ఎస్.రాం సుందర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం తన చాంబర్లో కలెక్టర్ రెవెన్యూ అధికారులు, పరిశ్రమల శాఖ అధికారులతో జిల్లా పరిశ్రమల ప్రోత్సాహక కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర పరిశ్రమల ప్రోత్సాహ బోర్డు ద్వారా జిల్లాకు 4 పరిశ్రమలు మంజూరైయ్యాయని, వీటికి ప్రభుత్వ ఉత్తర్వులు కూడా వచ్చాయని, ఎటువంటి ఆటంకాలు లేకుండా ఆ పరిశ్రమల పనులను ప్రారంభించేలా చూడాలన్నారు. అలాగే మరో 6 కంపెనీలు ఎం. ఓ. యూ చేసుకున్నాయని, వాటికి అవసరమైయిన భూమిని గుర్తించవలసి ఉందని అన్నారు. పరిశ్రమలకు అవసరమైయిన లాజిస్టిక్స్ ను ఏర్పాటు చేయాలని తెలిపారు.ఈ సమావేశం లో ఆర్.డి.ఓ లు సుధాసాగర్, సుధారాణి, రామ్మోహన్ రావు, జిల్లా పరిశ్రమల శాఖ జెనరల్ మేనేజర్ కరుణా కర్ తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతంగా సికిల్ సెల్ అనీమియా పై రాష్ట్ర స్థాయి చర్చా సమావేశం



**విశాఖపట్నం , ఏప్రిల్ 17 (మనసులో మాట) :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, యునిసెఫ్ నేచర్ స్వచ్ఛంద సంస్థతో కలిసి విశాఖపట్నంలోని కింగ్ జార్జ్ ఆసుపత్రి లోని సెంటర్ ఆఫ్ కంపిటెన్స్ వద్ద సికిల్ సెల్ అనీమియా పై రాష్ట్ర స్థాయి చర్చా సమావేశం విజయవంతంగా నిర్వహించింది. ఈ సమావేశం జాతీయ సికిల్ సెల్ అనీమియా నిర్మూలన మిషన్ కింద జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారులు, గిరిజన సంక్షేమ శాఖ మరియు సామాజిక సంక్షేమ శాఖ అధికారులు, గిరిజన విశ్వవిద్యాలయం నిపుణులు, తిరుపతిలోని ఎస్ వి ఆర్ గవర్నమెంట్ హాస్పిటల్ వైద్యులు, కింగ్ జార్జ్ ఆసుపత్రి వైద్య విభాగాల అధ్యాపకులు, అలాగే యునిసెఫ్ మరియు నేచర్ స్వచ్ఛంద సంస్థల ప్రతినిది యస్.వికాస్ పాల్గొన్నారు.ఈ సమావేశం ప్రధాన లక్ష్యం సికిల్ సెల్ వ్యాధిని త్వరగా గుర్తించడం, సరైన చికిత్స అందించడం, మరియు కార్యక్రమాన్ని మరింత బలంగా అమలు చేయడం పై చర్చ జరిగింది. ముఖ్యంగా గిరిజన ప్రాంతాల్లో ఈ వ్యాధి అధికంగా ఉండటంపై ప్రత్యేక దృష్టి పెట్టారు.యునిసెఫ్ నిర్వహించిన అవగాహన సర్వేలో కొన్ని ముఖ్య సమస్యలు బయటపడ్డాయి కొత్తగా పుట్టిన పిల్లలు మరియు గర్భిణీ స్త్రీలలో పరీక్షలు తక్కువగా ఉండటం వ్యాధి నిర్ధారణ ఆలస్యంగా జరుగడం గ్రామీణ ప్రాంతాల్లో సరైన రక్త పరీక్షా సదుపాయాలు లేకపోవడం ప్రజల్లో అవగాహన లేకపోవడం మరియు భయం, అపోహలు ఉండటం వంటివి తెలిసాయి. ప్రధాన సవాళ్లుగా రక్త పరీక్షలు అందరికీ చేరడం లేదు సరైన వైద్య సదుపాయాలు కొరత, దూర ప్రాంతాల్లో వైద్య నిపుణులు అందుబాటులో లేకపోవడం,ప్రజల్లో వ్యాధిపై అపోహలు చర్చలు జరిగాయి. చర్యలపై తీసుకోవాల్సిన అంశాలు ప్రతి గ్రామానికి రక్త పరీక్షా సదుపాయాలు చేరేలా చేయాలి. అవసరమైన ఔషధాలు, రక్త పరీక్షా కిట్లు అందుబాటులో ఉంచాలి, రక్త బ్యాంకులను బలపరచాలి. టెలిమెడిసిన్ సేవలు పెంచాలి గిరిజన ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. రోగులకు కౌన్సెలింగ్ మరియు సహాయం అందించాలని చర్చించుకున్నారు.ప్రభుత్వం యొక్క సంకల్పం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, యునిసెఫ్ మరియు స్వచ్ఛంద సంస్థలతో కలిసి పనిచేసి, సికిల్ సెల్ అనీమియా వ్యాధిని పూర్తిగా నిర్మూలించేందుకు కట్టుబడి ఉంది. ఈ దిశగా శాఖల మధ్య సమన్వయం పెంచి, ప్రజలకు చేరువగా సేవలు అందించనుంది. ఈ కార్యక్రమంలో కింగ్ జార్జి ఆసుపత్రి సూపరింటెండెంట్, డా.ఐ. వాణి తో పాటు, జనరల్ మెడిసిన్ విభాగాధిపతి డా.డి. రాధాకృష్ణన్, మరియు గైనిక్ విభాగానికి చెందిన ప్రొఫెసర్లు, పీడియాట్రిక్ భాగానికి చెందిన వైద్యులు మరియు హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్ డా.బి. కిరణ్ కుమార్ మరియు ఇతర కె.జి.హెచ్. సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మూలజంపలో తాగునీటి సమస్యపై అధికారుల పరిశీలన

**రాంబిల్లి , ఏప్రిల్ 17 (మనసులో మాట) :** రాంబిల్లి మండలం మూలజంప గ్రామంలో తాగునీటి సమస్యపై అధికారులు స్పందించారు. ఎంపీడీవో జయామధురి ఆదేశాల మేరకు గ్రామ సెక్రటరీ దొరబాబు, సచివాలయం ఈఏ నవీన్ కలిసి గ్రామంలోని గొల్లవీధి, ఎస్సీ కాలనీలలో పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా కొంతమంది బోరు నుంచి నేరుగా ట్యాంకుకు వెళ్లే సరఫరా లైన్‌కు అక్రమంగా ఇంటి కుళాయిలు బిగించుకోవడంతో మిగిలిన ప్రజలకు నీరు అందకపోతున్నట్లు గుర్తించారు. అక్రమ కనెక్షన్లు తీసుకున్న వారిని గుర్తించి, రెండు రోజులలోపు స్వచ్ఛందంగా వాటిని తొలగించి డిస్ట్రిబ్యూషన్ లైన్‌కు కనెక్ట్ కావాలని సూచించారు. స్వచ్ఛందంగా తొలగించని పక్షంలో నోటీసులు జారీ చేసి పంచాయతీ తరఫునే వాటిని తొలగిస్తామని అధికారులు




హెచ్చరించారు. నీరు అందని కుటుంబాలకు రెండు రోజుల్లో తాగునీరు సరఫరా చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇన్‌చార్జ్ అందుకూరి ప్రసాద్, మాజీ సర్పంచ్ వేగ రాము పాల్గొన్నారు."

# ఓటర్ల జాబితా సరి చూసుకోండి

**పెదబయలు , ఏప్రిల్ 17 (మనసులో మాట) :** పెదబయలు మండ లంలోని 23 పంచాయతీ కేంద్రాల్లో రానున్న ఎన్నికలకు సంబంధించి ఓటర్ల జాబితాలను ప్రదర్శించినట్టు ఎంపీడీవో ఎస్ డి శ్యాముందర్ తెలిపారు. ఇప్పటికే 16 సచివాలయ కేంద్రాలు, పంచాయతీ కార్యలయాలు, వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో గ్రామ కార్యదర్శులో జాబితాలు అందుబాటులో ఉంచామన్నారు. లిస్టులో తమ పేరు, వివరాల్లో తప్పులు ఉన్నా, ఒకే వ్యక్తికి రెండు, మూడు ఓట్లు, అర్హత కలిగి వారికి లిస్టులో పేరు లేకపోయినా, ఎటువంటి అభ్యంతరాలున్నా తక్షణ మే పంచాయతీ కార్యదర్శికి సమాచారం అందించాలని పేర్కొన్నారు. ఈ మేరకు అన్ని పంచాయతీల్లో కార్యద ర్శులు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నా రు. అభ్యంతరాలు స్వీకరించిన తరువాత ఉన్నత స్థాయి అధికారులు తుది జాబితాను



ప్రకటిస్తాని చెప్పా రు. ఓటు హక్కు కలిగిన పౌరులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.:

# విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం ప్రత్యేక హెల్ప్ డెస్క్

## కలెక్టరేట్లో ప్రారంభించిన జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర్ రెడ్డి

**పార్వతీపురం , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 17 :** విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం సరైన దిశలో తీర్చిదిద్దుకునేలా ప్రోత్సహించేందుకు జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర్ రెడ్డి ఒక వినూత్న అడుగు వేశారు. జిల్లా కలెక్టరేట్‌లో విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక కెరీర్ మార్గదర్శకత్వం హెల్ప్ డెస్క్ ను ఆయన శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ హెల్ప్ డెస్క్ పనితీరును, కౌన్సిలర్లు విద్యార్థులకు అందిస్తున్న సలహాలు, సూచనలను దగ్గరుండి గమనించారు. ముఖ్యంగా ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థులు తమ తదుపరి కెరీర్ ఎంపికలో ఎటువంటి ఇబ్బందులు పడకుండా, నిపుణుల ద్వారా సరైన మార్గదర్శకత్వం పొందేలా చూడాలని కౌన్సిలర్లను ఆదేశించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. విద్యార్థులే దేశ భవిష్యత్తు అని, వారు సరైన నిర్ణయాలు తీసుకుంటేనే సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ హెల్ప్ డెస్క్ ద్వారా విద్యార్థుల భవిష్యత్తుకు అవసరమైన పూర్తి స్థాయి సహకారాన్ని అందిస్తున్నామని పేర్కొన్నారు. విద్యార్థులు, తల్లిదండ్రులు ఈ



అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. సంప్రదించాల్సిన హెల్ప్‌లైన్ నంబర్లు : 99898 31804, 83175 94533, 80192 95425..ఈ ప్రత్యేక హెల్ప్ డెస్క్ ద్వారా ఇంటర్ తర్వాత ఉన్న ఉన్నత విద్యా అవకాశాలు, వివిధ వృత్తి విద్యా కోర్సుల గురించి విద్యార్థులకు నిపుణులచే అవగాహన కల్పించడం జరుగుతుందని అన్నారు. పరీక్షల సమయంలో లేదా ఫలితాల తర్వాత ఒత్తిడికి లోనయ్యే విద్యార్థులకు నిపుణుల ద్వారా కౌన్సెలింగ్ ఇచ్చి వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపడం జరుగుతుందని చెప్పారు. విద్యార్థుల సందేహాలను నివృత్తి చేసేందుకు హెల్ప్‌లైన్ నంబర్ల ద్వారా నిరంతరం అందుబాటులో ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి కె.హేమలత, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖాధికారి వై. నాగేశ్వరరావు, ప్రభుత్వ కళాశాలల విద్యార్థులు, తల్లితండ్రులు, ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, కౌన్సిలింగ్ నిపుణులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి ర్యాంకు సాధించిన విద్యార్థి వంతల సూరిబాబుకు జిల్లా కలెక్టర్ అభినందనలు

**పెదబయలు , ఏప్రిల్ 17 (మనసులో మాట) :** పెదబయలు ఏపిఆర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ఎంఇసి సెకండ్ ఇయర్ సంవత్సరం చదువుతున్న వంతల సూరిబాబు అద్భుత ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయి ర్యాంకును కైవసం చేసుకున్న విద్యార్థికి ఇటీవలే విడుదలైన ఫలితాల్లో సూరిబాబు 1000 మార్కులకు గానూ 840 మార్కులు సాధించి సత్తా చాటాడూ బురదమామిడి గ్రామం, పెద్దకోడపల్లి పంచాయతీకి చెందిన ఒక సామాన్య కుటుంబం నుండి వచ్చిన సూరిబాబు, పట్టుదలతో చదివి ఈ విజయాన్ని అందుకున్నా. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీమతి టి. నిశాంతి సూరిబాబును ప్రత్యేకంగా



అభినందించారు. కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆమె విద్యార్థికి ఒక డిక్షనరీని బహుమతిగా అందజేసి, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.జిల్లా స్థాయిలో మంచి గుర్తింపు తెచ్చిన సూరిబాబును స్థానిక నేతలు, ఉపాధ్యాయులు మరియు గ్రామస్తులు అభినందనలతో ముంచెత్తుతున్నారు.

# వీర బొబ్బిలి కల ఆవిష్కరణ

**విజయనగరం , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 17 :** ఈనెల 18వ తేదీన ప్రసిద్ధ కథకులు రెడ్డిరామకృష్ణ రచించిన వీరబొబ్బిలి కల నవలని ప్రముఖ రచయిత్రి కత్తి పద్మ ఆవిష్కరిస్తారని మిత్ర సాహితీ నిర్వాహకులు తెలిఇఇపారు. స్థానిక మహాకవి గురజాడ అప్పారావు స్మారక భవనంలో శనివారం సాయత్రం జరిగే ఈ సభకు జి.యస్ చలం సభాధ్యక్షులుగా వ్యవహ రిస్తారు. పుస్తక పరిచయాన్ని జహో ఆరా, ఆప్తవాక్యం చీకటి దివాకర్, ఎన్.కె. బాబు, ప్రతిస్పందన రెడ్డి రామకృష్ణ .డిలక్ష్మణరావు, మొయిదశ్రీనివాసరావు తదితరులు పాల్గొంటారు. ఈ నవల ఒక విచిత్రమైన విధానంతో కొనసాగుతుంది. పరవస్తు చిన్నయసూరి...చందదమామా కథల్లా ప్రకృతిలో మానవునితో పాటు జీవించే కొన్ని మూగజీవులని రరచయిత తనతో కలుపుకుని వాటిద్వారా సామాజిక ఆర్థిక




పరిస్థితుల విశ్లేషణతో పాటు కొన్ని వర్గాల్లో ఉన్న అహంభావాన్ని, ఇగో అని చూపిస్తూ కథనం సాగిస్తారు. ఇప్పటికే ఈ నవలకు పాఠకుల నుంచి మంచి స్పందన వచ్చింది.

## ఉపాధ్యాయ సమస్యలపై జిల్లా, రాష్ట్రస్థాయిలో జరుగు ధర్నాలను జయప్రదం చేయండి



**కురుపాం , ఏప్రిల్ 17 (మనసులో మాట) :** ఈనెల 21న జిల్లాల కలెక్టరేట్లు వద్ద జరుగు ధర్నాలు, ఈనెల 25న చలో విజయవాడ కార్యక్రమంలో ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు తప్పనిసరిగా పాల్గొని విజయవంతం చేయాలని గరుగుబిల్లి మండల పిఆర్టియు అధ్యక్షులు మర్రాపు రామారావు నాయుడు,కార్యదర్శి బొత్స రవికుమార్ లు కోరారు.శుక్రవారం గరుగుబిల్లి లో మాట్లాడుతూ ఉపాధ్యాయుల న్యాయపరమైన సమస్యల పరిష్కారం కోసం పిఆర్టి యు దశలవారీగా చేస్తున్న ఉద్యోగ ,ఉపాధ్యాయ, పెన్షనర్ల ఉద్యమాన్ని అందరూ పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. పి.ఆర్ .టి యు ఆధ్వర్యంలో చేస్తున్న రెండు కార్యక్రమాలకు ఉపాధ్యాయులు పెద్దఎత్తున తరలి రావాలని కోరారు. ఉపాధ్యాయ సర్వీస్ రూల్స్ ఏర్పాటు చేయాలని,పిఆర్సి కమిటీ తక్షణమే ఏర్పాటు చేయాలని, 30శాతం ఐఆర్ ఇవ్వాలని, సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలని డిమాండ్ లతో పోరాటం చేస్తున్నట్లు స్పష్టం చేశారు. 2003 డీఎస్సీ వారికి పాత పెన్షన్ విధానం అమలు చేయాలన్నారు. జిల్లా పరిషత్ పరిధిలో ఉండే కారుణ్య నియామకాలను జిల్లా కలెక్టర్ పరిధిలోనే చేపట్టాలని, జిపిఎఫ్, ఏపీ జిఎల్ ఐ, ఎల్ ఆర్ వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. గిరిజన ఆశ్రమ పాఠశాలలో వసతి గృహ సంక్షేమ అధికా రుల పోస్టులను భర్తీ చేయాలని, 302 జీవోను పునరుద్ధరించాలని, దీని ప్రకారం జేఎల్ పదోన్నతులు కల్పించాలని, పెండింగ్ డిజైన్లను చెల్లించాలని,ఉపాధ్యాయులకు టెట్ పరీక్ష రద్దు చేయాలని తదితర డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ ధర్నాను, ఎయిడెడ్ పాఠశాలల ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ చలో విజయవాడ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వారితోపాటు సంఘ బాధ్యులు పాల్గొన్నారు.

## సేవలు భాగమే నిరంతరం త్రాగునీరు సరఫరా : కొట్టగుల్లి సుబ్బారావు

**పాడేరు టౌన్ , ఏప్రిల్ 17 (మననంలో మాట) :** అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రం పాడేరు మేజర్ పంచాయతీ పరిధిలో తన సేవలో భాగంగా నిరంతరం త్రాగునీరు సరఫరా చేస్తున్నామని టిడిపి రాష్ట్ర కార్యదర్శి తాజా మాజీ సూపర్ సర్పంచ్ కొట్టగుల్లి సుబ్బారావు అన్నారు.పాడేరు పట్టణంలో త్రాగునీటి సమస్య ఉన్న ప్రాంతాలలో ట్రాక్టర్లతో వాటర్ ట్యాంకర్లను సిద్ధం చేసి పురవీధులలో ఉచితంగా నిత్యం త్రాగునీరు సరఫరా చేస్తున్నారు.గత 15 సంవత్సరాల నుండి నిర్విరామంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తన సోదరి కొట్టగుల్లి ఉషారాణి తాజా మాజీ సర్పంచ్ గా ఉన్న కాలంలో రెండు ట్యాంకర్లను రెండు ప్రాంతాలలో ఐదు సంవత్సరాలుగా నిర్విరామంగా ఉచిత త్రాగునీరు సరఫరా చేసామన్నారు. తమ కుటుంబం లో తమ పూర్వీకులు తాతలు ముత్తాతలు నుండి అనేక సేవా కార్యక్రమాలు చేశారని వారి ద్వారా తను నేర్చుకొని ఈ సేవా కార్యక్రమాన్ని ఎంచుకున్నానని అన్నారు.వేసవికాలం కావడంతో ప్రజలు త్రాగునీటికి ఇబ్బందులు పడకుండా ప్రత్యేక చర్యలు తీసుకుని నిరంతరం





త్రాగునీటి ట్యాంకర్లను పురవీధులలో పంపించి ట్యాంకర్ల ద్వారా త్రాగునీరు సరఫరా చేస్తున్నామని తెలిపారు. తను పార్టీ లో చేస్తున్న పనులు, పలు సేవా కార్యక్రమాలను గుర్తించి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పార్టీలో తనకు ఉన్నత స్థానాన్ని కల్పిస్తూ రాష్ట్ర కార్యదర్శిగా బాధ్యతలు అప్పగించారని తనకిచ్చిన బాధ్యతను నెరవేరుస్తానని అన్నారు. జిల్లా కేంద్రం పాడేరు పట్టణంలో త్రాగునీటి సమస్యను అధికమించేందుకు ప్రభుత్వ అధికారులతో చర్చించి మరిన్ని కార్యక్రమాలు చేసేందుకు కృషి చేస్తానని అన్నారు. తాము అధికారంలో ఉన్నా లేకపోయినా ఈ త్రాగునీటి సరఫరా నిరంతరం నిర్విరామంగా జరుగుతుందని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ ఐదు సంవత్సరాల కాలంలో పాడేరు మేజర్ పంచాయతీలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశామని మరోసారి అవకాశం ఇస్తే మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందని నిరంతరం తాగునీటి సరఫరా చేస్తున్న కొట్ట గుల్లి సుబ్బారావు కుటుంబానికి మహిళలు కృతజ్ఞతలు తెలిపారు.

## కన్నుల పండువుగా నూకాలమ్మ జాతర

**ఎస్. రాయవరం , ఏప్రిల్ 17 (మనసులో మాట) :** మండలంలోని ఎస్ రాయవరం, కోరుప్రోలు గ్రామాల్లో గంధ అమావాస్య సందర్భంగా శ్రీ నూకాంబికా అమ్మవారి జాతరను శుక్రవారంఅత్యంత వైభవంగా నిర్వహించారు. మండల కేంద్రమైన ఎస్. రాయవరంలో ప్రతిఏటా గంధ అమావాస్య రోజున అమ్మవారిజాతరను కన్నులపండువుగా నిర్వహిస్తారు. శుక్రవారం తెల్లవారుజాము నుండి అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు బారులు తీరారు.ఆలయం వద్ద భక్తులుకు ఉచిత ప్రసాదం అందచేసారు. గ్రామంలో అమ్మవారి ఘటాలను వివిధ నేలవేషాలు, డిజె డాన్సలు, కోలాటాలు తో ఊరేగింపు నిర్వహించారు. గ్రామంలో పలుసంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసారు. ఆలయం వద్ద పెద్ద ఎత్తున అన్న సమారాధన నిర్వహించారు. కోరుప్రోలు నూకాంబికా ఆలయం వద్ద జాగరణోత్సవం నిర్వహించిఅనంతరం భారీఎత్తున బాణాసంచా వెలిగించారు. సమీపగ్రామాలునుండి అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులుతరలివచ్చారు. పెనుగొల్లు, ధర్మవరం గ్రామాల్లో



శ్రీనూకాంబికాఅమ్మవారిశజాతర భక్తిశ్రద్ధలుతో నిర్వహించారు. ఎస్. రాయవరంఆలయకమిటీచైర్మన్ డి. రమేష్ అధ్వర్యంలో ఉత్సవ ఏర్పాట్లు ఘనంగా నిర్వహించారు.ఇదిలాఉండగా పెద్ద ఉప్పలంగ్రామంలో శ్రీ ఉస్తాలమ్మ జాతరను ఘనంగా నిర్వహించారు.







## సంస్కార భారతి ఆధ్వర్యంలో తెలుగు నాటక రంగ దినోత్సవం



**విజయనగరం , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 17 :** భారతీయ సంస్కతి,సాంప్రదాయాలు పట్ల అవగాహన పెంచుకుని దేశభక్తి కలిగి ఉండాలని సంస్కారభారతి జాతీయ సభ్యులు వేదనభట్ల చంద్రశేఖర్ అన్నారు.పిల్లల కుకళలు,సాహిత్యం పట్ల ఆసక్తినిపెంపొందిస్తూ వారిని ప్రోత్సహిస్తూ వారిచే ప్రదర్శనలు ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. పట్టణంలోని గురజాడ ఇంట్లో సంస్కారభారతి విజయనగరం మహానగర్ ఆధ్వర్యంలో తెలుగు నాటకరంగదినోత్సవం (శ్రీకందుకూరి వీరేశంపంతులుజయంతి)నిర్వహించారు. జిల్లాశాఖ విజయనగరం సభాధ్యక్షులు చివుకుల శ్రీలక్ష్మి మాట్లాడుతూ జిల్లాలో తమశాఖ ద్వారా కళా,సాహిత్యరంగాల వారిని సత్కరిస్తున్నట్లు తెలిపారు.వక్తలుగా న్యాయవాది నాలుగెస్సుల రాజు మాట్లాడుతూ గురజాడ గృహంలో నాటక,కళలను ప్రోత్సహించడం పట్ల అభినందనలు తెలిపారు.సభకుముందు చిన్నారులు కె.శ్రీహర్షి,కె.మధురవైష్ణవి,కె.విభావతేజ్ పాలిధిన్ వద్దు పర్యావరణమే ముద్దు అంటూ స్కిట్,సాయి మహేష్,మనోజ్ కుమార్‌ల లవకుశ వేషధారణ, విద్యార్థిని మానస ఝాన్సి లక్ష్మీ ఏకపాత్రాభినయం .మాస్టర్ పీసపాటి భావనాచార్యులు కవిసామ్రాట్ రచన ఆంధ్రప్రశస్తిలోని పద్యాలను పఠనం అలరించారు. ఈసందర్భంగా ప్రముఖరంగస్థల నటుడు,నందిఅవార్డ్ గ్రహీత దాసరి తిరుపతినాయుడును శాలువాతో ముఖ్యఅతిథి చంద్రశేఖర్ ను సన్మానించి జ్ఞాపిక అందజేసారు. ఈకార్యక్రమంలో





నాటకరంగం సంయోజకులు భోగరాజు సూర్యలక్ష్మి ,డా.ఏ. గోపాలరావు, నందివాడ చిన్నాదేవి, కోశాధికారి సాలూరు సంతోషి, సభ్యులు ఎంవి.కామేశ్వరరావు, దాసరి పద్మ శిరీషారఘురాం, గురజాడ ఇందిరా తదితరులు పాల్గొన్నారు.

# ఆర్వీఎస్ నగర్ లోపల చిన నూకాలమ్మవారిని దర్శించుకున్న ఎంవిఆర్

## భక్తిప్రపత్తుల మధ్య 'అన్న సమారాధన' కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎం.వి.ఆర్

**అనకాపల్లి టౌన్ , ఏప్రిల్ 17 (మనసులో మాట) :** మండల పరిధిలోని ఆర్వీఎస్ నగర్ లోపల ఆధ్యాత్మిక శోభతో పులకించిపోయింది. స్థానిక గ్రామ ప్రజలు, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో శ్రీ శ్రీ శ్రీ చిన నూకాంబిక అమ్మవారి నెల పండుగ మహోత్సవాలను శుక్రవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా ఏర్పాటు చేసిన భారీ అన్న సమారాధన భక్తుల కోలాహలం మధ్య ఘనంగా ప్రారంభమైంది. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి ప్రముఖ నాయకులు, ముత్యాల గార్మెంట్స్ అధినేత ముత్యాల వెంకటేశ్వరరావు (ఎం వి ఆర్) విచ్చేశారు. ఆయన రాకతో గ్రామంలో సందడి నెలకొంది. ఆర్వీఎస్ నగర్ కమిటీ సభ్యులు ఆయనకు సాదరంగా ఆహ్వానం పలికి, శాలువా కప్పి, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. అమ్మవారిని ఎంవిఆర్ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఎం వి ఆర్ సేవా నిరతిని, ఆధ్యాత్మిక చింతనను ఈ సందర్భంగా కమిటీ సభ్యులు కొనియాడారు.





శాలువాల తో సత్కరించారు. సత్కారం అనంతరం ఎం వి ఆర్ మాట్లాడుతూ.. "లోకమాత నూకాంబిక అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ఇలాంటి అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం వల్ల గ్రామానికి శుభం కలుగుతుందని" పేర్కొన్నారు. అనంతరం ఆయన స్వయంగా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి, భక్తులకు ప్రసాద వితరణ చేశారు. వేలాదిగా తరలివచ్చిన భక్తులకు కమిటీ సభ్యులు ఎంతో క్రమశిక్షణతో అన్నప్రసాదాన్ని అందజేశారు. గ్రామ ప్రజలంతా ఐకమత్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమం అందరి ప్రశంసలు అందుకుంది. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, ఎం వి ఆర్ యువసేన సభ్యులు గైపూరి రాజు, ఏపూరి వాసు, కోరుకొండ వాసు, గాలి శ్రీను, సత్తి మణికంఠ లతో గంటా సూరిబాబు. సుంకరం బాబ్జి పాటు ఆర్ వి ఎస్ నగర్ పెద్దలు ,ఆలయ కమిటీ సభ్యులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## రామాలయం పునః నిర్మాణ పనులకు

# సానుకూలంగా స్పందించిన మాజీ ఎమ్మెల్యే పీల గోవింద.సత్యనారాయణ

**కశింకోట , ఏప్రిల్ 17 (మనసులో మాట) :** అనకాపల్లి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫోస్ట్ టెక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మాజీ శాసనసభ్యులు అనకాపల్లి తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి పీల గోవింద సత్యనారాయణ నిర్వహిస్తున్న ప్రజా వేదిక లో చింతలపాలెం గ్రామం లో గతంలో తెలుగుదేశం పార్టీ హయంలో రామాలయం నిర్మాణం ప్రారంభించిన నిర్మాణ కార్యక్రమం స్లాబ్ లెవల్ వచ్చి ఎలక్షన్ కోడ్ రావడం వల్ల నిర్మాణం మధ్య దశలో ఆగినది, తర్వాత ఏర్పడిన వైసీపీ ప్రభుత్వం గుడి నిర్మాణం గురించి పట్టించు కొలేదు, కావున నిర్మాణ కార్యక్రమాన్ని మరల తిరిగి ప్రారంభించి పూర్తిచెయ్యాలని రాష్ట్ర అర్బన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ చైర్మన్ పీలా గోవింద సత్య నారాయణకి అర్జీ ఇచ్చి కోరడం జరిగింది. రామాలయముకు నిధులు కేటాయించాలని గోవింద ని కోరిన వెంటనే సానుకూలంగా స్పందించి గుడి నిర్మాణానికి హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మల్ల సురేంద్ర, మండల తెలుగుదేశం



పార్టీ అధ్యక్షులు బాబి, కోపరేటివ్ బ్యాంక్ ప్రెసిడెంట్ మజ్జి కుమార్, మండల ఐ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జెర్రిపోతుల నూకునాయుడు, మండల తెలుగు యువత ఉపాధ్యక్షులు మజ్జి శ్రీకర్, పాల సంఘం అధ్యక్షులు కసిరెడ్డి కన్నయ్య, కోపరేటివ్ బ్యాంక్ డైరెక్టర్ మరుపురెడ్డి గిరిబాబు, గ్రామ పంచాయతీ అధ్యక్షులు మజ్జి ప్రసాద్, బూత్ ఇంచార్జ్ కొటార్ సంతోష్ కుమార్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ప్రతీ విద్యార్థి ఆరోగ్యంగా ఉండాలి : జిల్లా ఆర్.బి.ఎస్.కె అధికారి డా.జగన్ మోహన్

**కురుపాం , ఏప్రిల్ 17 (మనసులో మాట) :** కొద్ది రోజుల్లో పాఠశాలలకు వేసవి సెలవులు ఇవ్వనున్న తరుణంలో ప్రతీ విద్యార్థి ఇంటికి వెళ్లే సమయానికి ఆరోగ్యంగా ఉండేలా చూసుకోవాలని, అలాగే వేసవిలో ఆరోగ్య జాగ్రత్తలపై విద్యార్థులకు, తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని రాష్ట్రీయ బాల స్వస్థ్య కార్యక్రమ జిల్లా అధికారి డాక్టర్ టి. జగన్ మోహనరావు సూచించారు. ఉలిపిరి, పెదకేర్జిల గిరిజన సంక్షేమ హాస్టల్స్ మరియు కొమరాడ, కె.ఆర్.బిపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను శుక్రవారం సందర్శించారు. వసతి గృహ వార్డెన్స్ , సిబ్బంది, వైద్య సిబ్బందితో మాట్లాడి విద్యార్థుల ఆరోగ్య సమాచారం తెలుసుకున్నారు. సిక్ రిజిస్టర్, సిక్



రూమ్ , మందుల లభ్యత తనిఖీ చేశారు. ఏ చిన్న సమస్య గుర్తించినా వెంటనే చికిత్స అందించి ఆరోగ్యంగా మెరుగయ్యేలా పర్యవేక్షించాలన్నారు. విద్యార్థులు తరచుగా నీరు, మజ్జిగ ద్రావణాలను తీసుకోవాలని, ముస్తాబు కార్యక్రమ ఉద్దేశ్యాన్ని గుర్తు చేస్తూ వ్యక్తిగత పరిశుభ్రతపై దృష్టి సారించాలన్నారు. వసతి గృహాల్లో ప్రతీ వారం డ్రైడే పాటించాలని, టాయిలెట్లు, ఇతర ఆవరణలు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. వంటగది, స్టాక్ రూమ్ పరిశుభ్రతపై తనిఖీ చేశారు. గ్రామంలో ఫ్రైడే డ్రైడే తీరును పరిశీలించారు. పి.హెచ్.సీ ల్లో ల్యాబ్ నిర్ధారణ పరీక్షలు, నివేదికలు పరిశీలించారు. ఓ.ఆర్.ఎస్ లభ్యతను తనిఖీ చేశారు. ఆసుపత్రులకు వచ్చే రోగుల సమస్యలను స్పష్టంగా తెలుసుకొని సంతృప్తికర వైద్య సేవలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డా ఎమ్. శిరీష, డా పి. అనూప్, వార్డెన్స్ సి.హెచ్ సీతారామ్, బి. విజయలక్ష్మి, ఆరోగ్య పర్యవేక్షకులు బంగారుబాబు, నర్సింగరావు, బద్రినారాయణ, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రక్తహీనతపై అవగాహన సదస్సు విజయవంతం




**విజయనగరం , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 17 :** విజయనగరం జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయం సమావేశ మందిరంలో యూనిసెఫ్ సహకారంతో సికిల్ సెల్ ఎనీమియా (రక్తహీనతపై) వైద్యాధికారులు/కమ్యూనిటీ హెల్త్ అఫ్ఫిసర్స్‌కు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. నేచర్ -- యూనిసెఫ్ యువజన ఆరోగ్యం , సికిల్ సెల్ రక్తహీనత కార్యక్రమంలో భాగంగా, ఈ కార్యక్రమంలో సికిల్ సెల్ రక్తహీనతకు సంబంధించిన నిర్ధారణ విధానాలు, స్క్రీనింగ్‌లో ఎదురవుతున్న సవాళ్లు, తాజా వైద్య అభివృద్ధులు, భవిష్యత్ కార్యాచరణపై విశదంగా చర్చించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న వైద్యాధికారులు మరియు కమ్యూనిటీ హెల్త్ అఫ్ఫిసర్స్ కోసం ప్రత్యేకంగా రూపొందించిన ఈ శిక్షణలో మొత్తం 58 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు చెందిన వైద్య సిబ్బంది పాల్గొన్నారు. ఈ అవగాహన కార్యక్రమానికి నిపుణులైన వనరుల వ్యక్తులు మార్గనిర్దేశం చేశారు. అందులో సలీమా భాటియా (యునిసెఫ్ ఎక్స్పర్ట్), కె. రాణి (డి ఎల్ ఓ, విజయనగరం), డా. అనిల్ (జనరల్ మెడిసిన్, కేజిహెచ్), డా. విక్రాంత్ వర్మ (పాథాలజీ) తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా సికిల్ సెల్ ఎనీమియా (రక్తహీనత)ను సమర్థంగా ఎదుర్కొనేందుకు ఆరోగ్య సేవలందించే వారి సామర్థ్యం గణనీయంగా పెరిగింది. దీని ద్వారా జిల్లాలో ఆరోగ్య ఫలితాలు మెరుగుపడే అవకాశాలు ఉన్నాయి. ఈ కార్యక్రమాన్ని నేచర్ బృందం సభ్యులు ఎస్. అనీష్, ఎం. ప్రసాద్, చైతన్య, రామకృష్ణ సమన్వయం చేసి విజయవంతంగా నిర్వహించారు.

## రాజేంద్రపాలెం పీఏసీ పరిధిలో ముమ్మరంగా దోమల నివారణ చర్యలు

### చింతవానిపాలెం, రాజేంద్రపాలెం గ్రామాల్లో ఫాగింగ్



**కొయ్యూరు , ఏప్రిల్ 17 (మనసులో మాట) :** రాజేంద్రపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని పలు గ్రామాల్లో దోమల నివారణా చర్యలను అధికారులు ముమ్మరం చేశారు. ఇందులో భాగంగా శుక్రవారం చింతవానిపాలెం, రాజేంద్రపాలెం గ్రామాల్లో దోమల మందు పిచికారీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ జగదీష్ నాయక్ మాట్లాడుతూ.. ప్రజలను వ్యాధుల బారి నుండి రక్షించేందుకు పీఏసీ పరిధిలోని ప్రతి గ్రామంలోనూ ఇకపై క్రమం తప్పకుండా దోమల మందు పిచికారీ చేయనున్నట్లు తెలిపారు. దోమల ద్వారా వ్యాపించే డెంగ్యూ, మలేరియా వంటి ప్రమాదకర వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలనీ, ఆరోగ్య సిబ్బంది పిచికారీ చేయడానికి వచ్చినప్పుడు గ్రామస్తులందరూ సహకరించి, ఇంటి లోపల, బయట మందు కొట్టించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జగదీష్ నాయక్‌తో పాటు సబ్ యూనిట్ ఆఫీసర్ నూక రాజు, పీహెచ్ఎన్ భాగ్యవతి, హెచ్‌వి భూలోక, హెల్త్ అసిస్టెంట్లు, ఏఎన్ఎం లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# సాంకేతికతతోనే మహిళా సాధికారత సాధ్యం : ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి

## ఎల్.కోటలో 201 మంది వీఓఏలకు స్మార్ట్ ఫోన్ల పంపిణీ



**శృంగవరపుకోట , ఏప్రిల్ 17 (మనసులో మాట) :** గ్రామీణ ప్రాంతాల్లో మహిళా సంఘాల బలోపేతానికి కృషి చేస్తున్న వీఓఏలు (గ్రామ సంఘ సహాయకులు) సాంకేతికతను అందిపుచ్చుకోవాలని ఎస్.కోట శాసనసభ్యురాలు కోళ్ల లలితకుమారి పిలుపునిచ్చారు. శుక్రవారం ఎల్.కోట మండల కేంద్రంలోని వెలుగు సమాఖ్య భవనంలో ఐదు మండలాలకు చెందిన వీఓఏలకు స్మార్ట్ ఫోన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. దాసరి కార్పొరేషన్ ఛైర్మన్ పొట్నూరు వెంకట రత్నాజీ తో కలిసి ఆమె ఈ పంపిణీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాలకు చెందిన 201 మంది వీఓఏలకు ఒక్కొక్కరికి 28,500 విలువైన సెల్ ఫోన్లను అందజేసినట్లు తెలిపారు. విధి నిర్వహణలో పారదర్శకత, వేగం పెంచేందుకు ఈ ఫోన్లు ఎంతగానో ఉపయోగపడతాయని ఆమె పేర్కొన్నారు. అనంతరం, పీఎంఈజీపీ (PMEGP) పథకం ద్వారా ఎల్.కోట మండలం ఖసాపేట గ్రామానికి చెందిన సమ్మాంగి మరిడయ్యకు 3,39,000 విలువైన ఆటో యూనిట్‌ను అందజేశారు. ఈ యూనిట్‌పై ప్రభుత్వం 1,05,000 భారీ రాయితీ కల్పించడం పట్ల ఆమె హర్షం వ్యక్తం చేశారు. దాసరి కార్పొరేషన్ ఛైర్మన్ పొట్నూరు వెంకట రత్నాజీ మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో ముందుంటుందని, రాయితీ పథకాల ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో దాసరి కార్పొరేషన్ ఛైర్మన్ పొట్నూరు వెంకట రత్నాజీ, PACS ఛైర్మన్ మండల పార్టీ అధ్యక్షుడు కోళ్ల వెంకట రమణ, AMC ఛైర్మన్ చొక్కాకుల మల్లు నాయుడు, ప్రధాన కార్యదర్శి కోట్యాడ రమణమూర్తి, ఉపాధ్యక్షులు పోతల వెంకటరమణ, PA CS డైరెక్టర్ గుంటుపల్లి దేముడు నాయుడు,స్థానిక నాయకులు, ఐదు మండలాల APM, CC లు వివిధశాఖల అధికారులు మరియు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వనకాబడి గెడ్డ ప్రాజెక్ట్ కు మోక్షం ఎప్పుడో ?



**కురుపాం , ఏప్రిల్ 17 (మనసులో మాట) :** పార్వతీపురం మన్యం జిల్లా, కొమరాడ మండలం బట్టి మొగవలస గిరిజన గ్రామం వద్ద నిర్మించ తలపెట్టిన వనకాబడి గెడ్డ ప్రాజెక్ట్ ఎప్పటి కోనని కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రశ్నించారు. శుక్రవారం కాంగ్రెస్ పార్టీ డిసిసి జిల్లా అధ్యక్షులు వంగల దాలినాయుడు, ఓబిసి చైర్మన్ సిరిసిపల్లి సాయి శ్రీనివాస్, ఏవో గంటా మోహన్ రావు తదితరులు కొమరాడ మండలం చినఖేర్జెల పంచాయతీ లో గల వనకాబడి గెడ్డను పరిశీలించారు. ఈ సందర్భంగా 2006లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో రాష్ట్ర అటవీ పర్యావరణ సైన్స్ అండ్ టెక్నాలజీ చిన్న తరహా నీటి పారుదల శాఖ మంత్రి శత్రుచర్ల విజయరామరాజు వేసిన శిలాఫలకాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాదాపు 14 ఎకరాల ఆయకట్టుకు నీరంధించి, సుమారు 20 గ్రాముల ప్రజలకు బతుకు నిచ్చిన వనకాబడిగడ్డ నేటికీ పూర్తి కాకపోవడం బాధాకరమన్నారు. కాంగ్రెస్ పార్టీ పాలన జంఝావతి ప్రాజెక్టుతో పాటు జిల్లాలోని పలు ప్రాజెక్టులకు జీవం పోసిందన్నారు. పలు ప్రాజెక్టులకు శంకుస్థాపన కార్యక్రమాలను కూడా నిర్వహించడం జరిగిందన్నారు. దీనిలో భాగంగానే వనకాబడి గెడ్డ ప్రాజెక్టుకు అక్కడ ప్రజల కోరిక మేరకు శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించి సుమారు 9 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో ప్రాజెక్టు నిర్మాణానికి చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. కాలగమనంలో తరువాత వచ్చిన ప్రభుత్వాలు పట్టించుకోకపోవడంతో వనకాబడి గెడ్డ ప్రాజెక్ట్ శిలాఫలకంపిచ్చి తుప్పల మధ్య శిలగా మిగిలిం దన్నారు. రైతు సంక్షేమాన్ని కోరిన దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాలనలో జలయజ్ఞం రైతులకు అండగా నిలి చిందన్నారు. దీనిలో భాగంగా పలు ప్రాజెక్టులకు మోక్షం కలిగిం దన్నారు. త ర్వాత వచ్చిన పాలకులు ఆయా ప్రాజెక్టులను పట్టించు కోకపో వడంతో ఈ పరిస్థితి నెలకొందన్నారు. ఎప్పటికైనా సంబంధిత పాలకులు కొనకబడి గెడ్డ ప్రాజెక్టును పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.

# ప్రజలకు సౌలాభ్యంగా వార్డులు విభజన జనాభా గణన జరగాలి

## అగనంపూడి జోన్ జెడ్సి కి ప్రజా సంఘాలు విన్నపం



**గాజువాక , ఏప్రిల్ 17 (మనసులో మాట) :** జీవీఎంసీ అగనంపూడి జోన్ కమిషనర్ మనిషా త్రిపాటిని ఏ డి సి చైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ కలిసి వార్డులో విభజన లో నూతన వార్డులు ఏర్పాటు, జనాభా గణన ప్రజలకు సౌలాభ్యంగా ఉండేటట్టు చెయ్యాలని 79, 85 వార్డులకే అనుసంధానంగా ఉన్న అగనంపూడి ప్రాంతాన్ని ఒకే వార్డు చేయాలని, జీవీఎంసీ ఎన్నికల్లో ఓటరు తన నివాసము ఉన్న వార్డులోనే ఓటు వేసుకుండే విధంగా ఓటర్ లిస్టు తయారు చేయాలని గత ఎన్నికల్లో నివాసము ఒక దగ్గర ఉంటే వేరే వార్డు వెళ్లి ఓట్లు వేయవలసి వచ్చిందని దానివల్ల ప్రజలు చాలా ఇబ్బంది గురయ్యారని అటువంటి పరిస్థితి మరలా రాకుండా చేయాలని, ముఖ్యంగా ఒకే వార్డు ఒకే నియోజకవర్గం ఉండే విధంగా నూతన వార్డును ప్రతిపాదించాలని కోరారు. మనిషా త్రిపాఠీ మాట్లాడుతూ ప్రజా సంఘాలు తెలియజేసిన విషయాలు మెయిన్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్తానని ఈనెల 30 వరకు వ్యక్తిగత జనాభా గణన తమా సెల్ లో కుటుంబంలో ఒక్కరు చేసుకుంటే చాలని అన్నారు. మే ఒకటో తేదీ నుండి 30 తారీఖు వరకు జనాభా గణన పరిశీల పరిశీలించడానికి ప్రతి ఇంటికి వస్తారని కావున స్థానిక పుర ప్రజలు సహకరించాలని కోరారు. ప్రజా సంఘ నాయకులు కడిమి హనుమంతరావు, బొండా ఈశ్వరరావు, చిత్తా రామారావు, కట్ట పైడ్రాజు, కెపి వరప్రసాద్ పాల్గొన్నారు.

## కార్యకర్తల సమస్యల పరిష్కారమే 'కార్యకర్తే అధినేత ' కార్యక్రమం

**- టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండారు అప్పలనాయుడు**



**చీడికాడ , ఏప్రిల్ 17 (మనసులో మాట) :** మండలంలో చెట్టు పల్లి చుక్కపల్లి అర్జునగిరి గ్రామాలలో రాష్ట్ర ఐటీ ,విద్యా శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ స్ఫూర్తి తో రాష్ట్ర టిడిపి పార్టీ ప్రధాన కార్యదర్శి బండారు అప్పలనాయుడు కార్యకర్తే అధినేత అనే కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పార్టీ జెండా పట్టిన ప్రతి కార్యకర్తకు అన్యాయం జరగదని పార్టీని నడిపించేది నాయకులు కాదు కార్యకర్తలని అన్నారు. కార్యక్రమంలో భాగంగా ప్రతి గ్రామానికి వెళ్తూ కార్యకర్తలతో కూర్చొని మాట్లాడి వారి సమస్యను నేరుగా అడిగి తెలుసుకోవడం జరుగుతుందన్నారు. వాటిని పరిష్కారం దిశగా తీసుకువెళ్లి ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తానని కార్యకర్తలకు హామీ ఇచ్చారు. పార్టీలో వర్గాలకు స్వస్తిపలికి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ప్రతి కార్యకర్త సమస్యలను నేరుగా కాకుండా దరఖాస్తు రూపంలో అందజేయలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గొర్లి గణేష్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మునగపాక మండల ఓటర్ల జాబితా : ఎంపీడీవో ఉషారాణి



**మునగపాక , ఏప్రిల్ 17 (మనసులో మాట) :** మునగపాక మండలంలో 45, 716 ఓటర్లు ఉండగా పంచాయతీ వైజ్ గా మునగపాక మండల ఎంపీడీవో ఉషారాణి ఓటర్ జాబితాని విడుదల చేశారు. అరబ్బు పాలెం 10 వార్డులకు గాను 703 పురుషులు, 705 మహిళలు మొత్తం 1408 ఓటర్ లో ఉన్నారు. అలాగే చెర్లో పాలెం 8 వార్డులు గాను 396 పురుషులు 400 పురుషులు మొత్తం 796 ఓటర్లు ఉన్నారు. చూచుకొండ పంచాయితీలో 10 వార్డులుగాను వన్ వన్ ఫోర్ ఫోర్ పురుషులు, 1139 మహిళలు మొత్తం 2283 ఉన్నారు. గనపర్తి పంచాయతీలో 10 వార్డులకు గాను 925 పురుషులు 880 మహిళలు మొత్తం 1805 ఉన్నారు. గంటవానిపాలెం పంచాయతీలు ఎనిమిది వార్డులుగాను 3 4 8 పురుషులు, 358 మహిళలు మొత్తం 706 ఉన్నారు. గొల్లలపాలెం 8 వార్డులకు గాను 290, పురుషులు, 288 మహిళలు మొత్తం 578 ఓటర్ లో ఉన్నారు. కాకరపల్లి 8వార్డులుగాను 370 పురుషులు, 362 మహిళలు మొత్తం 732 ఉన్నారు. మడక పాలెం పంచాయితీలో ఎనిమిది వార్డులకు గాను 279 మంది పురుషులు, 272 మహిళలు మొత్తం 551 ఉన్నారు. మల్లవరం పంచాయతీలో ఎనిమిది వార్డులుగాను 373 పురుషులు 412 మహిళలు మొత్తం 785 ఉన్నారు, మిల్లుపాక పంచాయతీలో పది వార్డులు గాను 812 పురుషులు, 888 మహిళలు మొత్తం 1700 ఉన్నారు. మూలపేట పంచాయితీలు 10 వార్డులకు గాను 636 పురుషులు, 650 మహిళలు మొత్తం 1286 మంది ఉన్నారు. మండల కేంద్రం మునగపాక 14 వార్డులకు 3765 మంది పురుషులు, 3934 మహిళలు మొత్తం 7699 మంది ఉన్నారు. నాగవరం పంచాయతీలోని 10 వార్డులుగాను 756 పురుషులు, సెవెన్ సిక్స్ సెవెన్ మొత్తం 1523 మంది ఉన్నారు. నాగులపల్లి పంచాయతీలో 14 వార్డులుగాను 2384 పురుషులు, 2473 మహిళలు మొత్తం 4857 మంది ఓటర్లు ఉన్నారు. నారాయణపాలెం 10 వార్డులుగాను 690 పురుషులు, 698 మహిళలు మొత్తం 1388 ఉన్నారు. పల్లపు అనంతపురం పంచాయతీలో పది వార్డులకు గాను సిక్స్ త్రీ జీరో పురుషులు, 681 మహిళలు మొత్తం 1311 మంది ఉన్నారు. పా టి పల్లి పంచాయితీలు 10 వార్డులు గాను 761 మంది పురుషులు, సెవెన్ సిక్స్ నైన్ మహిళలు మొత్తం 15 30 మంది ఉన్నారు. రాజుపేట పంచాయితీలో 8 వార్డులకు 446 పురుషులు, 468 మహిళలు మొత్తం 914 మంది ఉన్నారు. రామగిరి పంచాయతీలో ఎనిమిది వార్డులకు గాను 267 పురుషులు, 304 మహిళలు మొత్తం 571 మంది ఓటర్లు ఉన్నారు. టి సిరసపల్లి పంచాయతీలో పదివార్డులకు గాను 1059 పురుషులు, 1113 మొత్తం 2172 మంది ఉన్నారు. తిమ్మరాజుపేట పంచాయతీలో పది వార్డులుగాను 898 పురుషులు, 921 మహిళలు మొత్తం 1819 మంది ఉన్నారు. తోటాడ 12 వార్డులకు గాను 1681 పురుషులు, 1733 మహిళలు మొత్తం త్రీ ఫోర్ వన్ ఫోర్ మంది ఉన్నారు. ఉమ్మలాడ పంచాయతీలు పది వార్డులకు గాను 992 పురుషులు 1054 మహిళలు మొత్తం 2046 మంది ఉన్నారు. వాడ్రాపల్లి 8 వార్డులు గాను 6 4 8 పురుషులు, 678 మహిళలు మొత్తం 13 26 మంది ఉన్నారు. వెంకటాపురం పంచాయతీలోని ఎనిమిది వార్డులు గాను 449 పురుషులు, 446 మహిళలు మొత్తం 895 మంది ఉన్నారు. ఒంపులు పంచాయితీలు 10 వార్డులుగాను 773 మంది పురుషులు 848 మహిళలు మొత్తం 1621 ఓటర్లు ఉన్నారు.

# మహిళా బిల్లును వైసిపి ఆహ్వానిస్తుంది..మహిళలకు ఏపీలో రక్షణ లేదు : మాజీ డిప్యూటీ సీఎం పుష్పశ్రీ వాణి



**కంచరపాలెం , ఏప్రిల్ 17 (మనసు లో మాట) :** కేంద్రంలోని పార్లమెంటులో ప్రవేశపెట్టిన మహిళా బిల్లును వైసీపి ఆహ్వానిస్తుందని మాజీ ఉప ముఖ్యమంత్రి పాముల పుష్పశ్రీ వాణి తెలిపారు. ఈ మేర కు శుక్రవారం మధ్యాహ్నం మద్దెల పాలెం లోని వైసిపి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ తొలి దశ నుంచి మహిళా బిల్లు అమలు చేయాలని మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రస్తావిం చారని గుర్తు చేశారు. బిల్లుతో సంబంధం లేకుండా పదవుల కేటాయింపు లో జగన్ మోహన్ రెడ్డి మహిళకు ప్రాధాన్యత ఇచ్చారన్నారు. వైసీపీ హయాంలో సంక్షేమ పథకాల ద్వారా రూ.2 లక్షల 89 వేల కోట్లు అభివృద్ధి పథకాలు మహిళలకు అందాయని తెలిపారు. కూటమి ప్రభుత్వం లో మద్యం, డ్రగ్స్ వంటి వాటికి డోర్ తెరిచినట్టు పరిపాలన సాగుతుందని విమర్శిం చారు. మద్యం బెల్ట్ షాపుల ద్వారా డోర్ డెలివరీ జరుగుతుండడంతో, ఎనీ టైమ్ వైన్ అన్నట్టు ఏపీ మద్యాంధ్ర ప్రదేశ్ గా మారిందని విమర్శించారు. మహి ళలకు ఏపీలో రక్షణ లేకుండా పోయిందని, డ్రగ్స్, మద్యం మత్తులో కూటమి పాలనలో మహిళలపై దాడులు, హత్యలు జరుగుతు న్నాయన్నారు. ఏం చేసినా శిక్షలు పడవన్న తీరున ఏపీలో మహిళలపై దాడులు పెరిగిపోయాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయాలు వీడి కూటమి నేతలు మహిళల భద్రతకు కృషి చేయాలని సూచిస్తూ, మహిళా బిల్లుకు అన్ని పార్టీలు మద్దతుగా నిలవాలని కోరారు.

# అభివృద్ధి కొరకు సండ్రయ్య చెరువు పరిశీలన



**పాయకరావుపేట , ఏప్రిల్ 17 (మనసులో మాట) :** రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత ఆదేశాల మేరకు పాయకరావుపేట పంచాయతీ వెనక గల సంద్రయ్య చెరువును అభివృద్ధి చేయుటకు,ప్రణాళిక కోసం శుక్రవారం టిడిపి మండల అధ్యక్షుడు చింతలపు పద్దు,టిడిపి పట్టణ అధ్యక్షుడు యాళ్ళ వరహాల బాబు పరిశీలిం చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ పల్లా విలియం కేరి,మజ్జూరి నారాయణరావు,టిడిపి యూత్ అధ్యక్షుడు గొల్లపల్లి నాగు,పెదిరెడ్డి పండు,పంచాయతీ కార్యదర్శి శివరామ్ తదితరులు పాల్గొన్నారు.

# మే 9న జాతీయ లోక్ అదాలత్

**- విశాఖ ఉమ్మడి జిల్లాల అన్ని న్యాయస్థానాలలో లోక్ అదాలత్**
**- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, ఆర్.సన్యాసినాయుడు ప్రకటన**

**విశాఖ సిటీ , ఏప్రిల్ 17 (మనసులో మాట) :** విశాఖపట్నం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మే 5న జిల్లాలోని అన్ని న్యాయ స్థానములలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించబడునని సీనియర్ డివిజన్ న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఆర్.సన్యాసినాయుడు ఒక ప్రకటనలో తెలిపారు.

రాజీ మార్గమే - రాజమార్గం అనే మార్గదర్శకత్వంతో ఈ లోక్ అదాలత్ లో జిల్లాలోని న్యాయ స్థానాలలో ఉన్న పెండింగ్ కేసులు, సివిల్, చెక్ బౌన్స్, బ్యాంకింగ్, మోటార్ ప్రమాదాల నష్టపరిహారాల కేసులు, సెక్షన్ 138 నెగోషియబుల్ ఇన్స్ట్రుమెంట్స్ చట్టం కేసులు, బ్యాంకు, మనీ రికవరీ కేసులు,ల్యాండ్ అక్విజిషన్ కేసులు, కార్మిక, విడాకులు కేసులు కాకుండా కుటుంబ తగాదాలు, పారిశ్రామిక వివాదాలు, రాజీ పడదగ్గ క్రిమినల్ కేసులు పరిష్కరించు కోవచ్చునన్నారు. కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వివరములకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, న్యాయ సేవా సదన్, విశాఖ జిల్లా కోర్టు ప్రాంగణం, మహారాణి పేట,విశాఖపట్నం..2 చిరునామాకు గాని 0891-2560414, 2575046 ఫోన్ నెంబర్లు గాని, vskpdlsa@yahoo.com, dlsa.vsp@gmail.com టోల్ ఫ్రీ నెంబర్ - 15100 మరియు భీమిలి, గాజువాక, అనకాపల్లి, నర్సీపట్నం, ఎలమంచిలి, చోడవరం, మాడుగుల, అరకు, చింతపల్లి, పాడేరు మండల న్యాయ సేవా సంఘాలు సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు.

# చిన్నారుల సమగ్ర అభివృద్ధికి..పోషణ పక్వాడ్





**మునగపాక , ఏప్రిల్ 17 (మనసులో మాట) :** అనకాపల్లి జిల్లా, ఎలమంచిలి నియోజవర్గం మునగపాక మండలం మునగపాక లో ఐసిడిఎస్ సిడిపిఓ ఆదేశాల మేరకు, ఐసిడిఎస్ సూపర్వైజర్ పర్యవేక్షణలో పోషణ పక్వాడ్ కార్యక్రమం ఈ నెల 9 నుంచి 23 వరకు అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో ఘనంగా నిర్వహిస్తున్నారు. చిన్నారులకు రెండు సంవత్సరాల వయసు వచ్చేసరికి మెదడు 80 శాతం అభివృద్ధి చెందుతుందని ఐసిడిఎస్ సూపర్వైజర్ అన్నపూర్ణ తెలిపారు. పిల్లలకు నాన్నమ్మ అమ్మమ్మ తాతయ్యలు మంచి మంచి కథలు చెప్పి పిల్లలకు ప్రేరణ కల్పించేందుకు ఎంతో దోహదపడు తుందని, తల్లిదండ్రులు పిల్లలకు ఐస్ క్రీములు చక్కెర వంటి పదార్థాలకు దూరంగా ఉంచాలని ఆమె సూచించారు. స్క్రీన్ టీవీ తో పాటు మొబైల్ వాటినీ పిల్లలను దూరంగా ఉంచాలని, తరచు తల్లిదండ్రులు చిన్న పిల్లలకు సెల్ ఫోన్ ఇచ్చి పాడు చేస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. చిన్నపిల్లలకు ఇంటిలోనూ బయట ప్రదేశాల్లో ఆటలకు అధిక ప్రాధాన్యత నివ్వాలని, దీనివలన శారీరిక దారుఢ్యం మానసిక వికాసం కలుగుతుందని అన్నారు పిల్లలకు మంచి పోషకాహాలు అందించాలని దీని వలన మెదడు మానసిక వికాసం వైపు మల్లుతోందని, రోగ నిరోధక శక్తి కూడా పెరిగి మెదడు అభివృద్ధికి సహాయం పడుతుందని అన్నారు. గర్భిణీలకు, బాలింతలకు, చిన్నపిల్లల కు పోషక విలువ కలిగిన పోషణ పక్వాడ్ అందించాలన్నారు. చిన్నారుల ను అంగనవాడి కేంద్రాల ద్వారా ఉన్నత విద్యావం తులుగా తీర్చే బాధ్యత ఎక్కడ నుండే ప్రారంభమవుతుందని ఆమె గుర్తు చేశారు. అంగన్వాడి కేంద్రం టీచర్ పెంటకోట హేమలత ఆధ్వర్యంలో విద్యార్థులు తల్లిదండ్రుల కు పూర్తిస్థాయి లో అవగాహన కల్పించారు.

# రసాయనకి ఎరువులు వాడకం తగ్గించాలని రైతులకు అవగాహన సదస్సు

**- వ్యవసాయ సహాయ సంచాలకులు సిహెచ్ సుబ్రమణ్యం**



**మునగపాక , ఏప్రిల్ 17 (మనసులో మాట) :** అనకాపల్లిడివిజన్, మునగపాక మండలం, చూచుకొండ గ్రామంలో వ్యవసాయ శాఖ , వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ ఆత్మ వారి సహకారంతో రసాయనిక ఎరువులు వాడకం తగ్గించాలని, రైతులకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వ్యవసాయ సహాయ సంచాలకులు సిహెచ్ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ వ్యవసాయ శాఖ ఆత్మ వారి సౌజన్యంతో రసాయనక ఎరువులు వాడకం తగ్గించాలని ఉద్దేశంతో చూచుకొండ గ్రామంలో శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు, రైతులందరూ రసాయనిక ఎరువులు అయినటు వంటి యూరియా, డిఏపి, పొటాషియం సూపర్, వంటి రసాయనక ఎరువులు వాడకం తగ్గించాలని రైతు సోదరులకు సూచించారు. ఈ రసాయన ఎరువులకు బదులు జీవన ఎరువులు, సేంద్రియ ఎరువులు, పచ్చిరొట్ట ఎరువులు, ప్రకృతి వ్యవసాయం వంటి పద్ధతులు పాటించి వ్యవసాయం చేయాలని రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి జోష్ణ కుమారి మాట్లాడుతూవ్యవసాయ శాఖ ద్వారా అందుతున్న పథకాలు, రాయితీలు గురించి రైతులకు వివరించారు. రైతులందరూ తప్పనిసరిగా రైతు గుర్తింపు కార్డులు, ప్రత్తి రైతు సేవ కేంద్రంలో చేస్తున్నారు కావున రైతులందరూ ఈ అవకాశం వినియోగించుకోవాలని తెలిపారు. జిల్లా వనరుల కేంద్రం తులసీమని మాట్లాడుతూరసానికి ఎరువులు వాడకం తగ్గించి సేంద్రియ ఎరువులు వాడాలని దీనివలన మనుషులు ఆరోగ్యంగా ఉంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వనరుల కేంద్రం మాధురి, తులసీమని,ఆత్మ ఏటీఎం రామకృష్ణ, గ్రామ వ్యవసాయ సహాయకురాలు నవ్య, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు రైతు సోదరులు పాల్గొన్నారు.

# హైడ్రో పవర్ ప్రాజెక్ట్ సర్వేకు గ్రామస్తుల అడ్డుకట్ట



**హుకుంపేట , ఏప్రిల్ 17 (మనసులో మాట) :** మండలంలోని బూర్జ పంచాయతీ మజ్జివలస గ్రామంలో హైడ్రో పవర్ ప్రాజెక్ట్కు సంబంధించి రీ సర్వే పేరుతో వచ్చిన అధికారులను గ్రామస్తులు అడ్డుకున్నారు. శుక్రవారం గ్రామానికి చేరుకున్న అధికారుల వాహనాలను నిలిపివేసి, హైడ్రో పవర్ ప్రాజెక్ట్ వ్యతిరేక పోరాట కమిటీ ఆధ్వర్యంలో గ్రామస్తులు రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ప్రాజెక్ట్ పనులు తమ గ్రామానికి వస్తే ఊరుకో బోమని, అధికారులు వెంటనే వెనుదిరగాలని వారు హెచ్చరిం చారు. జిల్లా కలెక్టర్, ఐటీడీఏ పీవో, జిల్లా ఎస్పీ గ్రామానికి వచ్చి స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. గతంలో గ్రామసభ అనుమతి లేకుండా పనులు చేపట్టమని హామీ ఇచ్చినప్పటికీ, ఇప్పుడు తెలియకుండా సర్వే పేరుతో రావడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రాజెక్ట్పై ఇప్పటివరకు ఎలాంటి స్పష్టత ఇవ్వలేదని, గ్రామ ప్రజల జీవితాలతో చెలగాటం ఆడవద్దని కమిటీ సభ్యులు పేర్కొన్నారు. సమస్యపై ప్రభుత్వం తక్షణం స్పష్టత ఇవ్వకపోతే పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. గతంలో డ్రోన్ తనిఖీలు, పోలీసు ఒత్తిడితో గ్రామస్తులు తీవ్ర ఆందోళనకు గురయ్యారని వారు గుర్తుచేశారు

# ఉపాధి పనులను పరిరక్షించిన ఎంపీడీవో కే అప్పారావు



**వి మాడుగుల, ఏప్రిల్ 17 (మనసులో మాట) :** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులు షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, మహిళలు ప్రధాన కుటుంబాలు ఇతర అట్టడుగు వర్గాలతో సహా గ్రామీణ ప్రాంతాల్లోని ముమ్మరంగా సాగుతున్నాయి. శుక్రవారం మండల అభివృద్ధి అధికారి కే అప్పారావు మాడుగుల మండలంలోని జి అగ్రహారం గ్రామంలో జరుగుతున్న ఈ ఉపాధి పనులను పర్యవేక్షించారు.

# రాంబిల్లికి మరో భారీ పరిశ్రమ వరం

**- రూ.8,175 కోట్లతో లిథియం అయాన్ బ్యాటరీ యూనిట్**



**రాంబిల్లి , ఏప్రిల్ 17 (మనసులో మాట) :** అనకాపల్లి జిల్లా రాంబిల్లి మండలం పరిశ్రమల రంగంలో మరో కీలక అడుగు పడింది. ప్రముఖ సంస్థ ( వారీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్స్ ) ఆధ్వర్యం లో భారీ లిథియం అయాన్ బ్యాటరీ తయారీ పరిశ్రమను ఏర్పాటు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. సుమారు రూ. 8,175 కోట్ల భారీ పెట్టుబడితో ఈ ప్రాజెక్టును చేపట్టనున్నారు. ఈ పరిశ్రమ స్థాపన కోసం 300 ఎకరాల విస్తీర్ణంలో భూమిని కూటమి ప్రభుత్వం కేటాయించింది. నిర్మాణ పనులు దశలవారీగా చేపట్టి 2027 జులై నాటికి పూర్తిచేసేలా ప్రణాళిక రూపొందించారు. పరిశ్రమ ప్రారంభం కానున్న నేపథ్యంలో ప్రాంతీయంగా పారిశ్రామిక అభివృద్ధికి కొత్త ఊపిరి లభించనుంది. ఈ సందర్భంగా ఎలమంచిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మరియు రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు మాట్లాడుతూ, పరిశ్రమ ఏర్పాటుతో స్థానిక యువతకు పెద్దఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. ఈ యూనిట్ ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు 3 వేలమందికి ఉద్యోగాలు కల్పించనున్నట్లు వెల్లడించారు.లిథియం అయాన్ బ్యాటరీల తయారీ రంగం భవిష్యత్ అవసరాలకు కీలకమైనదిగా భావిస్తున్న నేపథ్యంలో, ఈ పరిశ్రమ స్థాపనతో రాంబిల్లి ప్రాంతం విద్యుత్ నిల్వ సాంకేతికతలో ప్రముఖ కేంద్రంగా అవతరించనుంది. విద్యుత్ వాహనాలు, పునర్వినియోగ శక్తి రంగాలకు అవసరమైన బ్యాటరీల తయారీలో ఈ యూనిట్ ముఖ్య పాత్ర పోషించనుంది. ఈ ప్రాజెక్టు ద్వారా స్థానిక ఆర్థిక వ్యవస్థకు ఊతమిచ్చే అవకాశముండగా, చిన్న చిన్న అనుబంధ పరిశ్రమలు, సేవా రంగాలు కూడా అభివృద్ధి చెందనున్నాయని అధికారులు భావిస్తున్నారు. పరిశ్రమ రాకతో రాంబిల్లి మండలం పారిశ్రామిక పటంలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకోనున్నదని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి"

# అగ్ని ప్రమాదాలు పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి

**అగ్నిమాపక శాఖ అధికారి రాంబాబు**



**యలమంచిలి టౌన్ , ఏప్రిల్ 17 (మనసులో మాట) :** అగ్ని ప్రమాదాలు పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని యలమంచిలి అగ్నిమాపక శాఖ అధికారి రాంబాబు సూచించారు. జాతీయ అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా నాల్గువా రోజు అనగా శుక్రవారం యలమంచిలిలో సెంటిమెరీ స్కూల్ లో విద్యార్థులకు, ఉపాధ్యాయులకి, ఆదర్శ స్కూల్, జూనియర్ కాలేజ్ అడ్డురోడ్ లో వివిధ రకాల అగ్ని ప్రమాదాలపై అవగాహనా కలిపిస్తూ మోక్ డ్రిల్ నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

# 19న మాతృభాషాభివృద్ధికి సమాలోకన చర్చా కార్యక్రమం

**విశాఖ పౌర గ్రంథాలయం వేదిక..తెలుగు దండు అధ్యక్షులు పరవస్తు సూరి వివరాలు వెల్లడి**



**విశాఖ సిటీ , ఏప్రిల్ 17 (మనసులో మాట) :** మాతృభాష మన హక్కు నినాదంతో తెలుగు భాషాభివృద్ధికి నడుం కట్టిన తెలుగుదండు సారథ్యంలో మాతృభాషా మహోద్యమానికి మరో శ్రీకారం చుడుతూ "మాతృభాషాభివృద్ధికి మార్గమేమి..?" సమాలోకన చర్చా కార్యక్రమం ఈనెల 19 ఆదివారం ఉదయం విశాఖ నగరం ద్వారకానగర్‌లో పౌరగ్రంథాలయం వేదిక గా నిర్వహిస్తున్నట్లు తెలుగుదండు, పరవస్తు పద్యపీఠం అధ్యక్షులు పరవస్తు ఫణిశయన సూరి తెలియజేశారు. గురువారం ఉదయం తెలుగు దండు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఫణిశయన సూరి కార్యక్రమ వివరాలు వెల్లడిస్తూ ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భారతీయ జనతాపార్టీ ఏపీ రాష్ట్ర అధ్యక్షులు పి.వి.ఎన్. మాధవ్ హాజరవుతున్నారని పేర్కొన్నారు.సభాధ్యక్షులుగా విశ్వ హిందీ పరిషత్ అధ్యక్షులు "పద్మభూషణ్" ఆచార్య యార్లగడ్డ లక్ష్మీప్రసాద్,ఆత్మీయ అతిథిగా విశ్వవిఖ్యాత గజల్ గాయకులు, ఆంధ్ర సారస్వత పరిషత్ అధ్యక్షులు "పద్మశ్రీ" డా. గజల్ శ్రీనివాస్ హాజరవుతున్నారని తెలిపారు. ప్రియ అతిథిగా ప్రముఖ వైద్యులు, భాషోద్యమకారులు డాక్టర్ గుంటుపల్లి శ్రీనివాస్ పాల్గొంటారని తెలిపారు. సభా కార్యక్రమం కచ్చితంగా 19వ తేదీ ఉదయం 10 గంటలకు ప్రారంభమవుతుందన్నారు. సభకు విచ్చేసిన తెలుగు భాషాభిమానులు సమయపాలనకు సహకరించగల రని, సభ వేదికపై ఐదు నిమిషాలకు మించకుండ సూచనలు, సలహాలు అందించగలరని కోరారు. రాజకీయంగా, వ్యక్తిగతంగా ఎవరినీ దూషణ చేయకూడదన్నారు. తెలుగు భాషాభివృద్ధికి చర్చ, విమర్శలు, పోరాటం చేద్దామన్నారు. కార్యక్రమ అనంతరం సభకు హాజరైన తెలుగు భాషాభిమానులందరికీ "తెలుగుతల్లి విందు" భోజన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.తెలుగుభాష రక్షణ కోసం.. కూటమి ప్రభుత్వంతో అమీతుమీ తేల్చుకొనేందుకు "తెలుగుదండు"ప్రజా ఉద్యమానికి మరోసారి సమాయత్తమౌతోందని పరవస్తు సూరి తెలిపారు.కూటమి ప్రభుత్వం మరోసారి మాటతప్పిందని, తెలుగుభాష రక్షణ గురించి, తెలుగుజాతి వైభవాన్ని గురించి అద్భుతంగా ప్రవచనాలు వల్లిస్తుందే తప్ప, ఆచరణ మాత్రం "వట్టిస్తరాకు మంచినీళ్లు" సామెతలా తయారయిందని విమర్శించారు. "మాతృభాషాభివృద్ధికి మార్గమేమి?" అంటూ చర్చా కార్యక్రమ వేదిక పై పలువురు కవులు, కళాకారులు, సాహితీవేత్తలు, భాషాభిమానులు,భాషోద్యమకారులు పెద్ద సంఖ్యలో పాల్గొని వారి సూచనలు, సలహాలు అందిస్తారని తెలియజేశారు. సభకు హాజరైన ప్రముఖులతో కలసి భవిష్యత్ కార్యాచరణ వేదికపైనే నిర్ణయం చేసి మాతృభాష మనుగడ కోసం మరోసారి ప్రజా ఉద్యమాన్ని మహోధృతంగా నడిపిస్తామని ప్రతిజ్ఞ చేశారు.తెలుగుభాష రక్షణ కోసం చేపట్టిన ఈ చర్చా కార్యక్రమంలో మాతృభాషాభిమానులందరూ అధికసంఖ్యలో పాల్గొని అమూల్యమైన సలహాలు, సూచనలు అందజేయాలని విజ్ఞప్తి చేశారు. విలేకరుల సమావేశంలో ప్రముఖ సాహితీవేత్త చిన సూర్యనారాయణ, ప్రజాకవి మజ్జి దేవిశ్రీ, పద్యకవి నాగుల శ్రీనివాస్, భాషాభిమానులు శ్రీధర్, రవిమోహన్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థి ఆత్మహత్య

**కంచరపాలెం , ఏప్రిల్ 17 (మనసులో మాట) :** తాను ఆశించిన దాని కంటే తక్కువ మార్కులు రావడంతో తీవ్ర మనస్తాపానికి గురైన ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న విషయం శుక్రవారం వెలుగులోకి వచ్చింది. ఆనందపురం మండలం, పెద్దిపాలెం గ్రామంలో ఈ విషాదకర ఘటన చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, శ్రీకాకుళం జిల్లా, కంచిలి మండలం బైరిపురం గ్రామానికి చెందిన లోకినిండి తారక్ రావు(18) శ్రీ భవిష్య జూనియర్ కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతున్నాడు. ఇటీవల విడుదలైన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో 441 మార్కులు సాధించాడు. ఆశించిన దానికంటే తక్కువ మార్కులు రావడంతో తీవ్ర మనస్తా పానికి గురైన నేపథ్యంలో గురువారం ఉదయం సుమారు 5:20 గంటల సమయంలో కళాశాల క్లాస్‌రూమ్‌లో ఎవరూ లేని సమ యంలో ఫ్యాన్‌కు టవల్‌తో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటనతో కళాశాల విద్యార్థులు, తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. మృతుని తండ్రి భగీరథి (45) ఫిర్యాదు మేరకు ఆనందపురం సిఐ సి.హెచ్. వాసు నాయుడు కేసు నమోదు చేశారు. కేసు తదుపరి దర్యాప్తును హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్‌కు అప్పగించినట్లు పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని భీమిలి ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీలో పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం



అంత్యక్రియల నిమిత్తం కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఈ సందర్భంగా సీఐ వాసు నాయుడు మాట్లాడుతూ పరీక్షా ఫలితాల కారణంగా విద్యార్థులు నిరాశ చెందకూ డదని, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పిల్లలకు ధైర్యం చెప్పాలని సూచించారు. విద్యార్థుల ప్రాణాల కంటే మార్కులు ముఖ్య మే మికాదని, ఎలాంటి సమస్య వచ్చిన తల్లి దండ్రులు, గురువులతో మాట్లాడాలని సూచించారు.

# నేడు అనకాపల్లిలో ఏపీటీఎఫ్ ధర్నా

**బుచ్చియ్యపేట , ఏప్రిల్ 17 (మనసులో మాట) :** ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు అనేక ఏళ్లుగా పెండింగ్లో ఉన్న ఆర్థిక ఆర్థికేతర సమస్యల పరిష్కారం కొరకు శనివారం ఉదయం 10 గంటలకు జిల్లా కేంద్రమైన అనకాపల్లి నాలుగు రోడ్ల జంక్షన్లో ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమాన్ని చేపట్టామని ఏపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తమరాన త్రినాథ మరియు ఎంపీటీఎం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ దుర్గాప్రసాద్ లు ఒక ప్రకటనలో శుక్రవారం తెలిపారు.

పెద్ద ఎత్తున ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ కార్యకర్తలు ఈ ధర్నాలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఏపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తమరాన త్రినాథ మరియు ఎంపీటీఎం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ దుర్గాప్రసాద్ లు ఆ ప్రకటనలో కోరారు.

# అగ్ని ప్రమాదాలపై అవగాహన కలిగి ఉండాలి

**పలాస , ఏప్రిల్ 17 (మనసులో మాట) :** అగ్ని ప్రమాదాలపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని కాశీబుగ్గ అగ్నిమాపక అధికారి సోమేశ్వరరావు అన్నారు. అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా నాలుగవ రోజు శుక్రవారం పలాస మండలం రామకృష్ణాపురం వద్ద గల శ్రీ సత్య సాయి స్కూలు విద్యార్థులకు మరియు ఉపాధ్యాయులకు వివిధ రకాలైన అగ్ని ప్రమాదాలు వాటి నివారణ పద్ధతులను డెమో ద్వారా వివరించారు. అలాగే ఎత్తైన భవనాలలో అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు భవనంలో నివసించే వారిని ఎటువంటి ప్రమాదాలకు గురికాకుండా తాళ్ల సహాయంతో ఏ విధంగా వారిని క్రిందకు తీసుకురావాలో కళ్ళకు కట్టినట్లు వివరించారు. అనంతరం అగ్నిమాపక సిబ్బంది కరపత్రాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది నీలాచలం, శ్రీనివాసరావు, రవికుమార్,



ప్రేమ్ కుమార్, ఐ వి కె రాజు, ఎన్ కిషోర్, రాము, వల్లభరావులు పాల్గొన్నారు.

# అంకితభావంతో పనిచేయాలి

**ఒకటి తరువాయి** ముగ్గురు సీనియర్ అధికారులను ఇన్‌ఛార్జ్‌లుగా నియమించినట్లు తెలిపారు. వీరు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంటూ సమన్వయంతో పని చేసి, తక్షణ నిర్ణయాలు తీసుకుంటూ పరిస్థితులను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని క్యూలైన్‌ల నిర్వహణ అత్యంత కీలకమని పేర్కొన్నారు. కొండ దిగువన ఏర్పాటు చేసిన పార్కింగ్ ప్రాంతాల వద్ద ప్రత్యేక అధికారులను నియమించి భక్తుల రాకపోకలను నిరంతరం పర్యవేక్షించాలని, అవసరమైతే హోల్డింగ్ ఏరియాలను వినియోగించాలని సూచించారు. ఆర్టీసీ బస్సుల రాకపోకలకు ఎటువంటి అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని, ఎక్కడైనా సమస్యలు తలెత్తితే వెంటనే ఉన్నతాధికారులకు తెలియజేసి పరిష్కరించాలని ఆదేశించారు. జీవీఎంసీ ఆధ్వర్యంలో పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా వంటి ప్రాథమిక సౌకర్యాలను పకడ్బందీగా కల్పించాలని ఆదేశించారు. డ్యూటీలో ఉన్న అధికారులు తమకు కేటాయించిన ప్రాంతాల్లో అందుబాటులో ఉండాలని, కమ్యూనికేషన్ లోపాలు తలెత్తిన పక్షంలో ప్రత్యక్షంగా సమన్వయం చేసుకునే విధంగా సిద్ధంగా ఉండాలన్నారు. ఎన్నికల సమయంలో సెక్టార్ అధికారులుగా పనిచేసిన అనుభవాన్ని ఈ ఉత్సవాల్లో వినియోగించాలన్నారు. చందనోత్సవం రోజున సుమారు 2 లక్షల మంది భక్తులు విచ్చేసే అవకాశమున్నందున, ప్రతి భక్తుడు ప్రశాంతంగా స్వామివారి దర్శనం పొందేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. రెవెన్యూ, పోలీస్, దేవస్థానం అధికారులు బృంద స్ఫూర్తితో పని చేయాలని సూచించారు. ప్రతి టెక్కెట్టూ క్యూ.ఆర్. కోడ్ ద్వారా స్కాన్ చేయాలని, డూప్లికేట్ లేకుండా చూడాలని చెప్పారు. క్యూలైన్ల నిర్వహణ పక్కాగా ఉండేలా జాగ్రత్త వహించాలన్నారు. టికెట్లను బ్యాంకులు లేదా ఆన్లైన్ ద్వారానే కొనుగోలు చేయాలని, నకిలీవి తెచ్చినా.. కొనుగోలు చేసినా చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని, ప్రజలు ఈ విషయాన్ని గుర్తించి జాగ్రత్తగా ఉండాలని హితవు పలికారు.

### ఒక పాస్ పై.. ఒక వాహనమే అనుమతి --సీపీ

ఒక పాస్ పై ఒక వాహనాన్నే అనుమతించేలా నిబంధనలు అమలు చేస్తామని, దీనికి అందరూ సహకరించాలని పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ పేర్కొన్నారు. వి.ఐ.పి.ల జాబితాను ముందుగానే సిద్ధం చేసి వారికి నిబంధనలను స్పష్టంగా తెలియజేయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. దర్శనానికి ఒక్క వి.ఐ.పి.తో పాటు గరిష్టంగా ఆరుగురు సభ్యులకు మాత్రమే అనుమతి ఉంటుందని, దీనికి మించి అనుమతించబోమని స్పష్టం చేశారు. పాస్ ఉన్న వాహనానికి మించి ఎవరైనా వస్తే దేవదాయ శాఖ ప్రత్యేక వాహనాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రయివేటు వాహనాలను ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించబోమని స్పష్టం చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకుని, స్పష్టమైన కమ్యూనికేషన్ ద్వారా నియంత్రణ చర్యలు అమలు చేయాలన్నారు. నిబంధనల అమలులో పోలీస్ యంత్రాంగం, దేవదాయ శాఖ అధికారులు పూర్తిస్థాయిలో సమన్వయం వహించాలని సూచించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరి, డీసీపీలు మేరీ ప్రశాంతి, మణికంఠ, డీఆర్వో ఎం. విశ్వేశ్వర నాయుడు, దేవస్థానం ఈవో జె. వెంకటరావు, ఆర్డీవోలు సంగీత్ మాధుర్, శేషశైలజ, ఇతర విభాగాల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## జలపాతాల వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు

- జాగ్రత్తలు పాటించాలని విజ్ఞప్తి

- జలపాతాలు వద్ద బోర్డు ఏర్పాటు చేస్తున్న కొట్నాపల్లి ఎంపీటీసీ బాలకృష్ణ తదితరులు



**హుకుంపేట , ఏప్రిల్ 17 (మనసులో మాట) :** మండలం కోట్నుపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని సువ్వపాడు తదితర గ్రామాల్లో జలపాతాల వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసినట్లు కోట్నుపల్లి ఎంపీటీసీ, హుకుంపేట బీజేపీ మండల అధ్యక్షుడు సాంబే బాలకృష్ణ తెలిపారు. శుక్రవారం ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి సెలవుల్లో ప్రమాదాలకు తావు లేకుండా తల్లిదండ్రులు తమ పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. జలపాతాలు, గడ్డల వద్దకు వెళ్లి ఈత కొట్టడం వంటి ప్రమాదకర చర్యలకు దూరంగా ఉండాలని సూచించారు. అవగాహన లేకుండా వెళ్లడం వల్ల అమూల్యమైన ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కోట్నుపల్లి పంచాయతీ మహిళా పోలీస్ నూక రత్నం, పిడిఓ రమాదేవి, పంచాయతీ సర్వేయర్ మోహన్, సువ్వపాడు గ్రామ పెద్దలు, గ్రామస్తులు, యువత పాల్గొన్నారు.

# ఆదివాసి గ్రామాల్లో ఉద్రిక్తతలు రేపడం తగదు

## సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి పి. అప్పల నరస



**పాడేరు రూరల్ , ఏప్రిల్ 17 (మనసులో మాట) :** ప్రశాం తంగా ఉన్న ఆదివాసి గ్రామాల్లో ఉద్రిక్తతలు రేపే చర్యలు ప్రభుత్వానికి తగవని సీపీఐ(ఎం) అల్లూరి సీతా రామ రాజు జిల్లా కార్యదర్శి పి. అప్పల నరస విమ ర్శించారు. పాడేరు పార్టీ కార్యా లయంలో జిల్లా నాయకుడు వి.దాస్‌తో కలిసి నిర్వహించిన విలేకరుల సమా వేశంలో ఆయన మాట్లాడారు. ఆదివాసి హక్కులకు భంగం కలిగించే హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణాన్ని గిరిజనులు మొదటి నుంచే వ్యతిరేకిస్తున్నారని తెలిపారు. గ్రామసభల ఆమో దంతోనే ముందుకు వెళ్తామని కలెక్టర్ ప్రకటించినా, ప్రభుత్వం తన వైఖరిలో మార్పు చేయలేదన్నారు. ప్రజల అభిప్రాయాలను పట్టించుకోకుండా సాటిలైట్ సర్వేలు నిర్వహించడం దుర్మార్గమని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక అధికారులను, ప్రజా ప్రతినిధులను సంప్రదించకుండా కార్పొరేట్ కంపెనీలకు అనుకూలంగా ప్రభుత్వం వ్యవహరిస్తోందని ఆరోపించారు. గిరిజన హక్కులను ఉల్లంఘిస్తూ వేలాది ఎకరాల భూములను ప్రాజెక్ట్ కోసం కేటాయించారని పేర్కొన్నారు. గిరిజన ప్రాంతాల్లో ఉద్రిక్తతలు సృష్టిస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# ఆకట్టుకున్న ఏయూ విద్యార్థుల ఏయూ @ 100 ప్రదర్శన రూపం



**కంచరపాలెం , ఏప్రిల్ 17 (మనసులో మాట) :** ఆంధ్ర విశ్వవిద్యాలయం శతాబ్ధి ఉత్సవాలలో భాగంగా శుక్రవారం జిమ్నాజియం మైదానంలో హ్యూమన్ స్పెలవుట్ కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏయూ ఆచార్యులు, ఉద్యోగులు, విద్యార్థులు ఒక క్రమ పద్ధతిలో నిలుచుని ఏయూఏ100 రూపాన్ని ఇచ్చారు. శతాబ్ధి ఉత్సవాలలో భాగంగా అందరినీ భాగస్వాములను చేస్తూ ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏయూ వీసీ ఆచార్య జి.పి రాజశేఖర్ శతాబ్ధి ఉత్సవాలలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం అవుతూ విజయవంతం చేయడం పట్ల అభినందనలు తెలిపారు. శతాబ్ధి ఉత్సవాలలోని ప్రత్యేక కార్యక్రమంలో ఇది చరిత్రలో నిలచిపోతుందన్నారు. ఈ మేరకు ఏయూ... ఏయూ అంటూ విద్యార్థులు చేసిన నినాదాలతో మైదానం హోరెత్తింది. శతాబ్ధి సంవత్సరంలో అడుగుపెడుతున్న ఏయూకు శుభాకాంక్షలు తెలుపుతూ ఉద్యోగులు, విద్యార్థులు సందడి చేశారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య పి.కింగ్, రిజిస్ట్రార్ ఆచార్య కె.రాంబాబు, కార్యక్రమం సమన్వయకర్త ఆచార్య ఎన్.విజయ్ మోహన్, ఏ.పల్లవి, ఎన్.ఎం. యగంధర్, సి.హెచ్ ఆశా ఇమ్మానియల్ రాజు, ప్రిన్సిపాల్స్, డీన్‌లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




# వాహనాలను నిర్లక్ష్యంగా నిలిపితే వాహనాలను సీజ్ : ఎస్పీ ఎ.ఆర్. దామోదర్

**విజయనగరం , ఏప్రిల్ 17 (మనసులో మాట) :** జాతీయ రహదారిపై లారీ/ట్రక్/బస్సు డ్రైవర్లు తమ వాహనాలను అనుమతి లేని ప్రదేశాల్లో, ముఖ్యంగా ప్రధాన రహదారి మీద దాబాల వద్ద, వంతెనల సమీపంలో, మలుపులు, జంక్షన్‌ల వద్ద నిలిపివేసి ఇతర వాహనదారులకు ఇబ్బంది కలిగిస్తూ ప్రమాదాలకు కారణమవుతున్నారన్నారు. ఈ విధమైన నిర్లక్ష్యపూరిత చర్యల వల్ల ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలిగిస్తూ, వెనుక నుంచి వచ్చే వాహనాలకు ప్రమాదకర పరిస్థితులు ఏర్పడి, అనేక రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్నాయని, కొన్నిసార్లు ఈ ప్రమాదాలు ప్రాణాంతకంగా మారుతున్నాయని జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ మాట్లాడుతూ - ప్రజల భద్రత, రక్షణ దృష్ట్యా మరియు ట్రాఫిక్ సజావుగా సాగేందుకు డ్రైవర్లకు కొన్ని సూచనలు చేసారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రధాన రహదారి పై వాహనాలను నిలిపివేయకూడదు. ఇది చట్ట విరుద్ధం మాత్రమే కాకుండా, ఇతర వాహనదారులకు ప్రమాదకరమైంది. అత్యవసర పరిస్థితుల్లో తప్ప వాహనాలను ఆపవలసి వస్తే, రహదారి పక్కనున్న అనుమతించబడిన లే-బైలు, ట్రక్ పార్కింగ్ స్థలాలు లేదా గుర్తించిన విశ్రాంతి కేంద్రాల వద్ద మాత్రమే ఆపాలి. మలుపులు, వంతెనలు, ఫ్లైఓవర్లు, అండర్‌పాసులు, జంక్షన్లు మరియు కనిపించే దూరం తక్కువగా ఉన్న ప్రదేశాల్లో వాహనాలను ఎట్టి పరిస్థితుల్లోనూ నిలిపివేయరాదు. అత్యవసర పరిస్థితుల్లో వాహనాన్ని నిలిపివేయవలసి వస్తే, తప్పనిసరిగా హజార్డ్ లైట్లు ఆన్ చేసి ఉంచాలి. వాహనాలకు వెనుక భాగంలో రేడియం స్టికర్/టేప్ లను అతికించాలి. డ్రైవర్లు ట్రాఫిక్ నియమాలను ఖచ్చితంగా పాటించి, ఇతర వాహనదారుల భద్రతను దృష్టిలో ఉంచుకొని జాగ్రత్తగా వ్యవహరించాలి. జాతీయ రహదారిపై రోడ్ సేఫ్టీ మొబైల్స్ ద్వారా ప్రత్యేక పర్యవేక్షణ మరియు తనిఖీలు నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించిన జిల్లా ఎస్పీ. నిబంధనలు ఉల్లంఘించిన లారీ డ్రైవర్లు వాహన యజమానులపై మోటారు వాహనాల చట్టం మరియు ఇతర సంబంధిత చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకోబడతాయని, అవసరమైతే వాహనాలు సీజ్ చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. అన్ని ట్రాన్స్‌పోర్ట్ సంస్థలు, లారీ యజమానులు మరియు డ్రైవర్ సంఘాలు తమ సభ్యులకు ఈ సూచనలను తెలియజేసి, రోడ్డు భద్రతపై అవగాహన కల్పించాలని, రోడ్డు ప్రమాదాలను నివారించడం ప్రతి ఒక్కరి సామూహిక బాధ్యత అని ఎస్పీ కోరారు.

# గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతమే లక్ష్యం

**ఒకటి తరువాయి** సమావేశ మందిరంలో శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా క్లస్టర్ల వారీగా కొత్త రైతు ఉత్పత్తిదారుల సంఘాల ఏర్పాటు మరియు ఆధునిక డెలివరీ వ్యవస్థపై కలెక్టర్ పలు సూచనలు చేశారు. ప్రస్తుతం మండల స్థాయికి పరిమితమైన ఫపో లను మరింత విస్తరించాలని ఉన్నతాధికారులు ఆదేశించారు. ఇకపై ప్రతి 10 నుండి 15 గ్రామాలను ఒక క్లస్టర్‌గా పరిగణించి ఒక ఫపో ని ఏర్పాటు చేయాలన్నారు. దీనివల్ల ప్రభుత్వ సబ్సిడీలు, విత్తనాల సేకరణ మరియు ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు రైతులకు మరింత చేరువవుతుందని అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా 'ఆర్బికే' (ఆర్ బి కే ) ద్వారా సేకరించే సేంద్రీయ విత్తనాలను ఫపో ల ద్వారానే సేకరించాలని తెలిపారు.

### గ్రామీణ ప్రాంతాల్లో 'స్మార్ట్ డెలివరీ' వ్యవస్థ

పట్టణాల్లో ఉన్న జొమాటో, బ్లింకిట్ తరహాలోనే గ్రామీణ ప్రాంతాల్లో మన్యం బ్లింకిట్" లేదా "ఇన్‌స్టంట్ సర్వీస్" పేరుతో సరికొత్త డెలివరీ వ్యవస్థను ప్రయోగాత్మకంగా ప్రారంభించేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. తోటల నుండి సేకరించిన తాజా కూరగాయలు, నిత్యావసరాలను 10-15 కిలోమీటర్ల పరిధిలో అరగంటలోనే వినియోగదారులకు అందజేసేలా ప్రణాళికలు రూపొందించాలన్నారు. ఏ గ్రామంలో ఏ పంటలు అందుబాటులో ఉన్నాయో ప్రజలకు యాప్ ద్వారా సమాచారం అందిస్తారని, ప్రతి మండలంలో ఎం.ఎస్.పి కేంద్రాలను ఏర్పాటు చేసి, స్థానిక యువతను డెలివరీ బాయ్స్‌గా, కంప్యూటర్ ఆపరేటర్లుగా నియమించడం ద్వారా ఉపాధి కల్పిశీచవచ్చన్నారు. క్షేత్రస్థాయిలో జరుగుతున్న మంచి పనులను కలెక్టర్ లేదా పై అధికారులకు వివరించాలన్నారు. గ్రామ స్థాయి డేటా సేకరణలో ఫోన్ నంబర్లు తప్పుగా ఉంటే సంబంధిత ఏపీఎం లదే బాధ్యతని, నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గరుగుబిల్లి మరియు వీరఘట్టం వంటి మండలాల్లో పైలట్ ప్రాజెక్టుల ద్వారా ఈ విధానాన్ని త్వరలోనే అమల్లోకి తీసుకురావాలన్నారు. రైతుల పండించిన పంటను అదే ప్రాంతంలో విక్రయించేలా "స్వయం సమృద్ధి" నమూనాను అభివృద్ధి చేయడమే ఈ ప్రాజెక్ట్ ప్రధాన ఉద్దేశ్యమని, దీనివల్ల రైతులకు గిట్టుబాటు ధర లభించడమే కాకుండా, వినియోగదారులకు నాణ్యమైన ఉత్పత్తులు తక్కువ ధరకే లభిస్తాయన్నారు. పంటల ఆధారంగా రైతులతో మాట్లాడి ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. ఇందుకు శాఖాపరంగా అందించే సహకారాన్ని రైతులకు వివరించాలన్నారు. ఈ సమావేశంలో సబ్ కలెక్టర్ ఆర్.వైశాలి, ఐటీడిఏ ఏపీఓ పి. మురళీధర్, వ్యవసాయ అనుబంధ రంగాల అధికారులు, డీఆర్డిఏ అధికారులు, ఎఫ్పీఓలు, ఏపీఎంలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలి



కోటవురట్ల , ఏప్రిల్ 17 (మనసులో మాట) : గ్రామాల పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని కోటవురట్ల ఎంపీడీవో చంద్రశేఖర్ గ్రామ పంచా యతీ కార్య దర్శులను ఆదేశించారు. శుక్రవారం చౌడువాడ గ్రామంలో పారిశుధ్యం పరిశుభ్రత కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. పంచాయతీ కార్మికులతో మురికి కాలువలను క్లీన్ చేయించారు. తరచు మురికి కాలువలను శుభ్రం చేయాలన్నారు. గ్రామాల్లో చెత్తకుప్పలు లేకుండా చూడాలన్నారు. ప్రతి ఇంటికి తిరిగి చెత్తను సేకరించి సంపద కేంద్రాలకు తరలించాలన్నారు. చెత్తతో సేంద్రియ ఎరువును తయారుచేసి విక్రయిస్తే పంచాయతీలకు ఆదాయం వస్తుందన్నారు. చెత్తను కాలిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## గంజాయి రవాణా

## కేసులో 10 ఏళ్ల జైలు శిక్ష: సీఐ సన్యాసినాయుడు

హుకుంపేట , ఏప్రిల్ 17 (మనసులో మాట) : మండలంలోని హుకుంపేట పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన సి ఆర్ . నెంబర్ .47/2015 కేసులో 9వ అదనపు జిల్లా ఒ సెషన్స్ న్యాయమూర్తి తీర్పు వెలువరించినట్లు పత్రిక ప్రకటన ద్వారా సీఐ సన్యాసినాయుడు శుక్రవారం తెలిపారు. ఎన్డిపి ఎస్ చట్టం సెక్షన్ 20(బి )(ఆఅ)(సి ) ప్రకారం ఏ 1 నిందితుడు మెరుగుమల్ల విజయసాయిని దోషిగా నిర్ధారించి 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ. 1, 00,000 జరిమానా విధించినట్లు చెప్పారు. జరిమానా చెల్లించని పక్షంలో అదనంగా 2 సంవత్సరాల జైలు శిక్ష విధించబడుతుందని వెల్లడించారు. సీఐ సన్యాసినాయుడు మాట్లాడుతూ, 2015 సెప్టెంబర్ 15న ఉదయం బుర్మంగూడ జంక్షన్ వద్ద పోలీసులు తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో ఐషర్ వాన్‌లో 462 కిలోల గంజాయి అక్రమంగా తరలిస్తున్న ఏ 1 విజయసాయి, ఏ 2 సీరం ఫణి కుమార్‌లను పట్టుకున్నామని తెలిపారు. అనంతరం వారిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపినట్లు చెప్పారు. దర్యాప్తు సమయంలో మొబైల్ కాల్ డేటా విశ్లేషణలో ఏ 3, ఏ 4ల పాత్ర వెలుగులోకి వచ్చిందని, వారు ముందస్తు బెయిల్‌పై ఉన్నారని తెలిపారు. ఏ 2పై నాన్-బెయిలబుల్ వారెంట్ (ఎన్ బి డబ్ల్యు )పెండింగ్‌లో ఉందని సీఐ సన్యాసినాయుడు పేర్కొన్నారు.

## నూతన పిఓను మర్యాద పూర్వకంగా కలిసిన డాక్టర్స్ అసోసియేషన్



దుంబ్రిగుడ , ఏప్రిల్ 17 (మనసులో మాట) : పాడేరు ఐటిడిఏ నూతన పిఓ పదవి బాధ్యతలు తీసుకున్న ప్రాజెక్ట్ అధికారిని అల్లూరి జిల్లా పిహెచ్సి డాక్టర్స్ అసోసియేషన్ యూనియన్ నాయకులు శుక్రవారం పాడేరులో మర్యాదపూర్వం కలిసి పుష్పగుచ్చాలను అందజేశారు. ఈ సందర్భంగా పిహెచ్సీలలో నెలకొన్న పలు సమస్యలపై ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ప్రధానంగా అంబులెన్స్ కొరత, వాటి మరమ్మత్తు వాచ్ మెన్ ల నియామకం, కాంటిజెంట్ వర్కర్ల నియామకం ఆర్ ఒ ప్లాంట్లకు సంబంధించిన ఏజెన్సీ క్రమం తప్పకుండా సర్వీసింగ్ చేసే చర్యలు తీసుకోవాలని, ఆరోగ్య కేంద్రాలలో సిబ్బంది సంఖ్యను పెంచాలని వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్స్ అసోసియేషన్ నాయకులు పి రాంబాబు, వైద్య అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగుల గ్రీవెన్స్ కు 10 వినతులు : కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర రెడ్డి

పార్వతీపురం , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 17 : జిల్లాలోని ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను సానుభూతితో పరిశీలించి,చట్టబద్ధంగా పరిష్కరించేందుకు తక్షణ చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర రెడ్డి ఉద్యోగులకు భరోసా ఇచ్చారు. కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ప్రభుత్వ ఉద్యోగుల గ్రీవెన్స్ కార్యక్రమం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉద్యోగుల నుంచి వివిధ సమస్యలపై 10 వినతులను కలెక్టర్ స్వీకరించారు.



**వినతుల వివరాలు:**

పశుసంవర్ధక శాఖ: లైవ్ స్టాక్ అసిస్టెంట్ ఎన్.జగదీష్ తన అనారోగ్యంతో ఉన్న తల్లిదండ్రులను చూసుకోవడానికి ప్రస్తుతం పనిచేస్తున్న ఆంపిలి నుండి తన ఒరిజినల్ ప్లేస్ ఉప్పినివలసకు రిలీవ్ చేయాలని కోరారు. అలాగే, జూనియర్ వెటర్నరీ ఆఫీసర్‌గా పదోన్నతి పొందిన ఎన్.నరసింహులు, తనను వెంటనే ప్రస్తుత విధులనుండి రిలీవ్ చేసి కొత్త స్థానంలో చేరేలా ఉత్తర్వులు ఇవ్వాలని విన్నవించారు. విద్య శాఖ (కేజీబీవీ ): సాలూరు మండలం ముద్దిపాలెం గ్రామానికి చెందిన జి.భవాని, తాను గతంలో అసిస్టెంట్ కుక్‌గా పనిచేసి ప్రస్తుతం సస్పెన్షన్‌లో ఉన్నానని, మానవతా దృక్పథంతో తనను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. పోలీస్ శాఖ: గతంలో కానిస్టేబుల్‌గా పనిచేసి 2014లో వ్యక్తిగత కారణాలతో రాజీనామా చేసిన ద్వారపురెడ్డి శ్రీనివాస రావు, తనకు రావాల్సిన జి.పి.ఎఫ్, ఏ.పి.జి.ఎల్.ఐ, ఇతర బకాయిలను చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. రెవెన్యూ శాఖ: కొమరాడ మండలం బంగార్లమ్మపేటకు చెందిన విశ్రాంత వి.ఆర్.ఓ ఎం. హరినాథరావు, తనకు రావాల్సిన గ్రాట్యుటీ మరియు ఇతర రిటైర్మెంట్ బెనిఫిట్స్ కోసం తన ఒరిజినల్ సర్వీస్ రిజిస్టర్ ఇప్పించాలని కోరారు. సచివాలయ ఉద్యోగులు: పాచిపెంట మండలం మూటకుండ గ్రామానికి చెందిన సచివాలయ సిబ్బంది ఎస్.అకిల కుమార్ మరియు ఇతరులు, తాము గత ఐదేళ్లుగా ఏజెన్సీ ప్రాంతంలో పనిచేస్తున్నామని, తమకు రావాల్సిన 'ఏజెన్సీ అలవెన్స్' మంజూరు చేయాలని విన్నవించారు. ఈ వినతులపై స్పందించిన జిల్లా కలెక్టర్, సంబంధిత శాఖాధికారులకు ఆయా ఫైళ్లను వెంటనే పంపాలని, నిర్ణీత కాలపరిమితిలోగా సమస్యలను పరిష్కరించి నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి కె. హేమలత, ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే పల్లా



గాజువాక , ఏప్రిల్ 17 (మనసులో మాట) : బిఆర్ అంబేద్కర్ ఆశయాలు, ఆలోచనలను భావితరాలకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు అన్నారు.జీవీఎంసీ 72వ వార్డు,చిన గంట్యాడ ఎస్సీ కాలనీలో అంబేద్కర్ యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో వార్డు ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎం.రాజు అధ్యక్షతన జరిగిన అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వలన నేడు దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు.దళితుల అభ్యున్నతి కోసం ఆయన చేసిన కృషి చాలా గొప్పదని కొనియాడారు.అటు కేంద్రంలో ఇటు రాష్ట్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ కూటమి దళితుల అభ్యున్నతికి ఎంతగానో ప్రాధాన్యత ఇస్తుందన్నారు.లోక్ సభ స్పీకర్ గా నాడు దివంగత జీఎంసి బాలయోగి,అసెంబ్లీ స్పీకర్ గా ప్రతిభా భారతిలకు అవకాశాలు కల్పించింది టీడీపీయేనని గుర్తు చేశారు.కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ రాజాన రామారావు,సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్,కాతా బాలక్రిష్ణ,శిరట్ల వాసు,మాధవరావు,మురళి,యజ్ఞప్రియ,ఉషారాణి,సత్యారావు,కరణం రాజేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# వార్డుల పెంపులో పొరపాట్లకు తావివ్వొద్దు

- జీవీఎంసీ చీఫ్ సిటీ ప్లానర్ కు టౌన్ ప్లాన్ ఓపెన్ ఫోరం
- జనసేన నేత పీతల మూర్తి యాదవ్ వినతి
- పైరవీలు,సిఫారసులకు అధికారులు బలికాకూడదు
- వైసీపీ హయంలో అశాస్త్రీయంగా జరిగాయి
- వార్డులు విభజన శాస్త్రీయంగా జరపాలి



విశాఖ సిటీ , ఏప్రిల్ 17 (మనసులో మాట) : వార్డుల పెంపు, విభజన అంశాల్ని శాస్త్రీయంగా, వివాదాలకు తావు లేకుండా జరపాలని జనసేన నేత, మాజీ కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు జీవీఎంసీ పట్టణ ప్రణాళికా అధికారి ఎ.ప్రభాకర్ రావు కి టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరం లో శుక్రవారం ఆయన వినతిపత్రం అందజేశారు. ఏపీ ప్రభుత్వం నిర్ణయం మేరకు జీవీఎంసీలోని వార్డుల సంఖ్యను 98నుంచి 120కి పెంచనున్నారని, 2011 సంవత్సరం జనాభా లెక్కల ప్రాతిపదికన వార్డుల విభజన, కొత్త వార్డుల ఏర్పాటు జరగనుందని గుర్తు చేశారు. 2011 జనాభా లెక్కల ప్రకారం జీవీఎంసీ పరిధిలో సుమారు 25లక్షల ప్రాతిపదికగా సగటు జనాభా, ప్రతి వార్డులోనూ సగటున 14,250 నుంచి 17,400వరకు జనాభా ఉండేలా సమతుల్యతను పాటించాల్సిందేనన్నారు. అయితే జీవీఎంసీ పరిధిలో వార్డుల పెంపు, విభజన రాష్ట్ర ప్రభుత్వ సూచనల మేరకు కాకుండా పైరవీలు, సిఫార్సుల ఆధారంగా అశాస్త్రీయంగా జరుగుతుందనే విమర్శలొస్తున్నాయని మూర్తి యాదవ్ ఆరోపించారు. పలువురు చోటా నాయకులు తమకనుగుణంగా, అనుకూలంగా వార్డుల విభజన చేయాలంటూ ఇప్పటికే అధికారులు, ప్రజా ప్రతినిధులపై ఒత్తిడి తెస్తున్నట్లు తనకు తెలిసిందన్నారు. అలా చేస్తే అధికారులకు ఇబ్బందులు తప్పవన్నారు .గతంలో వార్డుల విభజన సక్రమంగా జరగలేదని మూర్తి యాదవ్ ఆరోపించారు. తద్వారా ఒక వార్డులో ఎక్కువ, మరోచోట తక్కువ అయ్యిందన్నారు. ఒకే ప్రాంతంలో సగం, ఒక వార్డులో మిగిలిన సగం, మరో వార్డులో ఉందేదని, 2021లో అప్పటి వైసీపీ ప్రభుత్వం అశాస్త్రీయంగా, అరాచకంగా ఆ పార్టీ నేతల స్వార్థం, సిఫారసుల మేరకు వార్డుల విభజన పూర్తి చేసిందని ఆరోపించారు. దాని కారణంగా గత పాలకవర్గం ఎన్నో ఇబ్బందులెదుర్కొందని గుర్తు చేశారు. వీటన్నింటినీ దృష్టిలో ఉంచుకుని, జనాభా లెక్కల సగటు ప్రాతిపదికన రహదారులు, కాలనీలు ఒకే వార్డులో ఉండేలా ఎన్యుమరేటెడ్ బ్లాక్స్ ఆధారంగానే వార్డుల విభజన చేయాలని ఆయన కోరారు. ఆ విధంగా చేయని పక్షంలో సమస్యలు తలెత్తి కోర్టుల్ని ఆశ్రయించే ప్రమాదం ఉందని హెచ్చరించారు. అదే జరిగితే సిఫారసులు చేసిన నేతలు తప్పు కొని, అధికారులే సమాధానం చెప్పాల్సిన పరిస్థితి వస్తుందన్నారు. వార్డుల విభజన శాస్త్రీయంగా, నిష్పక్షపాతంగా, రాజకీయ పైరవీలు, ప్రలోభాలు, ఒత్తిళ్లకు లోనుకాకుండా జరపాలంటూ అభ్యర్థించారు. దాని వల్ల అన్ని వార్డులకూ పరిపాలనా సౌలభ్యంలో భాగంగా మౌలిక వసతులు, రహదారులు, నీటి సరఫరా, పారిశుధ్య వ్యవస్థలు మెరుగుపర చడం, సమాంతరంగా అభివృద్ధి చేసేందుకు అవకాశముంటుం దన్నారు. పొరపాట్లకు తావివ్వకుం డా వార్డుల విభజన పూర్తి చేయాలన్నారు.

# కొండ కాపులకు ఎస్టి కుల ధ్రువీకరణ పత్రం జారీచేయొద్దు

## తహసిల్దార్ కు ఆదివాసి గిరిజన సంఘాల నాయకులు వినతి



**డుంబ్రిగుడ , ఏప్రిల్ 17 (మనసులో మాట) :** కొండ కాపులకు ఎస్టి కుల ధ్రువీకరణ పత్రం జారీ చేయొద్దని కోరుతూ స్థానిక ఆదివాసి గిరిజన సంఘం, పలు గిరిజన సంఘాల నాయకులు స్థానిక తాసిల్దార్ త్రివేణికు శుక్రవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పాంగి. సురేష్ కుమార్ మాట్లాడుతూ ఈ విషయంపై కోర్టులో స్టే ఉండగా మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వడం సరికాదన్నారు. స్థానిక మండలంలోని కురిడి పంచాయతీ కురిడి గ్రామానికి చెందిన పల్లేడి రాజు కుమార్తె పల్లేడి సాహితీ చదువు నిమిత్తం తాత్కాలిక కొండకాపు ఎస్టీ కులధృవీకరణ పత్రం జారీ చేయాలనీ హైకోర్టు ఆర్డర్ ఇవ్వడంపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఆదివాసీ సంఘాల నాయకులు ఈ విషయమై డుంబ్రిగూడ తహశీల్దారు శ్రీవేణకు కలిసి కొండకాపు ఎస్టీ కుల ధృవీకరణ పత్రం జారీ చేయవద్దని వినతి పత్రం అందజేయడం జరిగిందన్నారు. భారత రాజ్యాంగంలోని ఆదివాసీలకు గిరిజన ప్రాంతంలో సర్వ హక్కులు కల్పించబడ్డాయనీ, 1997 సమత జడ్జిమెంట్ ప్రకారం ఐదవ షెడ్యూల్ భుభాగంలో నిజమైన ఆదివాసీలకు తప్ప మరో ఏ ఒక్కరికి హక్కులు లేదని ఇచ్చిన తీర్పును ప్రభుత్వం, అధికారులు గౌరవించాలనీ చెప్పారు. అలాగే 1993చట్టంలోని సెక్షన్ 7ప్రకారం అప్పీలేట్ అథారిటీ అయిన రాష్ట్ర ప్రభుత్వం కుల ధృవీకరణ పత్రాల రద్దు ఉత్తర్వులుపై స్టే విధించిన వాస్తవాన్ని అధికారులు పరిగణనలోనికి తీసుకోవాలని చెప్పారు. ఇలాంటి సున్నిత మైన విషయాన్ని పరిగణలోకి తీసుకోకుండా ఇతర కులానికి ఆదివాసీ సమాజం మధ్య తగదాలు, సమస్యత్మక వాతావరణంకు దారి తీసేలా ప్రవర్తించవద్దనీ చెప్పారు. ఈ విషయంపై ఆదివాసీ సంఘాలు కలిసి హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేయడానికి కూడా సిద్దంగా ఉన్నామనీ చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ నాయకులు పాంగి. పరశురామ్, పాంగి సత్య నారాయణ, రవి, పెనుమాల అనిల్, గుజ్జెల. గణేష్, మోహన్ దాస్, జగన్ తదితరులు పాల్గొన్నారు.

# జూనియర్ ఇంటర్ లో ఫస్ట్ ర్యాంక్ సాధించిన "రామబాణం"




- 104 కళాశాల ప్రాంగణంలో బాణాసంచాతో సంబరాలు
- 467/470 మార్క్స్ సాధించిన లక్ష్మిప్రియ కి అభినందనలు
- లక్ష్మి ప్రియకు అకాడమీ చైర్మన్ వాసుపల్లి ప్రశంసలు

**విశాఖ సిటీ , ఏప్రిల్ 17 (మనసు లో మాట) :** జె.పి.ఇ.2026 జూనియర్ ఇంటర్ లో రామబాణం కళాశాల అత్యుత్తమ ఫలితాలు సాధించింది. ఎస్.లక్ష్మిప్రియ 470 కి 467 మార్కులు సాధించి స్టేట్ ఫస్ట్ ర్యాంక్ గా నిలిచింది. ఈ సందర్భంగా అకాడమీ ప్రాంగణంలో సెలబ్రేషన్స్ నిర్వహించారు. 104 బ్రాంచ్ వద్ద పండుగ వాతావరణం నెలకొంది. కళాశాల సిబ్బంది బాణాసంచా కాల్చి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రామబాణం కళాశాలల చైర్మన్, విశాఖ దక్షిణ నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ తమ అకాడమీలో చదువుకొని స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించిన ఎస్.లక్ష్మిప్రియను ఆయన అభినందించారు. తమ అకాడమీకి ఇది చాలా గర్వకారణం అని చెప్పారు. అత్యుత్తమ టీచింగ్ వ్యవస్థ తమ అకాడమీలో ఉందని పేర్కొన్నారు. అలాగే ఇక్కడ చదువుకుంటున్న విద్యార్థిని, విద్యార్థులు చదువుపై ఏకాగ్రత పెడుతూ, క్రమశిక్షణతో మెలుగుతూ, పరీక్షలలో అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తూ, మంచి ర్యాంకుల సాధిస్తున్నారని ప్రశంసించారు.

గతంలో కూడా తమ అకాడమీ పలు పరీక్షలలో రికార్డులు సాధించిందని చెప్పారు. విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయడమే తమ అకాడమీ లక్ష్యమని పేర్కొన్నారు. 104 ఏరియా, మద్రిపాలెం, ఆసీలమెట్ట, గాజువాక హైదరాబాద్ ప్రాంతాలలో తమ బ్రాంచ్ విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకులు కనబరుస్తు న్నారని వెల్లడించారు. హొ నూటికి నూరు శాతం ఇటీవల ఉద్యోగ అర్హతలు సాధించి బాలికలు అత్యుత్తమ ప్రతిభ కనబరచడం తమ కళాశాల గర్వకారణమని వాసుపల్లి గణేష్ కుమార్ ఈ సందర్భంగా తెలిపారు.

# తప్పులు తడకలు మస్టర్లపై చర్యలు తప్పవు



**పలాస , ఏప్రిల్ 17 (మనసులో మాట) :** మస్టర్లలో తప్పులు తడకలు దిద్దుబాటులు, ఉంటే కచ్చితంగా చర్యలు చేపట్టడం జరుగుతుందని డుమా ఎపీడీ పి.రాద ఫీల్డు అసిస్టెంట్లను హెచ్చరించారు. పలాస మండలంలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో సంవత్సరకాలంలో జరిగిన పనులపై సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమం శుక్రవారం కార్యాలయం ఆవరణలో చేపట్టారు. ఈ సందర్భంగా ప్రజావేదిక కార్యక్రమానికి హాజరైన ఆమె మాట్లాడుతూ మస్టర్లలో దిద్దివేతలు అధికంగా ఉన్నాయని, హాజరుకాకుండగా వారి సంతకాలు చేయడం, తప్పులు అధికంగా దొర్లి ఉందని, దీనిపై కచ్చితమైన వివరణ అందజేయాలన్నారు. పనులకు సంబంధించిన మ్బర్డులు ఏర్పాటు చేయలేదని, నాలుగు చోట్ల పనులకు సంబంధించిన బోర్డులు పెట్టలేదని మేట్లను అడగగా ఏర్పాటు చేసిన కొన్ని బోర్డుల ఫోటోలను అధికారులకు అందజేశారు. పంచాయతీ పనుల్లో కొన్ని చోట్ల మస్టర్లలో 4రోజులు పని చేస్తే 5 రోజులు హాజరు వేసి ఉన్నారని, వేతనాలు ఎలా చెల్లించారని సంబంధిత పీల్లు అసిస్టెంట్లను ప్రశ్నించారు. పనులు జరిపిన వివరాలను పారదర్శకంగా రికార్డుల్లో ఉండాలని, హాజరు తప్పిదాలపై సొమ్ములు చెల్లించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. అనంతరం 19 పంచాయతీలకు సంబంధించిన వివరాలను పరిశీలించి వివరాలను సేకరించి నివేదికను పరిశీలించారు. కార్యక్రమంలో ఎపీడీ శ్రీనివాసరెడ్డి, డీడీఏ రమేష్ నాయుడు, ఎంపీడీవో వసంత్ కుమార్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ పీరికట్ల విఠల్, పీఏసీఎస్ చైర్మన్ వంకల కూర్మారావు, ఎపీఓ శంకరరావు, ఎన్ఆర్పి మాధవరావు, ఫీల్డు అసిస్టెంట్లు, మేట్లు, ఉపాధిహామీపథకం కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# షార్ట్ షర్క్యూట్ తో దుకాణం దగ్ధం



**డుంబ్రిగుడ , ఏప్రిల్ 17 (మనసులో మాట) :** మండలంలోని కించుమండలో విద్యుత్తు షార్ట్ షర్క్యూట్తో ఎలక్ట్రికల్ దుకాణం దగ్ధమయ్యింది ఆ గ్రామానికి చెందిన సాకేరి అర్జున్ అనే గిరిజనుడు ఎలక్ట్రికల్ దుకాణంతోపాటు సౌండ్ సిస్టంలను నడుపుతున్నారు. బాధిత గిరిజనుడు భోజనం చేసే క్రమంలో దుకాణాన్ని మూసి ఇంటికెళ్లారు. భోజనం అనంతరం దుకాణం తెరుచుకునే క్రమంలో ఒక్కసారిగా మంటలు చేలరేగాయి భయందోళనకు గురైన ఆయన పరుగులు తీసి జిల్లా కేంద్రంలోని పాడేరు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. హుటాహుటిన చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులో తీసుకొచ్చారు సుమారు రూ.2లక్షల ఆస్తి నష్టం వాటిల్లిందని బాధితుడు తెలిపారు.

# నేడు విశాఖలో రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి పర్యటన

## "పటిష్ట ఏర్పాట్లు కోసం అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిశోర్

**విశాఖ సిటీ , ఏప్రిల్ 17 (మనసులో మాట) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ధీరజ్ సింగ్ ఠాకూర్ ఈనెల 18న విశాఖలో నిర్వహించే పలు కార్యక్రమాల్లో పాల్గొనేందుకు శుక్రవారం రాత్రి వస్తున్నారు. ఈ పర్యటనకు సంబధించి పటిష్ట ఏర్పాట్లు చేయాలని, కార్యక్రమాలను సమన్వయం చేసుకొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.అభిషిక్త్ కిశోర్ అధికారులను ఆదేశించారు. హొ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ పర్యటన ఉన్న నేపథ్యంలో సంబంధిత ఏర్పాట్లపై కలెక్టరేట్ మీటింగు హాలులో గురువారం సమీక్షించారు. అధికారులందరూ సమన్వయం చేసుకోవాలని, ఎక్కడా ఎలాంటి లోపాలు తలెత్తకుండా, అసౌకర్యం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. శుక్రవారం రాత్రికి ఆయన విశాఖపట్టణం చేరుకొని, 18 ఉదయం నుంచి విశాఖపట్టణంలో జరిగే కార్యక్రమాల్లో పాల్గొంటారని ఆ మేరకు ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. పర్యటనలో భాగంగా ఎండాడ పరిధి రుషికొండ ఇస్కాన్ టెంపుల్ వెనుక భాగంలో నిర్మించతలపెట్టిన జ్యూడీషియల్ గెస్ట్ హౌస్ నిర్మాణానికి శంకుస్థాపన ఆయన చేతుల మీదుగా జరుగుతుందని, దీని నిర్వహణలో జిల్లా అధికారులు, న్యాయ శాఖ అధికారులతో సమన్వయం చేసుకోవాలని చెప్పారు. ప్రోటోకాల్, భద్రత, బందోబస్తు, ట్రాఫిక్ మేనేజ్మెంట్, వసతి ఇతర ఏర్పాట్లలో లోపాలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఫస్ట్ ఏడీజే ఎం. వెంకట రమణ, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# సెల్ఫ్ ఎన్యుమరేషన్ చేసుకున్న విశాఖ తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి



**విశాఖ సిటీ , ఏప్రిల్ 17 (మనసులో మాట) :** భారతదేశ జనగణన-2027 కార్యక్రమంలో భాగంగా గురువారం నుండి ఈనెల 30 వరకు ప్రభుత్వం సూచించిన సెల్ఫ్ ఎన్యుమరేషన్ (స్వీయ గణన) కార్యక్రమంలో పాల్గొనబోతున్న ప్రజలు స్వయంగా సెల్ఫ్ ఎన్యుమరేషన్ చాలా సులభంగా చేసుకోవచ్చునని విశాఖపట్నం తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు తెలిపారు. గురువారం ఆయన తన ఆఫీస్ లో స్వయంగా తన మొబైల్ ఫోన్లో https://se.census.gov.in వెబ్సైట్ ద్వారా సెల్ఫ్ ఎన్యుమరేషన్ చేసుకుని తన పేరుతో సహా సంబంధిత అంశాలను పొందుపరిచి అందరికీ స్ఫూర్తినిచ్చారు. ఈ సందర్భంలో ఎమ్మెల్యే రామకృష్ణ బాబు మాట్లాడుతూ సెన్సస్ 2027 లో భాగంగా ప్రభుత్వం సూచించిన సెల్ఫ్ ఎన్యుమరేషన్ (స్వీయ గణన) కార్యక్రమం 16 నుండి 30 వరకు జరుగుతుందని, మొట్టమొదటిసారిగా సెన్సెస్-2027 కార్యక్రమం లో డిజిటల్ విధానాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందని, సెల్ఫ్ ఎన్యుమరేషన్ అతి సులభంగా https://se. census.gov.in వెబ్సైట్ లో పౌరులందరూ నమోదు చేసుకోవచ్చునన్నారు. తను సెల్ఫ్ ఎన్యుమరేషన్ అతి సులభంగా చేసుకున్నానని తన ఫోటోను ప్రదర్శిస్తూ అందరికీ స్ఫూర్తిని కలిగించారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ ఈస్ట్ జోన్ జోనల్ కమిషనర్ కె .శివప్రసాద్ పాల్గొన్నారు.

## టిబి ముక్తి భారత్ అభియాన్ 2.0 గోడ పత్రికను ఆవిష్కరణ

### ఆవిష్కరించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్



**విశాఖ సిటీ , ఏప్రిల్ 17 (మనసులో మాట) :** టిబి ముక్తి భారత్ అభియాన్ 2.0 (టీబిఎంబీఏ) కార్యక్రమంలో భాగంగా గురువారం విశాఖ దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీనివాస్ శివాజీపాలెం క్యాంప్ కార్యాలయంలో గోడ పత్రికలను ఆవిష్కరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ టీబీ రహిత దేశం నిర్మించాలంటే ప్రజలందరూ.. ఈ కార్యక్రమంలో భాగస్వామి కావాలని, అవకా శాన్ని సద్వినియోగం చేసుకోవాలని అలాగే ఎవరికైనా రెండు వారాలకు మించి దగ్గు, జ్వరం,బరువు తగ్గడం,ఆకలి మందగిం చడం, రాత్రి చెమటలు పట్టడం, అలసట, కఫంలో రక్తపు చారులకు కనబడిన ఎడల వెంటనే దగ్గరలో ఉన్నటువంటి ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి తగు పరీక్షలు చేయించుకోవాలని సూచించారు .టీబీఎంబీఏ 2.0 కార్యక్రమంలో ధూమపానం అలవాటులో ఉన్నవారు, 60 సంవత్స రాల వయసు పైబడిన వారు, డయాబెటిక్ వ్యాధిగ్రస్తులు,పాత టీబీ వ్యాధి సోకిన వారు, బిఎంఐ 18 గంట తక్కువ ఉన్నవారు టీబీ వ్యాధి నిర్ధారణ కోసం కఫం,ఎక్స్రే రే పరీక్షలు చేయించు కోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా టిడిపి నివారణ అధికారి డాక్టర్ రోణంకి రమేష్ , సిబ్బంది పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న మట్టి ట్రాక్టర్ స్వాధీనం



**మునగపాక , ఏప్రిల్ 17 (మనసులో మాట) :** చూసుకోండ పరిసర ప్రాంతాల నుండి అక్రమంగా మట్టిని తరలిస్తున్న ట్రాక్టర్లను మునగపాక పోలీసులు స్వాధీనం చేసుకుంటున్నారు. రెండు రోజుల క్రితం రెండు మట్టి ట్రాక్టర్లను స్వాధీనం చేసుకున్నారు. మంగళవారం కూడా అక్రమంగా మట్టిని తరలిస్తున్న ట్రాక్టర్ను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేస్తున్నట్లు స్థానిక పోలీసులు తెలిపారు.

## ఫౌండేషన్ లీటరసీ సర్వేలో జిల్లా విద్యాశాఖాధికారి

**యలమంచిలి , ఏప్రిల్ 17 (మనసులో మాట) :** అనకాపల్లి జిల్లా విద్యాశాఖాధికారి గిడ్డి అపారావు నాయుడు మండలంలో సంపత్ సాయి పాఠశాల, పూలపర్తి నందు ఫౌండేషన్ లీటరసీ సర్వే నిమిత్తం హాజరై యలమంచిలి మండల పరిషత్ కార్యాలయాన్ని సందర్శించారు.

ఈ సందర్భంగా మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు రాజాన సూర్య చంద్ర శేష గిరి రావుని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సమావేశంలో మండల ప్రజల అభీష్టం మేరకు యలమంచిలి మండలానికి కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల ఏర్పాటు చేయాలని వినతి చేశారు. దీనిపై జిల్లా విద్యాశాఖాధికారి స్పందిస్తూ, సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారులు సూర్య ప్రకాష్, అరుణ్ కుమార్, మండల పరిషత్ పరిపాలన అధికారి శ్రీనివాస్, సిబ్బంది, పలువురు జనసేన నాయకులు పాల్గొన్నారు

# ఏయూ శతాబ్ది ఉత్సవ ముగింపు వేడుకలకు సమగ్ర ఏర్పాట్లు

**- జిల్లా యంత్రాంగం, ఏయూ అధికారులు సమన్వయంతో పని చేయాలి**

**- వీసీ జి.పి. రాజశేఖర్ తో కలిసి సమీక్షించిన జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్**

**విశాఖ సిటీ , ఏప్రిల్ 17 (మనసులో మాట) :** ఆంధ్ర విశ్వవిద్యాలయం శతాబ్ది ఉత్సవాల ముగింపు వేడుకల నిర్వహణకు సమగ్ర ఏర్పాట్లు చేయాలని, విజయవంతం చేసేందుకు ప్రణాళికాయుత చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ పేర్కొన్నారు. ఈ నెల 27న జరగనున్న శతాబ్ది ఉత్సవాల ముగింపు వేడుకల నిర్వహణపై ఏయూ వీసీ జి.పి. రాజశేఖర్, జేసీ గొబ్బిళ్ల విద్యాధరిలతో కలిసి జిల్లా అధికారులు, యూనివర్సిటీ అధికారులతో శుక్రవారం ఏయూ సెనేట్ హాలులో సంయుక్త సమీక్షా సమావేశం నిర్వహించారు. పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. వర్చ్యువల్ గా పాల్గొన్న రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్, కాలేజియేట్ ఎడ్యుకేషన్ కమిషనర్ భరత్ గుప్తా పలు అంశాలపై అధికారులకు సూచనలు చేశారు. చెక్ లిస్టు ప్రకారం అన్ని ఏర్పాట్లూ చేసుకోవాలని సూచించారు. ఈ క్రమంలో ముందుగా ఏయూ తరపున చేయబోయే కార్యక్రమాలను, ప్రాథమిక ప్రణాళికలను వీసీ జీజీ రాజశేఖర్ వివరించారు. ముగింపు వేడుకులను ఏయూ ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో నిర్వహించడానికి నిర్ణయించామని, సుమారు 25 వేల మంది భాగస్వామ్యం కానున్నారని, ఆ రోజు మధ్యాహ్నం 4.00 గంటల నుంచి కార్యక్రమం జరుగుతుందని వెల్లడించారు. దీనికి సంబంధించిన ఇన్ఛార్జి అధికారులను నియమించామని చెప్పారు. ఉప రాష్ట్రపతి, సచిన్ తెండూల్కర్ ముఖ్య అతిథులుగా విచ్చేస్తున్నారని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ మాట్లాడుతూ వేడుకలను విజయవంతంగా నిర్వహించేందుకు రెండు ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. అడ్వైజరీ (సలహా) కమిటీలో యూనివర్సిటీ పూర్వ విద్యార్థులు, స్థానిక ప్రజాప్రతినిధులు సభ్యులుగా ఉంటారని, వర్కింగ్ (నిర్వహణ) కమిటీ జిల్లా యంత్రాంగం, యూనివర్సిటీ అధ్యాపకులతో సమన్వయంగా పనిచేస్తుందని పేర్కొన్నారు. ముగింపు వేడుకలకు భారత ఉపరాష్ట్రపతి, రాష్ట్ర ముఖ్యమంత్రి, గవర్నర్, ఉప ముఖ్యమంత్రి, ఐటీ శాఖ మంత్రి, సచిన్ తెండూల్కర్ హాజరుకానున్న నేపథ్యంలో ప్రోటోకాల్, భద్రతా ఏర్పాట్లను కట్టుదిట్టంగా అమలు చేయాలని అధికారులకు చెప్పారు. వివిఐపీల రాక, బస, భద్రత అంశాల్లో ఎటువంటి లోపాలు లేకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, సాధారణ పౌరులు మధ్యాహ్నం 2:00 గంటలకే తమకు కేటాయించిన స్థానాల్లో కూర్చునేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. వీవీఐపీలు వచ్చే లోపు విద్యార్థుల కోసం ప్రత్యేక సైడ్ స్టేజ్‌పై సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం 100 సంవత్సరాల



చరిత్రను ప్రపంచానికి చాటిచెప్పేలా ఈ శతాబ్ది ఉత్సవాలను ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ సందర్భంగా కలెక్టర్ గుర్తు చేశారు. వేదిక ఇన్ఛార్జులు, గ్రీన్ రూమ్ ఇన్ఛార్జి అధికారులు చాలా జాగ్రత్తగా ఉండాలని, చెక్ లిస్టు ప్రకారం అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. కార్యక్రమ నిర్వహణకు సంబంధించిన మినిట్ టు మినిట్ షెడ్యూల్ తయారు చేయాలని జేసీకి చెప్పారు. ప్రధాన వేదిక, గ్యాలరీలు, సీటింగ్ ఏర్పాట్లు పక్కాగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గ్యాలరీల్లోనే కాకుండా ప్రధాన వేదిక పరిసరాల్లో, బీచ్ రోడ్లోని ఏయూ కన్వెన్షన్ హాలులో, బీచ్ రోడ్లో ప్రత్యేక ఎల్.ఈ.డి. స్క్రీన్లు ఏర్పాటు చేయాలని సూచించారు. పార్కింగ్ ఏర్పాట్లు పక్కాగా ఉండాలని, వెహికల్ పాసులు, ఇతర పాసుల విషయంలో పలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎలక్ట్రికల్ సేఫ్టీ, వైద్య పరమైన ముందస్తు చర్యలు తీసుకోవాలని, ఆధునిక సదుపాయాలు కలిగిన అంబులెన్సులను సిద్ధంగా ఉంచాలని చెప్పారు. ప్రతి అంశంపైనా సునిశిత పరిశీలన ఉండాలని, సూక్ష్మ స్థాయి అంశాలను పరిగణనలోకి తీసుకొని ప్రణాళికలు సిద్ధం చేయాలని, భద్రతా పరమైన ఏర్పాట్లు పటిష్టంగా ఉండేలా చూసుకోవాలని చెప్పారు. జిల్లా యంత్రాంగం, ఏయూ అధికారులు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ సూచించారు.

# నారా లోకేష్ కు పదోన్నతి తో టిడిపిలో విప్లవాత్మకమైన మార్పులు

### యువ రక్తంతో పార్టీ మరింత బలోపేతం : టిడిపి పలాస నేత దువ్వాడ శ్రీకాంత్

**పలాస , ఏప్రిల్ 17 (మనసులో మాట) :** తెలుగుదేశం పార్టీ భవిష్యత్తులో కూడా మరింత బలోపేతం చేసేందుకు పార్టీలో సంస్థ గత పదవులు ఇవ్వడంలో యువరక్తానికి ప్రాధాన్యత ఇవ్వడమే కాక సామాజిక, ప్రాంతీ య, అనుభవ, యువనేతల కలబోత విప్ల వాత్మక సంస్కరణలు గా అభివర్ణించ వచ్చునని తెలుగుదేశం పార్టీ పలాస నేత, సీనియర్ కౌన్సిల ర్ దువ్వాడ శ్రీకాంత్ హర్షా తిరేకాలు వ్యక్తం చేశారు. గురువారం ఆయన పలాసలో మీడియా తో మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గా నారా లోకేష్ బాధ్యతలు చేపట్టడం పార్టీ చరిత్రలో ఒక కీలక మలుపు అని, ఇది సరికొత్త చరిత్రకు నాంది అని దువ్వాడ శ్రీకాంత్ స్పష్టం చేశారు. లోకేష్ నియామకం పట్ల పలాస నియోజకవర్గ ప్రజలు, పార్టీ కార్యకర్తలు తరఫున హృదయపూర్వక అభినందనలు ఆయన తెలియజేశారు. నందమూరి తారక రామారావు వారసత్వం, చంద్రబాబు రాజకీయ పాఠశాలలలో పెరిగిన లోకేష్, తన స్వయం శక్తితో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారని కొనియాడారు. యువ గళం పాదయాత్ర ద్వారా కుప్పం నుంచి ఇచ్ఛాపురం వరకు సుమారు 3000 కిలోమీటర్లు నడిచి, ప్రజల



కష్టాలను స్వయంగా తెలుసుకున్నారని ఆయన గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాక మునుపు ఎన్నికల్లో ఇచ్చిన హామీలు తోపాటు ఇవ్వని హామీలు కూడా అమలు పేదల సంక్షేమానికి అనేక పథకాలు ప్రవేశపెట్టిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కు దక్కిందన్నారు. నారా లోకేష్ రాష్ట్ర మంత్రిగా ప్రాతినిధ్యం వహించిన తర్వాత గూగుల్, టి సి ఎస్ వంటి అంతర్జాతీయ సంస్థలను రాష్ట్రానికి తీసుకురావడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని, ఆంధ్ర ప్రదేశ్ ను పెట్టుబడుల హబ్ గా మార్చాల నే స్పష్టమైన విజన్ తో ముందుకు సాగుతున్నారని చెప్పారు. అటు ప్రభుత్వం, ఇటు పార్టీ బాధ్యతలను సమర్థవం తంగా నిర్వహించగల సామర్థ్యం ఆయనకు ఉందన్నారు. కార్యకర్తల మనో భావాలను గుర్తించి ఈ నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. టిడిపి జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గా నారా లోకేష్ బాధ్యతలు చేపట్టడం వల్ల భవిష్యత్తులో పార్టీకి సంబంధించి పనిచేసే ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు లభిస్తుందన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. అదేవిధంగా పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష కు పార్టీలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ప్రాతినిధ్యం కల్పించడం అభినంద నీయమన్నారు. ఒక మహిళా ఎమ్మెల్యేగా పలాస నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో నడిపిస్తూ, అన్ని వర్గాల ప్రజల ప్రశంసలు ఆమె అందుకుం టుందని, అటువంటి నాయకత్వం లో తాను పనిచేయడం ఎంతో గర్వకా రణంగా ఉందని దువ్వాడ శ్రీకాంత్ స్పష్టం చేశారు. తెలుగుదేశం పార్టీ సంస్థగతంగా ప్రకటించిన పదవులతో పార్టీ మరింత శక్తివంతంగా మారుతోందని, 2029 ఎన్నికల్లో కూటమి విజయాన్ని ఏ శక్తి అడ్డుకోలేదని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# కాశీబుగ్గ సబ్ డివిజన్ నూతన డీఎస్పీ టీ.భవాని



**వలాన, ఏప్రిల్ 17 (మనసులో మాట) :** కాశీబుగ్గ సబ్‌డివిజన్ నూతన డీఎస్పీ టి భవాని బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ, డీఎస్పీ భవాని శుభాకాంక్షలు తెలిపారు. సబ్‌డివిజన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేయాలని సూచించారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి, ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. నేరాల నియంత్రణ, మహిళల భద్రత, సైబర్ నేరాల నివారణపై కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలన్నారు. విజిబుల్ పోలీసింగ్‌ను మరింత బలోపేతం చేయాలని సూచించారు. గంజాయి వంటి మాదక ద్రవ్యాల అక్రమ రవాణాను అరికట్టడంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.. అనంతపురం జిల్లాకు చెందిన భవాని గతంలో కొంతకాలం సాఫ్ట్ వేర్ ఉద్యోగం చేసి, కడప జిల్లా డిప్యూటీ తహసిల్దార్ ఉద్యోగం సాధించారు. సివిల్స్ పరీక్షలకు హాజరై డిఎస్పీ ఎంపికై శిక్షణ పూర్తి చేసుకొని మొదటి పోస్టింగ్ కాశీబుగ్గ డిఎస్పీ బాధ్యతలు స్వీకరించారు. కాశీబుగ్గ డిఎస్పీ కార్యాలయానికి మొట్టమొదటి మహిళా డి యస్ స్పీ టి.భవాని బాధ్యతలు చేపట్టడం గమనార్హం. కాశీబుగ్గ డియస్ స్పీ టీ .భవాని బాధ్యతలు స్వీకరించడంతో కాశిబుగ్గ రూరల్ సీఐ ఎం తిరుపతిరావు, డివిజన్ పరిధిలోని సిఐలు, ఎస్ఐలు ఆమెకు కలిసి పుష్ప గుచ్చాలు అందజేసి అభినందనలు తెలిపారు.

# తలసేమియా బాధితులకు మ్యాచింగ్ పరీక్షలు



**పలాస, ఏప్రిల్ 17 (మనసులో మాట) :** తలసేమియా బాధితులకు ఆ నలుగురు పలాస ట్రస్ట్, సప్త ఫౌండేషన్, ఎంజీఎం క్యాన్సర్ హాస్పటల్, చెన్నై బృందం ఆధ్వర్యంలో గురువారం పలాస ప్రభుత్వ ఆసుపత్రిలో మ్యాచింగ్ పరీక్షలు నిర్వహించారు. ఆ నలుగురు పలాస ట్రస్ట్ ఆధ్వర్యంలో గ్రూప్ సభ్యుల సహకారంతోపలాస, వజ్రపు కొత్తూరు, మరియు మందస. మండలాలలో తలసేమియా, సికిల్ సెల్ యనామియా తో బాధపడుతున్న చిన్నారులకు ప్రతినెల రక్తాన్ని అందిస్తూ ప్రతి నెల వారికి రక్తదానంతో ప్రాణం పోస్తున్నారు. ఈ వ్యాధి బారిన పడిన చిన్నారుల కొరకు ఆ నలుగురు పలాస ట్రస్ట్ మరో ముందడుగు వేసింది. ఆ నలుగురు పలాస ట్రస్ట్ సహకారంతో తలసేమియా, సికిల్ సెల్ ఎనామియా బాధితులకు బోన్ మేరో ట్రాన్స్ ప్లాంటేషన్ బి ఎన్ టి అవసరమైన 54 మంది చిన్నారులకు మ్యాచింగ్ పరీక్షలు చేశారు. ఈ పరీక్షల ద్వారా బోన్ మేరో ట్రాన్స్ ప్లాంటేషన్ జరిగితే వారికి ఇప్పుడు నా ప్రతినెల బ్లడ్ ఎక్కించాల్సిన అవసరం ఉండదని తెలిపారు. పలాస గవర్నమెంట్ హాస్పటల్ సూపరిండెంట్ కూన మోహన్ బాబు, వైద్య బృందం, మొగిలిపాడు గ్రామ అభ్యుదయ యువజన సేవా సంఘం సభ్యులు గ్రామ యువత సహకరించి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# గుర్తింపు లేని పాఠశాలల పై చర్యలు




**గాజువాక , ఏప్రిల్ 17 (మనసులో మాట) :** గాజువాక మండలం లో గుర్తింపు లేని పాఠశాలల పై మండల విద్యా శాఖాధికారులు చర్యలు చేపట్టారు. గత కొన్ని సంవత్సరాలుగా ప్రభుత్వ గుర్తింపు లేకుండా అనధికారకంగా నడుపుకుంటున్న కొంతమంది యాజమాన్యాలపై ఇటీవల అధికారులు కొరడా ఝులిపించారు. దాంట్లో భాగంగా శుక్రవారం తుంగ్లాం లో గల గుర్తింపు లేకుండా గత కొన్ని సంవత్సరాలుగా నడుపుతున్న భాస్కర్ శ్రీ ప్రతిభ స్కూల్ ని మండల విద్యాశాధికారి త్రినాథ రావు తనిఖీలు నిర్వహించి మరలా నోటీసులు అందించారు. ఈ స్కూల్ కి ప్రభుత్వ గుర్తింపు లేదు కనుక ఎవ్వరు ఈ స్కూల్లో చేర్పించవద్దని తల్లిదండ్రులకు తెలియజేసారు.

# “జలం..జీవం” స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర

## విజయవంతంగా నిర్వహించాలి : జిల్లా కలెక్టర్ ఆదేశాలు



**విశాఖ సిటీ , ఏప్రిల్ 17 (మనసులో మాట) :** “జలం... జీవం” థీమ్‌తో స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని శనివారం జిల్లా వ్యాప్తంగా విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని విభాగాల అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ ఆదేశించారు. నీటి సంరక్షణ, నీటి వనరుల సమర్థ వినియోగం, శుద్ధి చేసిన నీటి పునర్వినియోగం, ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించడం ఈ కార్యక్రమ ప్రధాన లక్ష్యాలుగా భావించి, అన్ని శాఖలు కార్యాచరణను కచ్చితంగా అమలు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా చేపట్టవలసిన కార్యక్రమాలపై శుక్రవారం విడుదల చేసిన ఉత్తర్వుల్లో కలెక్టర్ పలు సూచనలు జారీ చేశారు. వర్షపు నీటి సంరక్షణ వ్యవస్థల పునరుద్ధరణ, చెరువులు, కాలువలు, ఇతర నీటి వనరుల శుభ్రత, గ్రేవాటర్ నిర్వహణ వ్యవస్థల విస్తరణ, శుద్ధి చేసిన నీటి పునర్వినియోగం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.

అలాగే, ప్రభుత్వ భవనాలు, పాఠశాలలు, ఇతర ప్రజా సంస్థల్లో నీటి వినియోగంపై ఆడిట్ నిర్వహించాలని, నీటి సంరక్షణపై విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. కార్యక్రమ అమలు పురోగతిని ఫోటోలు, వీడియోలు, గణాంకాలతో నమోదు చేసి వాట్సాప్ యాప్ ద్వారా సమర్పించాలని సూచించారు.

# ‘వాటర్ పాజిటివ్ ఆంధ్ర” లక్ష్యంగా స్వచ్ఛ ఆంధ్ర డే కార్యక్రమం : కలెక్టర్ నిషాంతి



**పాడేరు , ఏప్రిల్ 17 (మనసులో మాట) :** రాష్ట్రాన్ని జల సమృద్ధిగా మార్చే “వాటర్ పాజిటివ్ ఆంధ్ర” లక్ష్యంతో ప్రతి నెల మూడవ వారంలో నిర్వహించే ‘స్వచ్ఛ ఆంధ్ర డే’ కార్యక్రమాన్ని ఈ నెల 18న పెదబయలు మండలం పెద్ద కొండపల్లి గ్రామంలో నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ నిషాంతి తెలిపారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. ఈ సందర్భంగా జల సంరక్షణ పై ప్రత్యేక దృష్టి సారిస్తూ వర్షపు నీటిని ఒడిసిపట్టేందుకు ఇంకుడు గుంతల నిర్మాణం, చెరువుల పునరుద్ధరణ, నీటి వృథాను నివారించే చర్యలపై గ్రామస్థులకు అవగాహన కల్పించనున్నారు. అలాగే గ్రామంలోని వీధుల శుభ్రత, డ్రైనేజీ నిర్వహణ, మొక్కలు నాటే కార్యక్రమాలను కూడా చేపట్టనున్నారు. ప్రజలు, ప్రజా ప్రతినిధులు కలిసి తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు నీటి సంరక్షణను సామాజిక బాధ్యతగా తీసుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. జిల్లా, మండల స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# భవన నిర్మాణ కార్మిక సంక్షేమ పథకాలు కోసం దరఖాస్తులు ఆహ్వానం

**విశాఖ సిటీ , ఏప్రిల్ 17 (మనసులో మాట) :** రాష్ట్రంలో భవన, ఇతర నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలను తిరిగి అమలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. అర్హులైన కార్మికులు వివిధ సంక్షేమ పథకాలకు దరఖాస్తులు చేసుకోవాలని విశాఖ జిల్లా ఉప కార్మిక శాఖ కమిషనర్ ప్రకటనలో తెలిపారు.’29వ బోర్డు సమావేశంలో అమలుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఫిబ్రవరి 5నహౌముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆంధ్ర ప్రదేశ్ భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు (ఏపీబిఓ సి డబ్ల్యూ బోర్డు) ఆధ్వర్యములో ఇది వరకు ఆపిన వివిధ సంక్షేమ పథకాలను తక్షణమే తిరిగి అమలు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. కార్మికుల కుటుంబాలకు వివాహ కానుక పథకం,ప్రసూతి ప్రయోజన పథకం, సహజ మరణ ఉపశమన పథకం,అంత్యక్రియల వ్యయ సహాయక పథకాలుహౌ అర్హత గల లబ్దిదారులు తమ దరఖాస్తులను గ్రామ,వార్డు సచివాలయముల ద్వారా స్వీకరించడం ప్రారంభించనున్నట్లుహౌ ఆంధ్ర ప్రదేశ్ భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు సెక్రటరీ, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఆదేశాలు ఇచ్చారని విజయవాడలోని రాష్ట్ర కార్మిక శాఖ కమీషనర్ తెలిపారు. అర్హులైన కార్మిక లబ్దిదారులు సంబందిత గ్రామ,వార్డు సచివాలయముల ద్వారా దరఖాస్తులు సమర్పించవలసినదిగా కోరారు. 18 నుండి 60 సంవత్సరముల వయస్సు నిండి భవన నిర్మాణ రంగంలో పని చేస్తున్నవారైతే వెంటనే జిల్లాలోని సహాయ కార్మికాధికారిహౌ కార్యాలయమునకు వెళ్లి నమోదు చేసుకోవలసిందిగా కోరారు. నవీకరణ చేయని కార్మికులు వెంటనే నవీకరణ చేసుకోవలసిందిగా తెలియజేశారు. మరిన్ని వివరాలకు జిల్లాలో ఉన్న సహాయ కార్మిక అధికారి కార్యాలయమును,ఉప కార్మిక కమిషనర్ కార్యాలయమును సంప్రదించవలేనని తెలిపారు.

# ప్రతిభకు పేదరికం అడ్డుకాదు : కలెక్టర్ నిషాంతి




**పాడేరు రూరల్ , ఏప్రిల్ 17 (మనసులో మాట) :** ఇంటర్మీడియట్ ఫలితాల్లో అత్యుత్తమ మార్కులు సాధించి జిల్లా స్థాయిలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను జిల్లా కలెక్టర్ నిషాంతి అభినందించారు. ఐటిడిఏ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలు అందజేసి సత్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కఠోర శ్రమ, క్రమశిక్షణ ఉంటే అసాధ్యం ఏదీ లేదని విద్యార్థులు నిరూపించారని అన్నారు. ప్రభుత్వ కళాశాలల్లో చదువుతూ రాష్ట్ర స్థాయిలో రాణించడం గర్వకారణమని పేర్కొన్నారు. గతంలో జిల్లా ఇంటర్ ఫలితాల్లో వెనుకబడినా, ఈ ఏడాది రాష్ట్ర స్థాయిలో 5వ స్థానం సాధించడం గొప్ప ముందడుగని తెలిపారు. ‘సంకల్ప్’ కార్యక్రమం ద్వారా 50 రోజుల ప్రత్యేక శిక్షణ, అదనపు స్టడీ అవర్స్ వల్ల ఈ విజయాలు సాధ్యమయ్యాయని వివరించారు. జిల్లా వ్యాప్తంగా మెరుగైన ఫలితాలు సాధించిన విద్యార్థులను ప్రత్యేకంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ తిరుమాని శ్రీపూజ, ఐటిడిఏ పీవో ఆదిత్య వర్మ, జిల్లా రెవెన్యూ అధికారి నీలకంఠరావు, విద్యాశాఖ అధికారులు, కళాశాల ప్రిన్సిపాళ్లు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు సహాయక పరికరాల పంపిణీ : కలెక్టర్ నిషాంతి



**పాడేరు రూరల్ , ఏప్రిల్ 17 (మనసులో మాట) :** జిల్లా కేంద్రంలోని వికలాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం దివ్యాంగులకు సహాయక పరికరాలు పంపిణీ చేశారు. జిల్లా కలెక్టర్ నిషాంతి చేతుల మీదుగా ఈ కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు అర్హులైన లబ్ధిదారులను గుర్తించి వారి జీవన ప్రమాణాలను మెరుగుపర్చే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ముగ్గురు లబ్ధిదారులకు వీల్ చైర్లు (చక్రాల కుర్చీలు), ఒకరికి ఆధునిక వినికిడి యంత్రం (హియరింగ్ ఎయిడ్) అందజేశారు. కదలికలో ఇబ్బందులు ఉన్న వారికి స్వయం సమృద్ధి కోసం వీల్ చైర్లు ఉపయుక్తమని తెలిపారు. ఈ సందర్భంగా వికలాంగుల సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ కె. కవిత మాట్లాడుతూ జిల్లాలోని మారుమూల ప్రాంతాల్లో ఉన్న ప్రతి దివ్యాంగుడికి ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అర్హులైన వారు ఈ సదుపాయాలను వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ తిరుమాని శ్రీపూజ, ఐటిడిఏ పీవో ఆదిత్య వర్మ, వికలాంగుల సంక్షేమ శాఖ సిబ్బంది, లబ్ధిదారులు

## గంజాయి అక్రమ రవాణా.. నిదితునికి పదేళ్ల కఠిన కారాగార శిక్ష

### రూ. లక్ష రూపాయలు జరిమానా

**చోడవరం , ఏప్రిల్ 17 (మనసులో మాట) :** భారీ స్థాయిలో వ్యాను గంజాయిని అక్రమంగా తరలిస్తున్న నేరానికి పాల్పడిన నిందితుడికి పదేళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు లక్ష రూపాయల జరిమానా విధిస్తూ స్థానిక 9వ అదనపు జిల్లా సెషన్స్ జడ్జి హరినారాయణ శుక్రవారం తీర్పు వెలువరించారు . జరిమానా చెల్లించనట్లయితే అదనంగా మరో రెండు సంవత్సరాలు సాధారణ జైలు శిక్ష అనుభవించాల్సి ఉంటుందని ఆయన తీర్పు లో స్పష్టం చేశారు . కేసుకు సంబంధించి కోర్టు వర్గాలు అంద చేసిన వివరాలు ఇలా ఉన్నాయి

. 2015వ సంవత్సరం సెప్టెంబర్ నెల 9వ తేదీన ఉదయం 7 గంటల ప్రాంతంలో నిందితుడు మెరుగుమల్ల విజయసాయి ఏపీ 37వై 1801 నంబర్ గల ఐషర్ వ్యానులో భారీగా 462 కేజీల గంజాయి అక్రమంగా తరలిస్తుండగా, అల్లూరి సీతారామరాజు జిల్లా హుకుంపేట స్టేషన్ హౌస్ ఆఫీసర్ డి. నవీన్ కుమార్ తన సిబ్బందితో కలిసి బర్మంగూడ జంక్షన్ వద్ద నిందితుడు విజయ సాయి ని అరెస్ట్ చేసి గంజాయిని దానిని తరలించడానికి ఉపయోగించిన వ్యానును స్వాధీనం చేసుకున్నారు . నిందితుడిపై ఎన్ డిపీఎస్ చట్టం 20(బి)( ఋఋ)(సి) రెడ్ విత్ 8(సి) సెక్షన్ ల కింద నిందితుడు పాల్పడిన నేరారోపణ పత్రాలను దాఖలు చేశారు . కేసు పూర్వాపరాలను పరిశీలించిన న్యాయస్థానం విచారణ పూర్తి చేసి నిందితుడు పై మోపిన నేరాభియోగం రుజువు కావడంతో అదనపు జిల్లా జడ్జి శిక్ష విధించారు . ప్రాసిక్యూషన్ తరపున ఏపీపీ చీపురుపల్లి సూర్య నారాయణ తన వాదనలు వినిపించారు . నిందితుని అరెస్టు చేసి సరైన సాక్ష్యాధారాలతో నేరాన్నిరుజువు చేయడంలో కృషి చేసిన సీఎంఎస్ ఇన్ స్పెక్టర్ నవీన్ కుమార్, సిబ్బందిని అల్లూరి సీతారామరాజు జిల్లా పోలీసు సూపరింటెండెంట్ అమిత్ బర్దార్ ఈ సందర్భంగా అభినందించారు . గంజాయి అక్రమ రవాణా, క్రయ విక్రయాలు, సాగువంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారైనారు కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

# మానసిక అస్వస్థత మహిళకు రెడ్ క్రాస్ పునర్జీవం

**- మానవత్వం చాటిన రెడ్‌క్రాస్ సిబ్బంది**
**- వివరాలు వెల్లడించిన**
**విశాఖ రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు బాల సతీష్**

**విశాఖ సిటీ , ఏప్రిల్ 17 (మనసులో మాట) :** మానసిక అస్వస్థతకు గురైన మహిళకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ పునర్జీవం ప్రసాదించింది. విశాఖపట్నం ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ బాల సతీష్, రెడ్ క్రాస్ సిబ్బంది చొరవతో ఎస్.కోటలో గత 10 సంవత్సరాలుగా మానసిక పరిస్థితి బాగోలేక నిరాశ్రయంగా తిరుగుతున్న బెంగాల్ రాష్ట్రానికి చెందిన మహిళను రక్షించి, విశాఖ మానసిక వైద్యశాలకు తరలించి చికిత్స అందించారు. ఈ సందర్భంగా మహారాణిపేట రెడ్ క్రాస్ సొసైటీ భవనంలో గురువారం సాయంత్రం విశాఖ రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు బాల సతీష్ విలేకరుల సమావేశం నిర్వహించి వివరాలు తెలియజేశారు. ఎస్.కోటకు దగ్గరలోని బొడ్డువర గ్రామం ఊరు చివర ఒక చెట్టు పొదల్లో పాడుబడ్డ చీకటి గదిలో మహిళ ఉంటున్నట్లు స్థానికులు రెడ్‌క్రాస్ సిబ్బందికి సమాచారం అందించారని తెలిపారు. వెంటనే రెడ్‌క్రాస్ సిబ్బంది అక్కడికి పంపడం జరిగింది. ఎస్.కోట పోలీస్ , బిగ్ టీవీ చానెల్ నాయుడు, విజయనగరం రెడ్‌క్రాస్ సొసైటీ వారి సహకారంతో ఆమెను విశాఖపట్నంలోని మానసిక వైద్యశాలకు తరలించి వైద్య చికిత్సలు అందించడం జరిగిందన్నారు. ప్రస్తుతం ఆ మహిళ పూర్తిగా కోలుకొని స్వయంగా తన వివరాలన్నీ చెప్పగలుగుతున్నారని తెలిపారు. గురువారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో విశాఖ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ బాల సతీష్ ఆమెను వివరాలన్నీ అడిగి తెలుసుకున్నారు.

ఆమె పేరు "బింజరి" అని చెప్పటం జరిగింది. పశ్చిమబెంగాల్ రాష్ట్రం బిర్సాపూర్ ప్రాంతానికి చెందిన నివాసిగా చెప్పటం జరిగింది. అక్కడ ఒక టీ దుకాణంలో పనిచేసేదని, తనకు తల్లితో పాటు సోదరీ, సోదరుడు ఉన్నట్లు ఆమె పేర్కొనడం జరిగింది. పశ్చిమ బెంగాల్లో ఆమె స్వగృహానికి వెళ్లడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలియజేసింది. తాను మతిస్థిమితం లేకుండా తిరుగుతున్న ఎస్.కోట ప్రాంతానికి ఎలా చేరుకుందో తనకు తెలియదని ఆమె చెప్పింది. రెడ్ క్రాస్ సిబ్బంది మానసిక ఆసుపత్రిలో చేర్పించి వైద్య చికిత్సలు అందించడంతో ప్రస్తుతం ఆరోగ్యం కుదుటపడిందని ఆమె తెలిపింది.



విశాఖ రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు బాల సతీష్ మాట్లాడుతూ ప్రస్తుతం ఆమెను విశాఖ పెదవాల్తేర్ ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ పట్టణ ప్రజల హోమ్‌లెస్ షెల్టర్ సెంటర్లో సిబ్బంది సంరక్షిస్తున్నారని తెలిపారు. ఎస్.కోట పోలీసులు, విశాఖ నగర పోలీస్ కమిషనర్ సహాయంతో బెంగాల్లో ఆమె స్వగ్రామం చేరేవరకు పెందుర్తిలో ఉన్న మహిళ రెడ్ క్రాస్ సొసైటీ షెల్టర్ చేర్పించి సంరక్షించడం జరుగుతుందని తెలియజేశారు. ఎటువంటి దిక్కులేని మతిస్థిమితం లేని మహిళలను, పురుషులను బాలబాలికలను పెదవాల్తేరు రెడ్ క్రాస్ సొసైటీ పట్టణ నిరాశ్రయుల షెల్టర్ పట్టణ నిరాశ్రయుల సెంటర్ మేనేజర్ ఏ.మురళి రెడ్ క్రాస్ సొసైటీ సిబ్బంది సహకారంతో మానవత్వంతో ఎంతో శ్రద్ధ తీసుకుని వారిని ఉండడానికి నివాసం,భోజనం,బట్టలు ఏర్పాటుచేసి సంరక్షిస్తున్నారని, మానసిక రోగుల ఆరోగ్యం కుదుట పడిన తర్వాత చిరునామాలు తెలుసుకొని వారిని పోలీసుల సహాయంతో కుటుంబ సభ్యులకు అప్పగిస్తున్నారని కొనియాడారు. ఇటువంటి కేసులు నెలకు నాలుగు వరకు రెడ్ క్రాస్ సొసైటీ దృష్టికి వస్తుంటాయని తెలియజేశారు.

అలాగే అనాధ శవాలకు అంత్యక్రియలు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఎక్కడ ఏ సమాచారం వచ్చిన వెంటనే అక్కడికి వెళ్లేందుకు తమకు,ఒక వాహనం అందుబాటులో ఉందని పేర్కొన్నారు. ఇటువంటి వారు ఎక్కడ కనిపించినా సరే వారిని కొట్టడం చేయకుండా 9849166099, 6300494020 అనే ఫోన్ నెంబర్లకు తెలియజేలన్నారు. లేదంటే వాట్సప్ మెసేజ్, లోకేషన్, ఫోటో పెడితే తాము చూసుకుంటామని వెల్లడించారు. ఈ సమావేశంలో పెద వాల్తేర్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నిరాశ్రయుల వసతి గృహం ఇన్చార్జి మురళి పాల్గొన్నారు.

# కాలభైరవుడికి గ్రంథ అమావాస్య సందర్భంగా మహాభిషేకం

**గాజువాక , ఏప్రిల్ 17 (మనసులో మాట) :** జీవీఎంసీ పరిధి 65వ వార్డు వాంబే కాలనీ శ్రీదేవి భూదేవి సమేత వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఆలయ ఆవరణలో కాలభైరవ స్వామికి గ్రంథ అమావాస్య సందర్భంగా మహాభిషేకం ప్రత్యేక హోమాలు పూజలు ఆలయ ధర్మకర్త మంత్రి మంజుల ఆధ్వర్యంలో ఆలయ చైర్మన్ దొడ్డి రమణ నేతృత్వంలో జరిపించారు. ముఖ్య అతిథులు మాట్లాడుతూ ఈరోజు గ్రంథ అమావాస్య పితృదేవతలకు అత్యంత ప్రీతిపదమైన అమావాస్య కాలభైరవుడికి అభిషేకం హోమంలు చేయడం జరిగిందని దీనివల్ల మన పితృదేవులకు మన కుటుంబ సభ్యులకు సుఖ సంతోషాలు ఆయురారోగ్యాలు , కలుగుతాయని స్వామివారిని కొలిస్తే కోరిన కోరికలు తీరుతాయని దృఢ సంకల్పంతో స్వామిని పూజిచేసి స్వామివారి కృపకు పాత్రులు అవుతారని అన్నారు. గాజువాక ప్రాంతంలో కాల బైరవ దేవస్థానం నిర్మించడం ఎంతో శుభదాయకమని కొనియాడారు పరిసర ప్రాంత ప్రజలందరూ స్వామివారిని దర్శించుకుని వారి కోరిన కోరికలు తీర్చుకోవలసిందిగా ప్రజలను అభ్యర్థించారు. పూజా కార్యక్రమం రాఘవేంద్ర శర్మ సారిద్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెంటకోట రాజు, హరికృష్ణ,ఉషారాణి,హిమజ, పద్మ, చిట్టెమ్మ, కాంతమ్మ,



బి.వెంకటేష్ ఆలయ కమిటీ సభ్యులు కాలనీ భక్తులందరూ పాల్గొన్నారు.

# పియుసి (పబ్లిక్ అండర్టేకింగ్ కమిటీ ) సమీక్ష రెండవరోజు సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే బేబీనాయన

**విజయనగరం జిల్లా బొబ్బిలి , ఏప్రిల్ 17 (మనసులో మాట) :** వెలగపూడిలో ఏపీ అసెంబ్లీ కమిటీ హాల్ – 1 లో పియు సి చైర్మన్ కూన రవికుమార్ అధ్యక్షతన రెండవ రోజు జరుగుతున్న పి యు సి సమీక్షా సమావేశంలో శాసనసభ్యులు ఆర్.వీ.ఎస్.కె.కె.రంగారావు (బేబీ నాయన) పాల్గొనడం జరిగింది.. ఈ సమావేశంలో భాగంగా ప్రభుత్వరంగ సంస్థల వార్షిక నివేదికలు, కార్యకలాపాల వివరాలను సమీక్షించారు: ఏపీ స్టేట్ మారిటైమ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ఏపీమిడీసీల్ ). ఏపీ స్టేట్ సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ లిమిటెడ్. ఏపీ మారిటైమ్



బోర్డు. ఏపీ స్టేట్ ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్. గూర్చి మాట్లాడడం జరిగింది.

## హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్



**విశాఖ సిటీ , ఏప్రిల్ 17 (మనసులో మాట) :** జిల్లాలో శనివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ పర్యటన నేపథ్యంలో చేపట్టిన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ శుక్రవారం సాయంత్రం పరిశీలించారు. ఎండాడ సన్ ఇంటర్నేషనల్ స్కూల్ పక్కన నిర్మించనున్న జ్యుడిషియల్ బిల్డింగ్ శంకుస్థాపన ప్రాంతాన్ని పరిశీలించి అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమం ఎంత సేపు ఉంటుంది.. ఎంతమంది హాజరవుతారు అనే విషయాలను పక్కగా తెలుసుకొని దానికి తగ్గట్లు ఏర్పాట్లు చేసుకోవాలని భీమిలి ఆర్డీవో, జీవీఎంసీ అధికారులకు సూచించారు. ఎక్కడా ఎలాంటి లోపాలు తలెత్తకుండా, అతిథులకు అసౌకర్యం కలగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. సంబంధిత విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## గొర్రె గుమ్మిలో మంచి నీటి సమస్య..అధికారులపై గ్రామస్తులు ఆగ్రహం



**అనంతగిరి , ఏప్రిల్ 17 (మనసులో మాట) :** అల్లూరి జిల్లా అనంతగిరి గొర్రెగుమ్మి గ్రామంలో మంచినీటి సమస్య నెలకోవడంతో అధికారులపై గ్రామ మహిళలు అగ్రహం వ్యక్తం చేశారు గ్రామంలో బోరు బావి మోటారు సహాయంతో వస్తున్న మంచినీరు ఇప్పుడు మోటారు మరమ్మతులకు గురై మంచినీరు సరఫరా ఆగిపోవడంతో గ్రామంలో ఉన్న సుమారు 35 గిరిజన కుటుంబలు గత మూడు నెలలుగా పంట కాలువ నుండి ఊరే ఊట నీరు తాగుతున్నామని ఆరోపించారు ప్రతిరోజు ఇటువంటి కలుషితమైన నీరు త్రాగడం వల్ల ఎప్పుడైనా అనారోగ్య సమస్య తలెత్తే అవకాశం ఉందని గ్రామస్తులు ఆందోళన చెందారు కలుషితమైన నీరు త్రాగడం వల్ల కడుపునొప్పి డయోరియా వాంతులు హెపాటైటిస్ కలరా మరియు టైపాడ్ మలేరియా వంటి వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని గ్రామస్తులు భయాందోళన చెందుతున్నారు మరమతులకు గురైన మోటారును రిపేరు చేసి మంచినీరు సౌకర్యం కల్పించాలని అధికారులను కోరుతున్నారు లేని పక్షంలో ఎంపీడీవో కార్యాలయంలో గ్రామస్తులంతా కలిసి బిందెలతో నిరాశన చేపడుతామని గ్రామ మహిళలు హెచ్చరించారు

## ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం క్రింద అచ్చర్ల లో 50 కుటుంబాలకు గ్యాస్ కనెక్షన్లు పంపిణీ



**కశింకోట , ఏప్రిల్ 17 (మనసులో మాట) :** రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మార్గదర్శకత్వంలో, ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ ప్రోత్సాహంతో శుక్రవారం అచ్చెర్ల గ్రామంలో మాజీ మంత్రి అనకాపల్లి శాసన సభ్యులు కొణతాల రామకృష్ణ అనకాపల్లి పార్లమెంటు సభ్యులు సీఎం రమేష్ అనకాపల్లి మాజీ శాసన సభ్యులు రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ , ఆదేశాలతో అనకాపల్లి జనసేన ఇంచార్జి బీమరాశెట్టి రాంకీ కశింకోట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గొంతిన శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం మరింత సమర్థవంతంగా అమలు అవుతోంది.

ఈ కార్యక్రమంలో భాగంగా, అచెర్ల ఉమ్మడి గ్రామ పంచాయతీ పరిధిలో సుమారు 50 ఉచిత గ్యాస్ కనెక్షన్లు అర్హులైన లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగింది.

ఈ పంపిణీ కార్యక్రమం కూటమి నాయకుల చేతుల మీదుగా ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం లో గ్రామ టీడీపీ అధ్యక్షులు నైనంశెట్టి రమణారావు జనసేన నాయకులు దొడ్డి నాగేశ్వరావు గ్రామ బీజేపీ అధ్యక్షులు భీమావరపు శ్రీనివాసరావు జనసేన గ్రామ అధ్యక్షులు గుడాబండి జాన్ గ్రామ నాయకులు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# తోడపెద్దు సేవ గరిడి ఆధ్యాత్మిక సేవలు అద్భుతం

- మహిళలచే గరిడి సేవ గీతాలు, నృత్యాలు
- గ్రామీణ సంస్కృతి సంప్రదాయాలను ప్రోత్సహించాలి
- ప్రముఖ సంఘ సేవకులు, పారిశ్రామికవేత్త, బిజెపి నాయకుడు ముత్యాల వెంకటేశ్వరరావు



**అనకాపల్లి రూరల్ , ఏప్రిల్ 17 (మనసులో మాట) :** శ్రీ వేణు మాధవ తోడపెద్దు సేవా గరిడి (గవర్లఅనకాపల్లి – తోటాడ) ఆధ్యాత్మిక సేవలు అద్భుతంగా నిర్వహిస్తున్నారని ప్రముఖ సంఘ సేవకులు, పారిశ్రామికవేత్త, బిజెపి నాయకులు ముత్యాల వెంకటేశ్వరరావు (ఎం.వి.ఆర్) ప్రశంసించారు. శుక్రవారం మునగపాక మండలం (తోటాడ, గవర్లఅనకాపల్లి) గ్రామాల ప్రజల ఆధ్వర్యంలో శ్రీ వేణు మాధవ తోడపెద్దు సేవా గరిడి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గరిడి సభ్యులు (కళాకారులు) తోడపెద్దు అచ్చుపోత శుభ కార్యక్రమానికి హాజరు కావాలంటూ ముత్యాల వెంకటేశ్వరరావుని ఆయన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి, ఆహ్వాన పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు వెంకటేశ్వరరావుతో మాట్లాడుతూ తోడపెద్దు శ్రీ సింహాద్రి అప్పన్న అచ్చిపోతా మహోత్సవం కార్యక్రమం తోటాడ కూడలిలో నిర్వహించడానికి పెద్దలు నిర్ణయించారన్నారు. కార్యక్రమంలో భాగంగా పసుపు ముహూర్తము, రాట ముహూర్తం, తోడపెద్దును పందిరిలోకి తీసుకువెళ్ళుట, పాలుగొలుపు కార్యక్రమాలు సంప్రదాయబద్ధంగా జరుగుతాయన్నారు. ముఖ్యంగా మే 2న శనివారం అచ్చుపోతా కార్యక్రమం వేద పండితుల మంత్రోచ్చారణతో అత్యంత భక్తిశ్రద్ధలతో జరుగుతాయని కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా సతీసమేతంగా పాల్గొనాలని నిర్వాహకులు కోరారు. అనంతరం తోటాడ, గవర్ల అనకాపల్లి, పాటిపల్లి, మూలపేట, నారాయుడుపాలెం, సిరసపల్లి, కాకరపల్లి, వెంకటాపురం గ్రామాల భక్త జనులకు భారీ అన్న సమారాధన కార్యక్రమంను ప్రారంభించాలని వారు వెంకటేశ్వరరావును కోరారు. ఈ సందర్భంగా నిర్వాహకులతో వెంకటేశ్వరరావు మాట్లాడుతూ తోడపెద్దు సేవా అనేది గ్రామీణ సంప్రదాయాలలో ఒక ముఖ్యమైనసామాజిక– –సాంస్కృతిక సేవా ముఖ్యమైనదన్నారు. ముఖ్యంగా పండుగలు, జాతరలు, గృహ ప్రవేశాలు, దేవాలయాల క్రతువు సమయంలో సేవా గరిడి నిర్వహించడం పూర్వీకుల నుంచి ఆచారంగా వస్తుందని మనము కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. దాడి జగన్నాధరావు (జగన్), కాండ్రేగుల ఆనంద్, పొలమరశెట్టి ఉత్తరకుమార్, కోయిలాడ ప్రకాష్ తదితరులు ఎంవిఆర్ ను కలిసిన వారిలో ఉన్నారు.

## ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ని సన్మానించిన బీజేపీ జిల్లా నాయకులు బొండా యల్లాజీరావు, శ్రీదేవి



**గాజువాక , ఏప్రిల్ 17 (మనసులో మాట) :** టి డి పి రాష్ట్ర అధ్యక్షులుగా రెండవసారి కూడా నియమితులైన ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ని గాజువాక క్యాంపు ఆఫీస్ లో బీజేపీ జిల్లా సీనియర్ నాయకులు మరియు రాయలచెరువు రాయల్స్ వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు బొండా యల్లాజీరావు, శ్రీదేవి ల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా యల్లాజీరావు మాట్లాడుతూ ఎమ్మెల్యే కి మంత్రివర్గంలో స్థానం కల్పిస్తారని అందరం ఆశించామని, అంతకు మించి దేశంలోనే అత్యంత బలమైన పార్టీ టి డి పి కి అధ్యక్షులుగా చేసి ఈయన నాయకత్వ పటిమకు తగిన గుర్తింపు నిచ్చారని అన్నారు. కూటమి ప్రభుత్వం పదికాలాల పాటు అధికారంలో ఉండి అటు మోదీ నాయకత్వం లో భారతదేశం వికసించాలని, ఇటు మోదీజీ,చంద్రబాబు, పవన్, పల్లా, మాధవ్ నాయకత్వంలో అమరావతి అభివృద్ధి చెంది దేశంలోనే అత్యంత ప్రాధాన్యత గల్గిన రాష్ట్రముగా అవతరిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ యువ మోర్చా నాయకులు సేనాపతి రాజేష్, ఓబీసీ మోర్చా జిల్లా నాయకులు ఎన్ నూకరాజు,వడ్లపూడి మండల ఉపాధ్యక్షులు సేనాపతి వెంకటలక్ష్మి,మండల ప్రధాన కార్యదర్శి మోటూరు బాబురావు,జిల్లా ఓ బి సి మోర్చా నాయకులు మళ్ల దిలీప్ కుమార్ అసోసియేషన్ నుండి కూటికుప్పల జనార్ధనరావు. ములికి లోవబాబు, గొన్న రమణ రావు, వెంకటేశ్వరరావు, పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ కనకమహాలక్ష్మి ఆలయ అభివృద్ధికి డాక్టర్ కందుల లక్ష రూపాయల విరాళం

**విశాఖ సిటీ , ఏప్రిల్ 17 (మనసులో మాట) :** విశాఖ వాసుల కొంగు బంగారంగా, కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా విరాజిల్లుతున్న శ్రీ కనక మహాలక్ష్మి ఆలయ అభివృద్ధికి విశాఖ దక్షిణ నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు, 32వహో వార్డు కార్పొరేటర్ డాక్టర్ కందుల నాగరాజు,నళిని దేవి దంపతులు లక్షరూపాయిల విరాళం అందజేశారు.గురువారం ఆలయ ఈవో శోభారాణికి ఈ విరాళం అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కందుల నాగరాజు మాట్లాడుతూ విశాఖ ప్రజలకు శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారు అంటే ఒక సెంటిమెంట్ ఉందన్నారు.అమ్మవారి మహత్యం తెలిసిన వారు మన రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి కూడా వచ్చి అమ్మవారిని దర్శించుకుని ఆమె ఆశీస్సులు తీసుకుంటారని తెలిపారు. ఉత్తరాంధ్ర కు చెందిన వారు ఏవరైన తిరుపతి వెళ్తే ఆ తర్వాత నేరుగా సింహాచలం దర్శనం చేసుకుని ,అటు నుంచి అమ్మవారి ఆలయానికి వస్తారని పేర్కొన్నారు.భక్తితో అమ్మవారిని ఏది కోరుకుంటే అదే జరిగితీరుతుందనే నమ్మకం ప్రజలలో ఉందన్నారు. అమ్మవారి ఆశీస్సులు రాష్ట్రం ప్రజల పై ఉండాలని,రాష్ట్రం సుభిక్షంగా ఉండే విధంగా అమ్మవారిని ప్రార్థించినట్లు ఈ సందర్భంగా ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో శోభారాణి, కేవిఎన్ఆర్ ట్రస్ట్ సభ్యులునాయుడు,కిరణ్,అప్పారావు, శ్రీకాంత్, ప్రశాంత్,వాసు, రమేష్, కేదార్నాథ్,బదిరీనాథ్, రవణ,రాజేష్,సుధ,మంజుల, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా బొడ్డేపల్లి రవికుమార్ పుట్టినరోజు వేడుకలు

- ప్రెస్ క్లబ్ అధ్యక్షుల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కేక్ కటింగ్



**ఆమదాలవలస , ఏప్రిల్ 17 (మనసులో మాట) :** పుట్టినరోజు సందర్భంగా 150 లీటర్ల మజ్జిగ మరియు కర్బూజా పండ్ల పంపిణీ కార్యక్రమం ఆమదాలవలస మున్సిపాలిటీ పరిధిలో ఉన్న గవర్నమెంట్ జూనియర్ కళాశాల ఆవరణంలో బొడ్డేపల్లి రవికుమార్ (కింగ్స్ ఇంటర్నెట్ & ట్రావెల్స్ & ట్యూషన్ సెంటర్ ) వారి ఆధ్వర్యంలో గత 29 రోజుల నుండి కింగ్స్ నడిపిస్తున్న చలివేంద్రం లో నాకు ఈరోజు నా పుట్టినరోజు సందర్భంగా 150 లీటర్ల మజ్జిగ మరియు కర్బూజా పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రవికుమార్ మాటాడుతూ ఈ చలివేంద్రం 75 రోజులు నిర్వహిస్తున్న సందర్భంగా ఈరోజు29 రోజు దాతల సహకారం తో మజ్జిగ పంపిణీ చేస్తూ, ఈ రోజు తనకి అవకాశం వచ్చినదుకు ఎంతో సంతోషం గా ఉందని తెలిపారు. అలాగే వేసవి కాలంలో ఎండలు బాగా విపరీతంగా ఉండడంతో ప్రజలు దాహం కోసం ఇబ్బంది పడవద్దు అనే ఉద్దేశంతో ఈ చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్నామని అన్నారు. విద్యార్థులు,గ్రామ ప్రజలు వివిధ రకాల పనుల నిమిత్తం బయటకు వెళ్లి ఇంటికి వచ్చేసరికి టైం పడుతుంది కనుక మార్గ మధ్యలో దాహం వేసి నోరు ఆరి దాహం కోసం ఎదురుచూస్తున్న వారికి ఈ చలివేంద్రం ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు గ్రామస్తులు దీని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. దీనికోసం రోజు రోజు వాడిని శుభ్రపరచి స్వచ్ఛమైన నీరును అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కింగ్స్ ఇంటర్నెట్ అభిమానులు, యూత్, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సోదరులందరూ పాల్గొన్నారు.

## రావాడ సీతారాం ని మర్యాద పూర్వకంగా కలిసిన జై భీమ్ రావు భారత్ పార్టీ నేతలు



**నర్సీపట్నం , ఏప్రిల్ 17 (మనసులో మాట) :** విశాఖపట్నంలో ఆంధ్రప్రదేశ్ స్టేట్ షెడ్యూల్ క్యాస్ట్ కమిషన్ మెంబర్ రావాడ సీతారాం ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి షెడ్యూల్ కులాల భూములను ఆక్రమిస్తున్న వారిపై తగు చర్యలు తీసుకోమని పలు సమస్యలు తెలియపరచడం జరిగినది. సానుకూలంగా స్పందించడం జరిగినది. అనకాపల్లి జిల్లా, గొలుగొండ మండలం, కస్బి పంచాయతీ లో గల దళితులు తాలూకా ఈనాం భూములు కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకుని దళితులకు న్యాయం చేస్తామని అనుకూలముగా స్పందించారు. జై భీమ్ రావు భారత్ పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు నేతల నాగేశ్వరరావు, ఎం ఆర్ పీఎస్ ( ఎం ఎస్ పి ) అనకాపల్లి జిల్లా నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ మారుడి పూడి సత్తిబాబు ( సతీష్ ) (మహాజన సోషలిస్ట్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్. చిందాడ కొండలరావు. కలిసి పలు సమస్యలు తెలియజేయడం జరిగింది...

## పార్టీ ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని కష్టపడి పనిచేసి పార్టీకి ప్రభుత్వానికి మంచి పేరు తేవాలి

- ప్రజలకు, పార్టీ కార్యకర్తలకు నిత్యం అందుబాటులో ఉండాలి
- ప్రతి గడపకు సంక్షేమ కార్యక్రమాలు తీసుకు వెళ్ళి ప్రజల మనసు గెలుచు కోవాలి
- విశాఖ పార్లమెంట్ టిడిపి అధ్యక్షుడు చోడే వెంకట పట్టాభిరాం పిలుపు



**విశాఖ / ఎంవిపి కాలని , ఏప్రిల్ 17 (మనసులో మాట) :** మనపై నమ్మకం ఉంచి తెలుగు దేశం పార్టీ ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని కష్టపడి పని చేసి పార్టీకి ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని విశాఖ పార్లమెంట్ టిడిపి అధ్యక్షుడు చోడే వెంకట పట్టాభిరాం కోరారు. శుక్రవారం నగరంలోని టీడీపీ జిల్లా కార్యాలయంలో ఇటీవల క్రొత్తగా నియమితులైన టీడీపీ కమిటీ సభ్యులకు సన్మాన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పార్టీ ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని నిత్యం కష్టపడి పనిచేయా లన్నారు. ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న అన్ని సంక్షేమ పథకాలు ప్రతి గడపకు చేరేటట్లు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న టీడీపీ విశాఖ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి లొడగల కృష్ణ మాట్లాడుతూ టీడీపీలో కష్టపడి పనిచేసే వారికి ఎప్పుడూ పదవులు వస్తూనే ఉంటాయని, పార్టీకి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకువచ్చే వారిని పార్టీ అధిష్ఠానం ఎప్పుడూ ప్రోత్సహిస్తూనే ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ కమిటీ సభ్యులను ఘనంగా సన్మానించారు. అనంతరం కేక్ కట్ చేసి అందరికీ పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## మా కుటుంబానికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని కలెక్టర్ కు వినతి

**పెదబయలు , ఏప్రిల్ 17 (మనసులో మాట) :** పెదబయలు మండలం గోమంగి పంచాయతీ. గోమంగి రాజారావు. గోమంగి ఆసుపత్రి నిర్మాణానికి 32 స్థలం సెంట్లు భూమి ఇచ్చాము మా కుటుంబానికి,ప్రభుత్వ ఉద్యోగం మరియు అంగవైకల్యంతో బాధపడుతున్న నన్ను పెన్షన్ మంజూరు చేయాలని, జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. వీల్ చైర్ తో గ్రీవెన్స్ సమావేశ మందిరం లోపల వెళ్లిన రాజారావుకు. గ్రీవెన్స్ అర్జీలు చూస్తూ బిజీ బిజీగా ఉన్న కలెక్టర్ చూసి, క్రిందికి వచ్చి సమస్య అడగగా ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కూడ రాధాకృష్ణ. వైసిపి సీనియర్ నాయకులు కొమ్మ బాలరాజు మాట్లాడుతూ: గత 20 సంవత్సరాల క్రితం ఆసుపత్రి కట్టడానికి 32 సెంట్లు స్థలము అప్పటి ప్రభుత్వ అధికారులు అడిగి మీకు ఉద్యోగం కల్పిస్తామని చెప్పి, నేటి వరకు



ఎటువంటి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించ లేదని, అనేకమార్లు అధికారులు దృష్టికి తీసుకువెళ్లామని, ప్రస్తుతం రాజారావు ఆరోగ్య పరిస్థితి ఒక వ్యక్తి సాయం లేనిదే, తన పని తాను చేసుకోలేని పరిస్థితి. ఆ కుటుంబం చాలా ఇబ్బందులు పడుతున్నారు. వారికి గోమంగి ఆసుపత్రి నందు ప్రభుత్వ ఉద్యోగం కల్పించి. మరియు అనారోగ్యం, అంగ వైకల్యంతో బాధపడుతున్న రాజారావుకి పెన్షన్ మంజూరు చేయాలని కలెక్టర్ కి తెలియజేయడం జరిగింది. కలెక్టర్ స్పందిస్తూ మీ కుటుంబానికి కుటుంబానికి న్యాయం చేస్తాం. ఏదో ఒక ప్రభుత్వ ఉద్యోగం ఉద్యోగం కల్పిస్తాం పెన్షన్ కూడా మంజూరు చేస్తామని కలెక్టర్ హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కొమ్మా అనంత పద్మనాభం, కుటుంబ సభ్యులు చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.:

## అనకాపల్లి నూకాంబిక అమ్మవారి ని దర్శించికున్న మాడుగుల ఎమ్మెల్యే బండారు కుటుంబ సభ్యులు

**అనకాపల్లి ప్రతినిధి , ఏప్రిల్ 17 (మనసులో మాట) :** రాష్ట్ర పండుగ గా గుర్తింపు పొందిన అనకాపల్లి శ్రీ నూకాంబిక అమ్మవారి ని మాజీ మంత్రి, మాడుగుల శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి కుటుంబ సభ్యులు దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకు ముందు స్వాగతం పలికి వారిని ఘనంగా సత్కరించారు.మాజీ మంత్రి, అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ ఆధ్వర్యంలో అమ్మవారి నెలపండుగ కొత్త అమావాస్య, జాతర మహోత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ పీలా నాగశ్రీను (గొల్లబాబు), ఆలయ సహా కమిషనర్ యాళ్ళ శ్రీధర్, ఏపీ అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ దంపతులు, రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ల సురేంద్ర దంపతులు, టిడిపి యువ నాయకులు బండారు అప్పలనాయుడు దంపతులు, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతయ్యబాబు, ఆలయ



ధర్మకర్తలు సూరే సతీష్ కుమార్, దాడి రవికుమార్, పొలిమేర స్వాతి ఆనంద్ కుమార్, మారిశెట్టి శంకర్రావు,కాండ్రేగుల రాజారావు ,మజ్జి జానకి శ్రీనివాసరావు, కొడుకుల శ్రీకాంత్, వద్దాది మంగ, కోనేటి సూర్యలక్ష్మి పైడిరాజు, యర్రవరపు సంతోషి కుమారి నాగేష్, తదితరులు పాల్గొన్నారు.